ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ ఆదివారం 03-03-2024 సంపుటి: 16 సంచిక: 347 పేజీలు: 12 వెల: రూ.5 RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్ఠి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్ఠి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

హెచ్1- బీ వీసా రిజిస్ట్రేషన్ మరింత సులభతరం

కొత్త సేవల్ని అందుబాటులోకి తెచ్చిన అమెరికా

వాషింగ్టన్,మార్చి2:హెచ్1- బీ వీసా రిజిస్ట్రేషన్ ప్రాసెస్‌ను సులభతరం చేసేందుకు అగ్రరాజ్యం అమెరికా సిద్ధం అయ్యింది. యునైటెడ్ స్టేట్స్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీస్ విభాగం

మిగతా 2లో..

బీజేపీకి ఎంపీ జయంత్ సిన్హా రాజీనామా



న్యూఢిల్లీ,మార్చి2: బీజేపీకి మరో ఎంపీ రాజీనామా చేశారు. రానున్న లోక్‌సభ ఎన్నికలలో తమ అభ్యర్థిత్వాన్ని పరిశీలించవద్దని బీజేపీకి ఎంపీ జయంత్ సిన్హా పార్టీ అధిష్టాన వర్గాన్ని కోరారు. ప్రత్యక్ష ఎన్నికల బాధ్యతల నుంచి తనను తప్పించాలని కోరుతూ ఇవాళ (శనివారం) పార్టీ అధ్యక్షుడు జెపీ నడ్డాకు లేఖ రాశానని

మిగతా 2లో..

మోడీ సర్కార్‌కి గ్యారెంటీ

30 కోట్ల ఆయుష్మాన్ కార్డులు సృష్టించారు

పేదలకు ఉచిత చికిత్స

మరింత సమాచారం కోసం స్కాన్ చేయండి

హమారా సంకల్ప్ వికసిత భారత్

cbc 22201/13/0323/2324

కంటోన్మెంట్ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగింత!

కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

రక్షణశాఖ భూమిని బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ

పదేళ్ల బీఆర్ఎస్ కష్టానికి ఫలితం దక్కింది

రక్షణశాఖ భుమూలా అప్పగింతపై కేటీఆర్

హైదరాబాద్,మార్చి2:
తెలంగాణ ప్రజలకు మరో కానుక ప్రకటించింది. హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లి, తిరుమలగిరి ప్రాంతాల్లో ఇక ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని రోడ్లను విస్తరించేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వానికి భూములు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తెలంగాణలో ప్రజాసౌకర్యం కోసం సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని 175 ఎకరాల రక్షణశాఖ భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కారణంగా.. 44వ నెంబరు జాతీయ రహదారి (కామారెడ్డి మార్గంలో), ఒకటో నెంబరు రాష్ట్ర రహదారి (సిద్దిపేట మార్గంలో) ఎలివేటెడ్ కారిడార్లు, టన్నెళ్ల

మిగతా 12లో..

ఇందిరమ్మ ఇళ్ల అమలులో ముందడుగు

సొంత జాగా ఉంటే ఐదులక్షలు

జాగా లేనివారికి భూమితో పాటు ఐదులక్షలు

పథకం అమలుకు సిఎం రేవంత్ కసరత్తు

విధివిధానాలు రూపొదించాలని ఆదేశాలు

11న పథకం ప్రారంభించేలా ఏర్పాట్లు

హైదరాబాద్,మార్చి2:
ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం స్పీడ్ పెంచింది. ఇప్పటికే నాలుగు గ్యారంటీలను అమలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి మరో గ్యారంటీ అమలుపై కసరత్తు చేస్తున్నారు. మార్చి 11న ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించాలని నిర్ణయించారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు సీఎం రేవంత్ రెడ్డి. ఇల్లు లేని అర్హులందరికీ పథకం వర్తింపజేయాలని, అందుకు అనుగుణంగా వెంటనే విధివిధానాలను తయారు చేయాలని సూచించారు. ఈ పథకంలో ఇంటిస్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు రూ.5 లక్షలు అందిస్తారు. అందుకు సంబంధించిన నిబంధనలు సిద్ధం చేయాలని అధికారులకు

మిగతా 2లో..

ప్రతి గ్యారంటీ పథకాన్ని తప్పనిసరిగా అమలు చేస్తాం

మరో 2 గ్యారెంటీ పథకాల అమలు ప్రారంభం

అర్హులకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు గృహ వినియోగానికి ఉచిత విద్యుత్

నిపుణుల సూచనల మేరకు మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ చర్యలు

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో బాబాసాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ల ఏర్పాటు

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

గృహజ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు జీరో బిల్ అందించిన మంత్రి

ఉత్తర తెలంగాణ బ్యూరో చీఫ్ బండెల రాజశేఖర్
ప్రజా జ్యోతి, మార్చి 2
రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీ, అభయహస్తం గ్యారెంటీ పథకాలను తప్పనిసరిగా అమలు చేస్తామని, మరో రెండు గ్యారెంటీ పథకాల అమలును ప్రభుత్వం ప్రారంభించిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. శనివారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథని పట్టణంలో తన క్యాంపు కార్యాలయం సమీపంలోని సత్యసాయి నగర్ లో గృహ జ్యోతి కార్యక్రమం క్రింద జీరో బిల్లులు లబ్ధిదారులకు అందించడం జరిగింది. సత్య సాయి నగర్ లో నివాసం ఉంటున్న డి.వేణుకు 481 రూపాయలు, మంథని లక్ష్మికి 179 రూపాయలు గృహ జ్యోతి సబ్సిడీ క్రింద కరెంట్ బిల్ ప్రభుత్వం చెల్లించి జీరో బిల్లులను వారికి అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు మరో రెండు గ్యారెంటీ పథకాల అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, 200 యూనిట్ల వరకు గృహ వినియోగానికి ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాల అమలును ప్రారంభించామని అన్నారు. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం క్రింద ఇప్పటి వరకు 20 కోట్ల

మిగతా 12లో..

లోక్‌సభ ఎన్నికలకు బిజెపి తొలిజాబితా

బిజెపి జాబితాలో 9మందికి ఛాన్స్

మల్కాజిగిరి దక్కించుకున్న ఈటల రాజేందర్

పార్టీలోచేరిన బిబి పాటిల్, భరత్‌లకు చోటు

న్యూఢిల్లీ,మార్చి2:
రాబోయే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ శనివారం తొలి విడత అభ్యర్థులను ప్రకటించగా ముగ్గురు సిట్టింగ్ ఎంపిలకు తిరిగి అవే స్థానాలు దక్కాయి.

మిగతా 2లో..

195మందితో జాబితా విడుదల

వారణాసినుంచి మోడీ, గాంధీనగర్‌నుంచి అమిత్‌షా

దివంగత సుష్మస్వరాజ్ తనయ బాన్సురాకు టిక్కెట్

గుణనుంచి జ్యోతిరాదిత్య.. పోరుబందర్ నుంచి మన్సూఖ్

జాబితాలో చోటు దక్కించుకున్న 9మంది తెలంగాణవాసులు

న్యూఢిల్లీ,మార్చి2:
లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాను బీజేపీ అధిష్ఠానం ప్రకటించింది. 195 మంది అభ్యర్థులు మొదటి జాబితాలో చోటుచేసుకున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వారణాసి నుంచి మరోసారి పోటీ చేయనున్నారు. అమిత్‌షా గుజరాత్ గాంధీనగర్ నుంచి, సుష్మా స్వరాజ్ కుమార్తె బాన్సుర స్వరాజ్ న్యూఢిల్లీ నియోజక వర్గం నుంచి పోటీ చేయనున్నారు. 34 మంది కేంద్ర మంత్రులు

మిగతా 2లో..

టీఎస్ఆర్టీసీకి జాతీయస్థాయి అవార్డుల పంట

పలు కేటగిరీల్లో ఆర్టీసికి ఐదు అవార్డులు

హర్షం వ్యక్తంచేసిన మంత్రి పొన్నం, ఎండి సజ్జన్నార్

హైదరాబాద్,మార్చి2:
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ టీఎస్ఆర్టీసీకి జాతీయస్థాయి అవార్డుల పంట పండింది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన అసోసియేషన్ ఆఫ్ స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ అండర్‌టేకింగ్స్ ప్రతి ఏటా అందించే ప్రతిష్టాత్మక నేషనల్ బస్ ట్రాన్స్‌పోర్ట్ ఎక్స్‌లెన్స్ అవార్డులు సంస్థకు వరించాయి. 2022-23 ఏడాదికి గానూ రహదారి భద్రత, ఇంధన సామర్థ్య నిర్వహణ, సిబ్బంది సంక్షేమం, సాంకేతికత వినియోగం, తదితర కేటగిరిల్లో ఈ జాతీయ స్థాయి పురస్కారాలు టీఎస్ఆర్టీసీకి దక్కాయి.రహదారి భద్రతలో ప్రథమ బహుమతి, ఇంధన సామర్థ్య నిర్వహణ మొఫిషిల్ విభాగంలో ప్రథమ, అర్బన్ విభాగంలో ద్వితీయ బహుమతిని టీఎస్ఆర్టీసీ కైవసం చేసుకుంది. సిబ్బంది సంక్షేమం, ఉత్పత్తి కేటగిరిలో ప్రథమ, సాంకేతికత ద్వారా ప్రయాణికులకు మెరుగైన సేవలందించినందుకు గాను మరో ప్రథమ బహుమతిని టీఎస్ఆర్టీసీ గెలుచుకుంది. ఐదు అవార్డులను న్యూఢిల్లీలో ఈ నెల 15న టీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులకు అందజేస్తున్నట్లు ఏఎస్ఆర్‌టీయూ ప్రకటించింది. టీఎస్ఆర్టీసీ 5 జాతీయ స్థాయి

మిగతా 12లో..

మేడిగడ్డపై ముందే ఎందుకు మేల్కోలేదు

నిర్వాసితుల గురించి ఎందుకు మాట్లాడలేదు

కాళేశ్వరంపై కేసీఆర్ క్షమాపణలు చెప్పాలి

నిపుణుల సూచనల మేరకే మేడిగడ్డ మరమ్మత్తులు

మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టీకరణ

మంథని,మార్చి2:
కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడు నెలలు పూర్తి కాకముందే.. ఆరు గ్యారంటీల్లో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ, సబ్సిడీ గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్‌ను అమల్లోకి తీసుకొచ్చామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. హామీల అమలు భారాస నేతలకు కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. పెద్దపల్లి జిల్లా మంథనిలో 'గృహ జ్యోతి' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుతో పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలకు చుక్కనీరు రాలేదన్నారు. ఇప్పటికైనా భారాస నేతలు మేడిగడ్డను సందర్శించారు. ప్రాజెక్టు సురక్షితం కాదని మేం కాదు.. జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ అధికారులే చెప్పారు. దీని నిర్మాణానికి రూపకల్పన చేసిన కేసీఆర్ క్షమాపణ చెప్పాలి. మేడిగడ్డ మరమ్మతులు నిపుణుల సూచన మేరకు జరుగుతాయి. వారు వీరు చెప్పారని.. సలహాలపై మరమ్మతులు చేపడితే ప్రాజెక్టు మళ్లీ

మిగతా 12లో..

కాళేశ్వరంలో అవినీతి, అక్రమాలు నిజం

కాగ్, విజిలెన్స్ సంస్థలు నిగ్గుతేల్చాయి

అయినా ఎందుకు ఉపేక్షిస్తున్నారు

కాంగ్రెస్ ప్రభుత్వానికి బండి ప్రశ్న

ప్రజాహిత యాత్రకు అనూహ్య స్పందన

బిజెపికి 350 సీట్లు ఖాయం: బండి

కరీంనగర్,మార్చి2:
కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి, అక్రమాలు జరిగాయని కాగ్, విజిలెన్స్ సంస్థలు తేల్చినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్

నిమిషం.. సడలింపు

ఐదు నిమిషాలు ఆలస్యమైనా పరీక్షకు అనుమతి

ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం

హైదరాబాద్,మార్చి2:
ఇంటర్ బోర్డు నిబంధనల ప్రకారం నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతి లేదని తెలిపింది. దీంతో ఇప్పటి విద్యార్థులు చాలాఇబ్బందులు పడుతున్నారు. కొందరు విద్యార్థులు పరీక్షలు కూడా రాయకుండానే వెనుదిరిగారు. ఆదిలాబాద్ లో ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో

మిగతా 12లో..

సంపాదకీయం

సమస్యల పరిష్కారంలో కానరాని చిత్తశుద్ధి !

బిజెపి పాలనలో ధరల పెరుగుదల, పన్నుల వాయింపు తప్ప మోడీ వల్ల కలిగిన లాభమేమిటో బిజెపి నేతలు చర్చించాలి. అదేపనిగా స్వామిభక్తి ప్రదర్శించి డబ్బా కొట్టడం మానుకోవాలి. గ్యాస్, పెట్రోలు ఉప్పులు పప్పులు, బియ్యం ధరలు, జిఎస్టీ రూపంలో పడుతున్న పన్నులు తదితర సమస్యలపై చర్చించ డంలో బిజెపి శ్రేణులు పూర్తిగా విఫలం అయ్యాయి. గ్యాస్, పెట్రో ధరలు కూడా ఇష్టం వచ్చినట్లుగా పెంచుతున్నారు. ఇందులో కిటుకేమిటంటే ...ప్రతిసారీ ఎన్నికలు అయ్యాక మెల్లగా పెంచడం అలవాటు చేసుకున్నారు. దీనినే దొంగదెబ్బతీయడం అంటారు. వేదాలు వల్లిస్తున్న బిజెపి నేతలు ఇలా దొంగదెబ్బ తీయడం అలవాటు చేసుకుంది. ఏ పని చేయకున్నా..జిఎస్టీ వాతలు, ధరల పెంపులో ఆరితేరింది. సమస్యల ను పరిష్కరించకుండా నాన్చివేయడంలోనూ దానిని మించిన పార్టీ మరోటి ఉండదు. దేశంలో ధరలు పెంచాల్సి వచ్చినప్పుడు ఎంత కటువుగా ఉంటున్నారో సమస్యలను పరిష్కరించే విషయంలోనూ అంతే కటువుగా ఉంటే మంచిది. సమస్యలను సమస్యలుగా చూడడం బిజెపి అలవాటు చేసుకోవాలి. పెట్రో, గ్యాస్ ధరలు సామాన్యులకు అందుబాటులోకి రావాలి. నదీజలాలు ప్రజలకు అందాలి. ఈ విధానం అవలంబించ కుంటే దేశం మరింతగా వెనక్కిపోతుందని గుర్తించాలి. విభజన సమస్యలు,నీటి పంపకాలు, విద్యుత్ సంకెళ్లు ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి నేతలు అమోఘమైన తెలివి తేటలతో రాజ్యం ఏలుతున్నారు. ఇంతగా దోఖా చేస్తున్న వీరు తెలుగు రాష్ట్రాల్లో పాగా వేయాలన్న లక్ష్యంతో దూకుడు పెంచారు. మరి వీరు సమస్యలపై మాట్లాడకుండా ఎదురుదాడితో వస్తున్నారు. కేవలం రాష్ట్రాల పాలనపై దుమ్మెత్తి పోయడం ద్వారా అధికారంలోకి రావడమే వీరి ప్రధాన ఎజెండగా మారింది. పెట్రోల్, గ్యాస్ ధరలను పెంచడమే కాదు...దేశంలో నీటి సమస్యలను, విద్యుత్ సమస్యలను తీర్చడంలో మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. వేసవి వస్తోందంటే ఏటా నీటికి కటకటలు తప్పడం లేదు. మంచినీటికి దిక్కు ఉండడం లేదు. ఈ యేడాది భారీగా వర్షాలు కురిసినా ఇప్పుడు పల్లెలు, పట్టణాల్లో మళ్లీనీటి కొరతకు సంబంధించిన ఆందోళనలు కానవస్తున్నాయి. నదీజలాల విషయంలో జాతీయ విధానం తీసుకుని వస్తామని చెప్పిన మోడీ అందులో పూర్తిగా విఫలమయ్యారు. దేశంలోని నదీజలాల లభ్యత, పంపకాలను పరిశీలిస్తే జాతీయ జలవిధానం అవసరమన్న విషయాన్ని కేంద్రం గుర్తించడం లేదు. ఈ దేశంలో ఉన్న జలాలపై దేశ ప్రజలందరికి సమాన హక్కులు ఉండాలి. రైతులకు సమాన వాటా రావాలి. ఎగువ రాష్ట్రాలే నీటిని ఒడిసి పట్టుకుని దిగువ రాష్ట్రాలకు మొండిచేయి చూపే విధానం పోవాలి. లేకుంటే భవిష్యత్‌లో మరిన్ని సమస్యలు రాగలవు. అలాగే నీటిని ఒడిసి పట్టే విధానాలు విస్మరించడం వల్ల ఏటా మంచినీటి కొరతలు వేధిస్తున్నాయి. దీంతో సాగు,తాగునీటికి ఏటా కటకట తప్పడం లేదు. జాతీయ జలవిధానం రూపొందించి నదీ జలాల సమగ్ర వినియోగం జరిగివుంటే దేశంలో కరవు తాండవించేది కాదు. ఇప్పటికే కావేరీ జలాల విషయమై కర్ణాటక, తమిళనాడు సిగపట్లు పడుతున్నాయి. ఈ సమస్య రాగానే ఉభయరాష్ట్రాలు భగ్గుమంటున్నాయి. కృష్ణా నదీ జలాల పంపిణీలో ఉభయ తెలుగు రాష్ట్రాలకూ అన్యాయం జరిగింది. కర్నాటక పైన ఆల్మట్టి, నారాయణ పూర్ రిజర్వాయర్లు కట్టడంతో కిందికి చుక్కనీరు రాని పరిస్థితి ఏర్పడింది. దీనికితోడు అప్పర్ భద్రకు అనుమతి ఇవ్వడంతో ఇప్పుడు రాయలసీమ ఎడారి అవుతుందన్న ఆందోళన వస్తోంది. అప్పర్ భద్రకు నిధులు కూడా కేటాయించారు. ఈ క్రమంలో ఎగువన కృష్ణాకు వరదలు వస్తే తప్ప దిగువున ఉన్న తెలుగు రాష్ట్రాలకు నీరు రాని దుస్థితి ఏర్పడింది. తాజాగా ఇప్పుడు కృష్ణాలో తాగునీటి అసవరాలకు కూడా నీరు అందని దుస్థితి ఏర్పడింది. ఈ రకమైన వివాదాల్ని మున్ముందు నివారించే దిశగా కేంద్రం, ట్రిబ్యునళ్లు సహకరించాలి. తుదితీర్పు వచ్చేలోగా తెలుగు రాష్ట్రాలు సమర్థవంతమైన వాదనతో తమ న్యాయమైన హక్కుల్ని కాపాడుకోవాల్సిన అవసరముంది. ఇవన్నీ పరిష్కారం కావాల్సిన సమయంలో కేంద్రం కూడా సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేయడం లేదు. ఆల్మట్టి,నారాయణపూర్‌లను కట్టుకుని నీటిని వాడుకుంటున్న కర్నాటక తీరువల్ల కిందికి చుక్కనీరు రాని పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతానికి అమల్లో ఉన్న బచావత్ కేటాయింపులను ప్రాజెక్టులవారీగా, రాష్ట్రాల వారీగా పునఃపంపిణీ చేయాలని ఏపీ, తెలంగాణలు డిమాండ్ చేస్తున్నాయి. కావేరీ విషయంలో ఇదే జరిగింది. ఇప్పుడు కర్నాటక నీటిని అంతా వాడుకుంటే తమిళనాడు గతేం కానుందన్నది అందరికి తెలిసిందే. ఈ దశలో కేంద్రం నదీజలాల పంపిణీని సీరియస్‌గా తీసుకోవాలి. ఇది జాతీయ సమస్యగా చూడాలి. తక్షణ సమస్యగా పరిగణించాలి. కావేరీ, కృష్ణా వివాదాలు ముదరక ముందే ఓ నిర్ణయం తీసుకుని జాతీయ జలవిధానానికి శ్రీకారం చుట్టాలి. భవిష్యత్ యుద్ధాలకు అడ్డుకట్ట వేయాలి. నదీజలాల లభ్యతను దృష్టిలో పెట్టుకుని నదుల అనుసంధానానికి పూనుకోవాలి. ఆయా రాష్ట్రాల్లో ఉన్న ప్రాజెక్టును కేంద్రం పరిశీలించి జాతీయ జలవిధానం అనుసరించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం నిల్వ ఉన్న కృష్ణానీటిని వాడుకునే సందర్భంగా ఇటీవల కృష్ణా యాజమాన్య బోర్డు తీర్పుతో అటు తెలంగాణ, ఇటు ఎపి కొంత అసహనం వ్యక్తం చేశాయి. ఉమ్మడి రాష్ట్రంలో నీరు ఎటు ఎంత పోతున్నదన్న ప్రశ్న ఉత్పన్నం కాలేదు. కానీ విభజన తరవాత ఇప్పుడు లెక్కలు పక్కాగా తీయడంతో తెలంగాణ వాటా దక్కించుకునే స్థితి వచ్చింది. రెండు రాష్ట్రాలుగా విడిపోయిన పిమ్మట సమస్యమరింత జటిలం అయ్యింది. కొత్త రాష్ట్రం ఏర్పడి, నదీజలాల్లో కొత్త వాటాదారు వచ్చినపుడు నదీ జలాల వాటాదారులందరికీ దామాషాగా తిరిగి తమతమ హక్కులెంతవరకో పునర్నిర్వచించాల్సి ఉంది. అయితే ఇక్కడ ఆ న్యాయన్ని పాటించకుండా పాత రాష్ట్రంలో ఉన్న వాటాను ఇద్దరు పంచుకోవాలని చెప్పడం సరికాదు. ఎగువ రాష్ట్రాలను విడిచిపెట్టి, దిగువ రాష్ట్రాలను పాత లెక్కల్లోనే తేల్చుకోమనడం అన్యాయం కాక మరోటి కాదు. దీనిని పంచుకోవాల్సి వస్తే ట్రిబ్యునల్ అవసరమే లేదు. నిజానికి ఈ పంచాయితీలను కేంద్రం తెంచాలి. కానీ కేంద్రం గోడవాటం పిల్లిలాగా వ్యవహరిస్తోంది.

1000 అమృత్ భారత్ రైళ్ల తయారీ

రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

న్యూఢిల్లీ,మార్చి2: రానున్న కొన్నేళ్లలో భారతీయ రైల్వే దాదాపు 1000 అధునాతన 'అమృత్ భారత్ రైళ్లను తయారుచేయనున్నట్లు రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. అలాగే గంటకు గరిష్ఠంగా 250 కి.మీ. వేగంతో నడిచే రైళ్లను రూపొందించే పనిలో నిమగ్నమై ఉన్నట్లు తెలిపారు. 'పీటీఐ' వార్తా సంస్థతో మాట్లాడుతూ ఈ వివరాలు చెప్పారు. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతా-హావ్‌డా నగరాలను కలుపుతూ.. దేశంలోనే తొలిసారి నదీగర్భంలో నిర్మించిన మెట్రో మార్గాన్ని ప్రధాని నరేంద్రమోదీ ఈనెల 6న ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు."భారతీయ రైల్వే ఏటా 700 కోట్ల మందిని వారి గమ్యస్థానాలకు చేర్చుతోంది. ప్రయాణాల విషయంలో ఒకరికి రూ.100 ఖర్చవుతుండగా.. రూ.45 మాత్రమే వసూలు చేస్తున్నాం. అమృత్ భారత్ రైళ్లు.. కేవలం రూ.454 ఖర్చుతో 1,000 కి.మీ. ప్రయాణాన్ని అందిస్తాయి" అని రైల్వే మంత్రి తెలిపారు. వచ్చే ఐదేళ్లలో 'వందే భారత్' రైళ్ల ఎ గ్జ వ తి ప్రారంభమవుతుందన్నారు. "యువతలో 'వందే భారత్' బాగా ప్రాచుర్యం పొందింది. ప్రతీవారం ఓ రైలు పట్టాలెక్కుతోంది. రాబోయే కొన్నేళ్లలో 400 నుంచి 500 వరకు ఈ రైళ్లను తయారుచేస్తాం" అని వెల్లడించారు.కోల్‌కతా 'ఈస్ట్-వెస్ట్ మెట్రో కారిడార్ (మెట్రో లైన్-2)'లో భాగంగా హుగ్లీ నదికి తూర్పు తీరంలో మహాకరణ్, పశ్చిమతీరంలో హావ్‌డా మెట్రోస్టేషన్‌లు నిర్మించారు. ఈ రెండింటిని కలుపుతూ నదీ మట్టానికి 32 మీటర్ల లోతులో, 520 మీటర్ల పొడవునా మెట్రో మార్గాన్ని నిర్మించారు. ఈ మార్గం ప్రారంభంతో కోల్‌కతాలోని టెగోరియా స్టేషన్ నుంచి హుగ్లీ నదికి అవతలి హావ్‌డా మైదాన్ వరకు మెట్రో సేవలు అందుబాటులోకి వస్తాయి. భూఉపరితలానికి 33 మీటర్ల దిగువనున్న హావ్‌డా మెట్రో స్టేషన్.. దేశంలోనే అతిలోతైన భూగర్భ మెట్రో స్టేషన్‌గా గుర్తింపు పొందింది.

లోక్‌సభ ఎన్నికలకు బిజెపి తొలి జాబితా

మొదటిపేజీ తరువాయి..

ఈ జాబితాలో చోటుచేసుకున్నారు. పార్టీ ప్రధాన కార్యాలయంలో అభ్యర్థుల తొలి జాబితాను బీజేపీ నేతలు ప్రధాన కార్యదర్శి వినోద్ తావడే విడుదల చేశారు. 16 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 195 స్థానాలకు అభ్యర్థులను సెంట్రల్ ఎలక్షన్ కమిటీ మీటింగ్‌లో ఖరారు

చేసినట్టు తావడే తెలిపారు. బీజేపీ అభ్యర్థుల తొలి జాబితాలో 28 మంది మహిళలు, 47 మంది యువకులు, 18 గిరిజన తెగల అభ్యర్థులు ఉన్నారు. పశ్చిమబెంగాల్ నుంచి 26 మంది అభ్యర్థులను ప్రకటించగా, మధ్యప్రదేశ్ నుంచి 24 స్థానాలు, గుజరాత్ నుంచి 15 స్థానాలు, రాజస్థాన్-15, కేరళ-12, తెలంగాణ-9 మంది, ఢిల్లీ-5, జమ్మూ-2, ఉత్తరాఖండ్-2, గోవా-1, త్రిపుర-1, అండమాన్ 1 స్థానానికి అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. ఎన్డీయేకు 400 సీట్ల లక్ష్యంగా బీజేపీ ముందుకు వెళ్తుందని, బీజేపీకి 370కి పైగా సీట్లు వస్తాయని ఈ సందర్భంగా తావడే, అర్జున్ పాండే ధీమా వ్యక్తం చేశారు. మళ్లీ మోదీ నేతృత్వంలోనే బీజేపీ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నట్టు చెప్పారు. లోక్‌సభ ఎన్నికల అభ్యర్థుల జాబితాపై ఇన్నాళ్ల సస్పెన్స్‌కి తెర దించుతూ బీజేపీ ఫస్ట్ లిస్ట్‌ని విడుదల చేసింది. 195 అభ్యర్థులతో కూడిన ఈ జాబితాని వినోద్ తావడే విడుదల చేశారు. ఈ లిస్ట్‌లో మొత్తం 34 మంది మంత్రులున్నారు. 57 మంది ఓబీసీలకు అవకాశమిచ్చింది. అరుణాచల్ ప్రదేశ్ నుంచి కిరణ్ రిజిజు బరిలోకి దిగనున్నారు. ఉత్తర ఢిల్లీ నుంచి మనోజ్ తివారి పోటీ చేయనున్నారు. గుజరాత్‌లోని పోరుబందర్ నుంచి మన్‌సుఖ్ మాండవియ, అసోంలోని దిబ్రఘర్ నుంచి శర్వానంద్ సోనోవాలా పోటీ చేస్తారని వినోద్ తావడే వెల్లడించారు. జమ్ముకశ్మీర్‌లోని ఉదంపూర్ నుంచి జితేంద్ర సింగ్ పోటీ చేయనున్నారు. త్రిసూర్ నుంచి సురేశ్ గోపీ, పథనం తిట్ట నుంచి ఏకే ఆంటోని బరిలోకి దిగనున్నారు. మధ్యప్రదేశ్‌లోని గుణ నియోజకవర్గం నుంచి జ్యోతిరాదిత్య సింధియా, విదిశా నియోజకవర్గం నుంచి శివరాజ్ సింగ్ చౌహాన్ పోటీ చేయనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి వారణాసి నుంచే బరిలోకి దిగనున్నారు. ఎప్పటిలాగే అమిత్ షా గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి పోటీ చేయనున్నారు. దాదాపు 15 రోజులుగా ఈ జాబితాపై మేధోమథనం చేస్తోంది అధిష్ఠానం. ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, అమిత్ షా ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జాబితాని పూర్తిగా పరిశీలించి ఆ తరవాత ఆమోద ముద్ర వేశారు.

ఇందిరమ్మ ఇళ్ల అమలులో ముందడుగు

మొదటిపేజీ తరువాయి..

సూచించారు. సీఎంతో పాటు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సమావేశంలో ఉన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ లను అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటోంది. ఎన్నికల సమయంలో 6 గ్యారంటీల్లో భాగంగా హామీ ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మార్చి 11న కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టనుంది. ఇందుకు సంబంధించి నిబంధనలు, విధి విధానాలు రూపొందించాలని అధికారులను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇదివరకే సొంత స్థలం ఉన్న వారికైతే ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల రూపాయలు అందించనున్నారు.

ఇంటి స్థలం లేని నిరుపేదలకు స్థలంతో పాటు నిర్మాణానికి రూ.5 లక్షలు అందించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ నెల 11న ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించిన మార్గదర్శకాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ప్రభుత్వ పధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్ అండ్ బీ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ఇతర అధికారులు ఇందులో పాల్గొన్నారు. ఊళ్లలో ఇల్లు లేని నిరుపేద అర్హులందరికీ ఈ పథకం వర్తింపజేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. అందుకు అనుగుణంగా విధి విధానాలను తయారు చేయాలన్నారు. ప్రజా పాలనలో నమోదు చేసుకున్న అర్హులందరికీ ముందుగా ప్రాధాన్యమివ్వాలని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ ఇండ్ల నిర్మాణంలో చేసిన తప్పులు జరగకుండా, అసలైన అర్హులకు లబ్ది జరిగేలా చూడాలని అధికారులను అప్రమత్తం చేశారు. ముందుగా ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇళ్లను మంజూరు చేయాలని సూచనప్రాయంగా నిర్ణయం తీసుకున్నారు. దశల వారీగా నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చడం తమ ప్రభుత్వ సంకల్పమని రేవంత్ అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇంటి స్థలం ఉన్న వారికి అదే స్థలంలో కొత్త ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తారు.

ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు రూ.5 లక్షలు అందిస్తారు. ఏయే దశల్లో ఈ నిధులను విడుదల చేయాలనే నిబంధనలను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. లబ్దిదారులకు అందాల్సిన నిధులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని చెప్పారు. సొంత జాగాలో ఇల్లు కట్టుకునే వారికి పలు రకాల ఇంటి నమూనాలు, డిజైన్లను తయారు చేయించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. లబ్దిదారులు సొంత ఇల్లు తనకు అనుగుణంగా నిర్మాణం చేపట్టినప్పటికీ తప్పనిసరిగా ఒక వంటగది, టాయిలెట్ ఉండేలా చూడాలన్నారు. ఇంటి నిర్మాణాలను పర్యవేక్షించే బాధ్యతలను వివిధ శాఖల్లో ఉన్న ఇంజనీరింగ్ విభాగాలకు అప్పగించాలని సీఎం సూచించారు. జిల్లా కలెక్టర్ల అధ్వర్యంలో ఇంజనీరింగ్ విభాగాలకు ఈ బాధ్యతలను ఇవ్వాలని చెప్పారు.

బిజెపి జాబితాలో 9మందికి ఛాన్స్

మొదటిపేజీ తరువాయి..

ఈటెల రాజేందర్ మల్కాజిగిరి నుంచి సీటు దక్కించుకున్నారు. మెదక్‌పై రఘునందన్ రావు విషయంలో స్పష్టత రావాల్సి ఉంది. లోక్‌సభ ఎన్నికలకు బీజేపీ ప్రధాన కార్యదర్శి జాబితాను ఢిల్లీలో విలేకరుల సమావేశంలో ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో 400 సీట్లే లక్ష్యంగా పని చేయనున్నట్లు వినోద్ తావ్‌డే పేర్కొన్నారు. 195 లోక్‌సభ స్థానాలకు తొలి జాబితా ప్రకటించిన బీజేపీ.. ఇందులో తెలంగాణ నుంచి తొమ్మిది మందికి అవకాశం దక్కింది. ముగ్గురు సిట్టింగ్ ఎంపీలు సికింద్రాబాద్ ఎంపీ జీ కిషన్‌రెడ్డి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు అవకాశం కల్పించింది. మల్కాజ్‌గిరి నుంచి ఈటెల రాజేందర్, హైదరాబాద్ మాధవీలత, భువనగిరి బూర నర్సయ్య గౌడ్, నాగర్ కర్నూల్ భరత్ ప్రసాద్, జహీరాబాద్ బీబీ పాటిల్, చేవెళ్ల కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి అవకాశం కల్పించింది. భరత్ ప్రసాద్ ఎంపి రాములు తనయుడు. బిబి పాటిల్ నిన్ననే బిజెపిలో చేరారు.

హెచ్1- బీ వీసా రిజిస్ట్రేషన్ మరింత సులభతరం

మొదటిపేజీ తరువాయి..

(యూఎస్‌సీఐఎస్) మైయూఎస్‌సీఐఎస్ పేరుతో కొత్త సేవల్ని అందుబాటులోకి తెచ్చింది. ఈ పద్ధతిలో హెచ్-1బీ వీసా ప్రాసెస్ మరింత సులభ తరం అయ్యేలా ఆర్గనైజేషనల్ అకౌంట్‌ను వినియోగించుకునే సదుపాయాన్ని కల్పించింది. ప్రపంచ వ్యాపంగా ఆయా కంపెనీలు తమ ప్రాజెక్ట్‌ల నిమిత్తం ఉద్యోగుల్ని అమెరికాకు పంపిస్తుంటాయి. ఇందుకోసం ఉద్యోగులు హెచ్-1బీ వీసా తప్పని సరిగా ఉండాలి. ఇప్పుడు ఆ హెచ్-1బీ వీసా రిజిస్ట్రేషన్ ప్రాసెస్ వేగవంతం జరిగేలా చర్యలు తీసుకుంది జోబైడెన్ ప్రభుత్వం. ఇందులో భాగంగా మైయూఎస్‌సీఐఎస్‌లోని ఆర్గనైజేషనల్ అకౌంట్‌లో సంస్థలు పనిచేస్తున్న ఉద్యోగులు, లీగల్ అడ్వైజర్లు హెచ్1-బీ వీసా

రిజిస్ట్రేషన్, హెచ్-1బీ పిటిషిన్ ప్రాసెస్ చేయొచ్చు. జోబైడెన్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మైయూఎస్‌సీఐఎస్ ఈ కొత్త వీసా పద్ధతి హెచ్-1బీ వీసా పిటిషనర్లకు వరంగా మారుతుందని వీసా నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ కొత్త వీసా ప్రాసెస్‌లో సంస్థలే హెచ్-1బీ ప్రాసెస్ చేసుకోవచ్చు.హెచ్-1బీ రిజిస్ట్రేషన్, పిటిషన్స్‌తో పాటు ఫారమ్ ఐ-907కి సంబంధించిన కార్యకలాపాల్ని చక్కబెట్టుకోవచ్చు. అంతేకాదు మైయూఎస్‌సీఐఎస్ ఉన్న డేటా ఆధారంగా అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్ఎస్) అధికారులు వలసదారుల అర్హతని బట్టి ఇచ్చే ఇమ్మిగ్రేషన్ ప్రయోజనాలు కల్పించాలా? వద్దా? అనే అంశాన్ని పరిగణలోకి తీసుకుంటారని యూఎస్‌సీఐఎస్ ఓ ప్రకటనలో తెలిపింది. మార్చి 2024 నుండి సంస్థలు హెచ్-1బీ ఎలక్ట్రానిక్ రిజిస్ట్రేషన్ ప్రాసెస్‌లో పాల్గొనడానికి కొత్త ఆర్గనైజేషనల్ అకౌంట్‌ను క్రియేట్ చేయాలి. 2025 ఆర్థిక సంవత్సరానికి హెచ్-1బీ పిటిషన్‌లన్ను ÷ల్ చేయాలనుకుంటున్న వారికి ఈ దశ చాలా అవసరం. ఇందులో కొత్త మొత్తాన్ని చెల్లించి వీసా ప్రీమియం ప్రాసెసింగ్ సర్వీసులు పొందవచ్చు. ఉదాహరణకు భారతీయులు అమెరికాలో ఏదైనా సంస్థలో పనిచేయాలనే వారికి హెచ్-1బీ వర్క్ పర్మిట్ తప్పని సరి. ఈ హెచ్-1బీ వీసా అప్లయ్ చేయడాన్ని హెచ్-1బీ రిజిస్ట్రేషన్ అంటారు. రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత ఎంపికైనా అభ్యర్థులకు తర్వాత జరిగే ప్రాసెస్‌ను హెచ్-1బీ పిటిషన్ అని అంటారు.

బీజేపీకి ఎంపీ జయంత్ సిన్హా రాజీనామా

మొదటిపేజీ తరువాయి..

జార□ండ్‌లోని హజారీబాగ్ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీ జయంత్ సిన్హా ఎక్స్ వేదికగా తెలిపారు. భారత్‌తో పాటు ప్రపంచంలోని ఇతర దేశాలలో వాతావరణ మార్పులకు వ్యతిరేకంగా తాను కృషి చేయవలసి ఉందని ఆయన తెలిపారు. అయితే ఆర్థిక, పాలనాపరమైన అంశాలకు సంబంధించి పార్టీ కోసం తన సేవలను కొనసాగిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అయితే



రానున్న లోక్‌సభ ఎన్నికలలో ఈ ఇద్దరు ఎంపీలకు మళ్లీ పోటీ చేసే అవకాశం దక్కకపోవచ్చని, అందుకే వీరు ముందుగానే తాము పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారని ఊహాగానాలు సాగుతున్నాయి. పలువురు సిట్టింగ్ ఎంపీల స్థానంలో కొత్త వారికి అవకాశం ఇవ్వాలని బీజేపీ ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

కాళేశ్వరంలో అవినీతి, అక్రమాలు నిజం

మొదటిపేజీ తరువాయి..

ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కై దొంగాట ఆడుతూ ప్రజలను మభ్యపెడు తున్నాయని మండిపడ్డారు. శనివారం కరీంనగర్ జిల్లాలో ప్రజాహిత యాత్రలో భాగంగా జమ్మికుంట మండలం

శాయంపేటలో మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కోరితే కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరిపించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. విచారణ పేరుతో కాంగ్రెస్ జాప్యం చేస్తూ.. 6 గ్యారంటీల అమలు అంశాన్ని పక్కదోవ పట్టిస్తుందని ఆరోపించారు. ఇచ్చిన మాట మేరకు వంద రోజుల్లో 6 గ్యారంటీల ను అమలు చేసి తీరాల్సిన బాధ్యత కాంగ్రెస్ పై ఉందన్నారు బండి సంజయ్. తెల్ల రేషన్ కార్డు ఉన్నా.. రూ.500లకు గ్యాస్ సిలిండర్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలులో కోత పెడుతున్నారని.. రాష్ట్రంలో 90 లక్షల రేషన్ కార్డు కుటుంబాలుంటే.. 50 లక్షల కుటుంబాలకు కోత పెట్టడం అన్యాయమన్నారు. వినీతిని కప్పిపుచ్చుకునేందుకు బీఆర్ఎస్ సైతం.. 6 గ్యారంటీల హామీల అమలు కోసం నిలదీయలేక పోతోందని అన్నారు. హైదరాబాద్ నుండి కరీంనగర్, రామగుండం రహదారిపై ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం రక్షణ భూములివ్వడం హర్షణీయమని సంజయ్ అన్నారు. రాజకీయాలను పక్కనపెట్టి అభివృద్ధిపై దృష్టి పెడితే కేంద్రం ఏ విధంగా సహకరిస్తుందో.. ఇదే నిదర్శనమన్నారు. గత బీఆర్ఎస్ సర్కార్.. కేంద్రాన్ని తిట్టడానికే పరిమితమైందే తప్ప ఏనాడూ అభివృద్ధిపై దృష్టి పెట్టలేదన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా..కాంగ్రెస్ ఆరోపణలకే పరిమితమైతే తెలంగాణ ప్రజలు నష్టపోతారన్నారు.

తెలంగాణ అభివృద్ధికి కేంద్రం పూర్తిగా సహకరించేందుకు సిద్ధంగా ఉందని.. 10 ఏళ్లలో తెలంగాణలో దాదాపు రూ.10 లక్షల కోట్లకుపైగా నిధులిచ్చిందని బండి సంజయ్ చెప్పారు. కేంద్రంలో మోదీని మళ్లీ ప్రధానిని చేస్తేనే శక్తివంతమైన భారత్ రూపుదిద్దుకుంటుందన్నారు. దేశవ్యాప్తంగా బీజేపీకి 350కిపైగా ఎంపీ సీట్లు వస్తాయన్నారు. తెలంగాణలో 17కు 17 ఎంపీ సీట్లు గెలుచుకుంటామనే నమ్మకం ఉందని సంజయ్ చెప్పారు. ప్రజాహిత యాత్రకు అనూహ్య స్పందన లభిస్తోందని భాజపా ఎంపీ బండి సంజయ్ అన్నారు. హుజూరాబాద్‌లోని శాయంపేటలో ఆయన మీడియాతో మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భాజపాకు 350కి పైగా సీట్లు వస్తాయని ధీమా వ్యక్తంచేశారు. తెలంగాణలో అన్ని ఎంపీ స్థానాలను కైవసం చేసుకుంటామనే నమ్మకం ఉందన్నారు. హైదరాబాద్ నుంచి కరీంనగర్, రామగుండం రహదారిపై ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్ర రక్షణశాఖ భూములివ్వడం హర్షణీయమని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 100 రోజుల్లో 6 గ్యారంటీలను అమలుచేసి తీరాల్సిన బాధ్యత కాంగ్రెస్‌పై ఉంది. తెల్ల రేషన్ కార్డు ఉన్నా.. రూ.500కు గ్యాస్ సిలిండర్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలులో కోత పెడుతున్నారు. 90 లక్షల వరకు రేషన్ కార్డు కుటుంబాలుంటే.. వాటిలో 50 లక్షల కుటుంబాలకు కోత పెట్టడం అన్యాయం. కాంగ్రెస్, భారాస కుమ్మక్కై దొంగాట ఆడుతూ ప్రజలను మభ్యపెడుతున్నాయి.

పంజాబ్‌లో ఆప్ కార్యకర్త దారుణ హత్య

కారులో వెళ్తుండగా ఒక్కసారిగా తుపాకులతో దాడి!

అమృత్‌సర్,మార్చి2: పంజాబ్‌లో అధికార పార్టీ ఆప్‌కు చెందిన ఓ కార్యకర్తను గుర్తు తెలియని దుండగులు దారుణంగా హత్య చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్త గురుప్రీత్ సింగ్‌పై శుక్రవారం (మార్చి 1) పంజాబ్‌లోని తరన్ తరన్‌లో గుర్తు తెలియని దుండగులు కాల్పులు జరిపారు. గుర్‌ప్రీత్ సింగ్ అలియాస్ గోపీ చోహాల్ కోర్టు కేసు విషయమై కపుర్తలా వైపు కారులో వెళ్తుండగా.. ఒక్కసారిగా దుండగులు బుల్లెట్ల వర్షం కురిపించారు. ఈ ఘటన గోయిందా్వల్ సాహిబ్ రైల్వే క్రాసింగ్ వద్ద జరిగింది. దాడిలో గురుప్రీత్ సింగ్ అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. కోర్టుకు బయల్దేరిన గుర్‌ప్రీత్ సింగ్ కారును దుండగులు వెంబడించారు. ముగ్గురు వ్యక్తులు మరో కార

ఆదిలాబాద్ లో ప్రదాని సభకు ముమ్మర ఏర్పాట్లు

గ్రాండ్ వెల్కమ్ చెప్పేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడీ

ఆదిలాబాద్ బ్యూరో మార్చి 2, (ప్రజాజ్యోతి)

ఈ నెల 4న ఆదిలాబాద్‌లో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లు విస్తృతం గా కొనసాగుతున్నాయి. నా యకులు, ప్రతినిధులు, అధి కారులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. లక్ష కు పైగా జనం రా నున్న దృష్ట్యా ఏర్పాట్లలో నిమ గ్నమయ్యారు. జనం ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తు జాగ్రత్తల పై అధికా రులు దృష్టి సారించారు. ఆ దిశగా ఏర్పాట్లు చేస్తున్నారు. గత 40 ఏళ్ల తర్వాత ప్రదాన మంత్రి హోదాలో నరేంద్ర మోడీ ఆదిలాబాద్ కు తొలి సారి గా రానున్న దృష్ట్యా పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి పర్యటన విజయవంతం చేయాలనే ప ట్టుదలతో నేతలు ఉన్నారు. ఈ మధ్యకాలంలో భారతీయ జన తా పార్టీ తెలంగాణ రాష్ట్రం లో ఊహించని రీతిలో పుంజుకున్న కారణంగా నరేంద్ర మోడీ సభ కు పెద్ద ఎత్తున జనం తరలి రా నున్నా రు. గత అసెంబ్లీ ఎన్నిక ల ముందు నిజామాబాద్, వరంగల్, హైదరాబాద్ తదితర ప్రాంతాలలో పర్యటించిన మో డీ ఈ ప్రాంతంలో పర్యటించలే కపోయారు. గత అసెంబ్లీ ఎన్ని కల్లో ఊహించని విధంగా ఆది లాబాద్ జిల్లాలో రాష్ట్రంలోనే ఎన్నడు లేని విధంగా నాలుగు ఎమ్మెల్యే స్థానాలను గెలుచు కుంది. మరో మూడు చోట్ల అతి తక్కువ ఓట్లతో ఓటమి పాల య్యారు. వచ్చే పార్లమెంటు ఎ న్నికల్లో దేశవ్యాప్తంగా 400 సీట్ల కు పైగా గెలిచే లక్ష్యంతో బిజెపి పక్క వ్యూహంతో ముందు కె ళ్తుంది. ఇందులో భాగంగా ఆది లాబాద్ నుండే ఎన్నికల శంఖా రావాన్ని నరేంద్ర మోడీ పూరిం చనున్నారు. నరేంద్ర మోడీ 4న ఆదిలాబాద్ కు వస్తున్న సంద ర్భంగా నిర్వహించే సభను కూ డా విజయవంతం చేసేందు కు

అధికారులు, నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు. నరేంద్రమోడీసభకు ఆదిలాబాద్ జిల్లా వాసులే కాకుండా నిర్మల్, మం చిర్యాల్, ఆసిఫాబాద్ జిల్లా వా సులతో పాటు కరీంనగర్, నిజా మాబాద్, వరంగల్, జిల్లాల నుంచి కూడా పెద్ద ఎత్తున ప్రజ లు తరలి రానున్నారు. మహా రాష్ట్ర సైతం అదిలాబాద్ కు పక్కనే ఉండడం వల్ల మహా రాష్ట్రంలోని పలు జిల్లాల వాసు లు కూడా ఆదిలా బాద్‌కు రా నున్నారు. ఇందులో భాగంగా ఆదిలాబాద్ పట్టణంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో బహిరంగ సభ ఏర్పాట్లను ఎం పి సోయం బాపూరావు, ఎమ్మెల్యే లు పాయల్ శంకర్, మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్, పలు వురు రాష్ట్రస్థాయి నాయ కులు పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే ఎస్‌పిజి అధికారులతో కలిసి శనివారం ఏర్పాట్లు పరిశీలిం చారు. సభాస్థలి, విఐపి గ్యాల రీ, సభ మైదానం తదితర వాటి సందర్శి ంచి పలు సూచనలు చే శారు. లక్ష మంది కి పైగా జనం తో ప్రధాని సభ నిర్వహిస్తున్న ట్లు ఎమ్మెల్యేలు వెల్లడించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రాండ్ వెల్కమ్ కు సిద్ధం

రెండు రోజుల పర్యటన నిమి త్తం దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రంకు రానున్న దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రాండ్ వెల్కమ్ పలికేందుకు సిద్ధమయ్యారు. పార్టీలతో సంబం ధం లేకుండా అభివృద్ధి ఎజెండాగా ముఖ్యమంత్రి ప్రధా నిని ఘనంగా స్వాగతిం చేందు కు సిద్ధమైనట్లు తెలుస్తోం ది. ప్రధాని నరేంద్ర మోడీ ఢిల్లీ నుం చి మహారాష్ట్రలోని నాగపూర్‌కు చేరుకొని అక్కడి నుండి నేరుగా ఆదిలాబాద్ కు రానున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరా బాదు నుంచి నేరు గా ఆదిలాబాద్ చేరుకొని కాంగ్రె స్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ముట్ట మొ దటిసారిగా ప్రధానమంత్రి హో దాలో తెలంగాణ రాష్ట్రానికి వస్తున్న నరేంద్ర మోడీని ఘనంగా స్వాగ తిం చేందుకు ఆదిలా బాద్ కు రానున్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ప్రధాన మంత్రి పాల్గొనే పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన ను న్నారు. ఈ నేపథ్యంలో కట్టు ది ట్టమైన ఏర్పాట్లు చేశారు. పోలీ సులు,అధికారులు అప్రమత్తమై సభా స్థలం, ఇతర కార్యక్రమాల ప్రాంతాలన్నింటినీ తమ ఆధీ నంలోకి తీసుకున్నారు. ఇప్పటి కే ఎస్ పి జీ అధికారులు ఆది లాబాద్ కు చేరుకొని ప్రధాన మంత్రి పర్యటన ప్రాంతాలను తమ అధీనంలోకి తీసుకొని ము మ్మరంగా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. దేశ ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్య మంత్రి ఒకే వేదికగా పాల్గొన నున్న దృష్ట్యా భారీ ఎత్తున పో లీసు బలగాలని సైతం మోహ రించేందుకు ఏర్పాట్లు చేస్తు న్నారు. తెలంగాణ రాష్ట్రం న లు మూలల నుంచి, పలు ప్రాం తాల నుంచి పెద్ద ఎత్తున అభి మా నులు, కార్యకర్తలు ఈ సభ కు తరలిరానున్నారు. దీంతో పాటుగా పక్కనున్న మహా రా ష్ట్రకు చెందిన పలు జిల్లాల ప్రజ లు కూడా పెద్ద ఎత్తున రాను న్నారు. దీంతో అదిలాబాదులో భారీ ఏర్పాట్లలో నిమగ్నమై ఉ న్నారు. ప్రధానమంత్రి కి ఘనం గా స్వాగతం పలికేందుకు స్వ యానా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా రానున్నారు. సిఎం పర్యటన కూడా సిద్ధం కావడం చర్చనీయాంశమైంది.

ప్రధాని నరేంద్ర మోడీ ఆదిలాబాద్ పర్యటన షెడ్యూల్ ఇదే

అదిలాబాదులో ఈనెల 4న ప్రధానమంత్రి నరేంద్ర మో డీ పర్యటన షెడ్యూల్ నుఎమ్మెల్యే పాయల శంకర్ మీడియాకు వెల్లడించారు. ఈ నెల 4న ఉ దయం 9-20 నిమిషాలకు నా గ్ పూర్ నుంచి నరేంద్ర మోడీ బయలుదేరి 10.20 నిమిషా లకు ఆదిలాబాద్ కు చేరుకుం టారని తెలిపారు. ఉదయం 10.30 నిమిషాల నుంచి 11 గంటల వరకు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మోడీ పాల్గొంటా రని, తిరిగి ఇందిరా ప్రియదర్శిని స్టేడియం కు చేరుకొని బహి రం గ సభ వేదిక మీదికి వస్తారని ఆయన పేర్కొన్నారు. తిరిగి 12.5 నిమిషాలకు తిరుగు ప యనం అవుతారని ఆయన వివరించారు.

గృహజ్యోతి ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ మార్చ్ 2 (ప్రజాజ్యోతి)

గృహజ్యోతి ఉచిత విద్యుత్ (200 యూనిట్లు) పథకాన్ని నిర్మల్ పట్టణం

గాజులపేట కాలనీలో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, డి ఈ, కౌన్సిలర్లు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఆదిలాబాద్ ఎంపీ టికెట్ సోయం బాపూరావు కే కేటాయిం చాలి

ఆదివాసి సంఘాల డిమాండ్

ఆదిలాబాద్ బ్యూరో మార్చి 2, (ప్రజాజ్యోతి)

ఈనెల నాలుగున దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆదిలాబాద్ కు వస్తున్న తరుణంలో సిట్టింగ్ ఎం పీ సోయం బాపూరావు కే రాను న్న ఎన్నికల్లో సైతం ఎంపీ టికెట్ కేటాయించాలని, ఈ సందర్భం గా నిర్వహించే బహిరంగ సభ వేదికగా ప్రకటించాలని ఆదివా సి సంఘాల నాయకులు అర్క ఖమ్ము డిమాండ్ చేశారు. శని వారం ఇంద్రవెల్లి రగల్ జెండా కమిటీ హాల్‌లో ఆదివాసి సంఘాల నాయకులతో విలేకరుల సమా వేశం నిర్వహించి మాట్లాడారు. గత 2019 ఎన్నికల్లో టికెట్ కేటాయిం చడంతో భారీ మెజారిటీతో సోయం బాపురా వ్ ను గెలిపించడం జరిగిందన్నారు. దాంతోనే ఆదిలాబాద్ జిల్లాలో ఐదు జడ్పిటిసి, ఎంపి పి సీట్లు, పలు సర్పంచ్ లు, ఎంపీటీసీ సభ్యులు గెలవడం జరిగిందని, దాని ప్రభావంతోనే అసెంబ్లీ ఎన్నికల్లోను నాలుగు ఎమ్మెల్యే స్థానాలను గెలవడం జరిగిందన్నారు. సోయం బాపు రావు ఆధ్వర్యంలోనే జిల్లాలో పార్టీ బలపడిందని, కావున ఈ ఎన్నికల్లోను ఎంపీ టికెట్ సో యం బాపురావ్ కే ఇవ్వాలని కోరారు. ఓవైపు కొంతమేర ఎ దుగుతున్న ఆదివాసులను అనగదొక్కేందుకు కొందరు నా యకులు దుష్టశక్తుల్లా ప్రయ త్నాలు చేస్తున్నారని, ఆదివాసు లపై గౌరవం ఉంచుకొనిసోయం బాపూరావు కే టికెట్ ఇ వ్వాల ని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో మేస్రం నాగనాథ్, సో యం రాందాస్, మేస్రం ఆనంద రావు, ఆత్రం అశోక్, సిడాం గు ణవంతురావ్, తుమ్రం లక్ష్మణ్, గేడం భారత్, మెస్రం జయరాం, సోయం మురారి, మేస్రంభీంరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్రం సక్కు జన్మదిన వేడుక

నేరడిగొండ మార్చి 2 (ప్రజాజ్యోతి) :
శనివారం హైదరాబాదులోని ఎమ్మెల్యే క్వాటర్స్ లో, మాజీ ఎమ్మెల్యే ఆ త్రం సక్కు, జన్మదిన సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న తో కలిసి కేక్ కట్ చేసి పూల బోకే శాలువతో, సన్మానించి జన్మదిన శుభా కాంక్షలు తెలిపిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, అనంతరం ఎమ్మెల్యే మా ట్లాడు తూ, ఎటువంటి కల్మషం లేని వ్యక్తి ఆత్రం సక్కు ఇటువంటి పుట్టిన రోజు లు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడు ఆయురారోగ్యాలతో ఆయ నకి ప్రజాసేవచేసేభాగ్యంకలగాలనితనజన్మదినసందర్భంగా పేర్కొన్నారు.

సీసీ రోడ్డు పనుల పర్యవేక్షణ

నేరడిగొండ మార్చి 2 (ప్రజాజ్యోతి) :
శనివారం లక్కంపూర్ లో జరుగుతున్న, ఎన్ఆర్ఈజీఎస్ సీసీ రోడ్డు నిర్మాణ పనుల పర్యవేక్షణను ఎంపీడీవో రాజు వీర్ క్షేత్రస్థాయిలో పర్య వేక్షించారని ఏపీవో తెలిపారు , ఎంపీడీవో మాట్లాడుతూ ఎక్కడ కూడా నాణ్యతలో తేడా రాకుండా పనులు జరగాలని కాంట్రాక్టర్కు సూచిం చా

రు, ఎండాకాలం మొదలైన సందర్భంగా వాటర్ క్యూరింగ్ ఎక్కువ జరగా లని సూచించారు, అనంతరం పనులపై పలు సూచనలు చేశారు, ఎంపీ డీవోతో పాటు ఏపీవో వసంతరావు, పంచాయతీ కార్యదర్శి రవి కిరణ్, మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్ జంగు, సంతోష్, తదితరులు ఉన్నారు.

ఆదివాసి సంఘాల సమావేశం

పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఏకమవుతున్న ఆదివాసి గిరిజన సంఘాలు

లంబాడీల కుట్రలను సహించేది లేదు

బిజెపి బీఫామ్ సోయం బాపూరావు కే కేటాయించాలి

నేరడిగొండ మార్చి 2 (ప్రజాజ్యోతి)
శనివారం మండల కేంద్రంలోని కొమరం భీమ్ భవన్ వద్ద లక్కంపూర్ రాయి సెంటర్ సార్ మేడి ఆత్రం సోనేరావు ఆధ్వర్యంలో, రాయి సెంటర్ పరిధిలోని ఆదివాసి గిరిజన సంఘాల సభ్యులు, గ్రామ పటేళ్లు, కారోబార్లు, పాల్గొన్నా రు, ఈ సమావేశంలో ఆత్రం సోనేరావు మాట్లాడుతూ అదిలాబాద్ జిల్లాలో స్థానిక ఎంపీ సోయం బాపురావు ఆధ్వర్యంలో బిజెపి పార్టీ పుంజుకొని ఒక ఎంపీ స్థానాన్ని నాలుగు ఎమ్మెల్యే స్థానాలను కైవాసం చేసుకుని జిల్లాలో అగ్రస్థానంలో బిజెపి పార్టీ ఉన్నందున సోయం బాపూరావు పై లంబాడి సోదరులు కుట్రలు పన్ని ఎన్నికల జిమ్మిక్కులకు పాల్పడుతున్నారని, అటువంటి జిమ్మిక్కులు అదిలాబాద్ జిల్లాలో ఆదివాసుల మధ్య చెల్లవని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు, ఒక్కగానొక్క నాయకుడు ఆదివాసుల తరఫున కొట్లాడుతుంటే అది సహించలేని లంబాడి సోదరులు డబ్బులతో ఎలక్షన్లకు పోవాలని భ్రమలు కంటున్నారని అవి ఆది స్థానం ముందర చెల్లవని గుర్తుంచుకో వాలని పేర్కొన్నారు, కమలం పార్టీలో ఆదివాసులకు స్థానం ఉన్నదంటే సోయం బాపూరావ్, వల్లనే సాధ్యమైందని, ఆదివాసులు ఇటువంటి నాయకుడిని కోల్పోతే భవిష్యత్ తరాలకు ద్రోహం చేసిన వాళ్ళం అవుతామని అన్నారు, ఈ సందర్భంగా బిజెపి పార్టీ పెద్దలు ఆదివాసి నాయకుడైన సోయం బాపూరావు కే జరగబోయే పార్లమెంట్ ఎన్నికల ఎంపీ అభ్యర్థిగా టికెట్ కేటాయించాలని అన్నారు, ఒకవేళ ఆదివాసీ నాయకుడైన సోయం బాపూరావుకు కేటాయించని ఎడల ఆదివాసి సంఘాలతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు, లంబాడి సోదరులు కుట్రలు మాని నిజమైన నాయకునికి ఎంపీ బీఫామ్ రావడాన్ని స్వాగతించాలని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘాలైన, ఆదివాసి నాయకపోడు సంఘం, గ్రామ పటేళ్లు, గ్రామ దేవారిలు, తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు తోడుశం శంకర్, జోగుణకు సంబాన్న, ఆర్క యాదవ్ రావ్, కొమరం జంగు సర్పంచ్, పేరుమండ్ల గంగాధర్, మండాడి భీమ్రావు, ఆత్రం లక్ష్మణ్ మాజీ ఎంపిటిసి, వివిధ గ్రామాల సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో సమావేశమయ్యామని పేర్కొన్నారు.

చెక్ డ్యాం పనుల పర్యవేక్షణ

నేరడిగొండ మార్చ్ 2 (ప్రజాజ్యోతి) :
శనివారం మండలంలోని లక్కంపూర్ గ్రామంలో జరుగుతున్న మూడున్నర లక్షల రూపాయలతో నిర్మితమవుతున్న మినీ చెక్ డ్యామ్ ఉపాధి హామీ పనుల పర్యవేక్షణను ఎంపీడీవో రాజు వీర్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారని ఏపీవో తెలిపారు , అనంతరం ఎంపీడీవో ఉపాధి హామీ కూలీలతో మాట్లా డుతూ ఎండలు మొదలయ్యాయి సకాలంలో పనులను అన్ని సౌకర్యాలతో చేయాలని, కావలసినన్ని రోజులు పని దినాలను కల్పిస్తామని, ఈ చెక్ డాం నిర్మాణం వల్ల నీటి సామర్థ్యం పెరుగుతుందని, నీటి నిల్వ ఉండడం వల్ల పశుసంపదకు నీటి కొరత లేకుండా ఉంటుందని అన్నారు, కూలీలకు అవసరమైన,త్రాగునీరు, ప్రథమ చికిత్స కిట్, అందుబాటులో ఉంచాలని క్షేత్ర సహాయకురాలుని ఆదేశించారు, జరుగుతున్న పనులపై పలు సూచనలు చేశారు, ఎంపీడీవో తో పాటు ఏపీవో వసంతరావు, పంచాయతీ కార్యదర్శి రవి కిరణ్ , క్షేత్ర సహాయకురాలు లత, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సదస్సుకు జిల్లా నాయకులు

అసెంబ్లీ ఇంఛార్జి కంది శ్రీనివాస రెడ్డి నేతృత్వంలో హాజరు

ఆదిలాబాద్ బ్యూరో మార్చి 2, (ప్రజాజ్యోతి)
రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ రాష్ట్రస్థాయి సద స్సులో జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. శనివారం హై దరాబాద్ లోని శంషా బాద్ మ ల్లికా కన్వెన్షన్ హాల్లో జరిగిన స మావేశానికి హాజరయ్యేందుకు ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంఛార్జి కంది శ్రీనివాస రెడ్డి నేతృత్వం లో ఉదయం నేతలు బయలు దేరి వెళ్లారు. సదస్సులో రాజ్య సభ సభ్యురాలు మీనాక్షి నట రాజన్, సామాజిక సంఘ సం స్కర్త పద్మ శ్రీ శాంత సిన్హా,రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షులు కోదండ రెడ్డి, ఆల్ ఇండియా పంచాయ తీరాజ్ సంఘటన్ కో కన్వీనర్ కిరణ్ కుమార్, తెలంగాణ రాజీ వ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ కన్వీనర్ సిద్ధేశ్వర్ లు హాజరై ధరణి పోర్టల్, భూ దాన్, ప్రజా స్వామ్యంలో సమాన త్వం, సాంఘిక న్యాయం, హ క్కులు, స్వేచ్ఛ, ఓటు హక్కు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశానికి ఆది లాబాద్ నుండి పంచాయ తీరాజ్ సంఘటన కార్యకర్తలు గుడిపల్లి నగేష్, మానే శంకర్, అలీమ్, మహేందర్, సంతోష్, వెంకటేశ్వర్, తదితరులు హాజ రయ్యారు.



ఆత్రం సక్కు జన్మదిన వేడుక

నేరడిగొండ మార్చి 2 (ప్రజాజ్యోతి):
శనివారం హైదరాబాదులోని ఎమ్మెల్యే క్వాటర్స్ లో, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జన్మదిన సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న తో కలిసి కేక్ కట్ చేసి పూల బోకే శాలువతో, సన్మానించి జన్మదిన శుభా కాంక్షలు తెలిపిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎటువంటి కల్మషం లేని వ్యక్తి ఆత్రం సక్కు ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడు ఆయురా రోగ్యాలతో ఆయనకి ప్రజా సేవ చేసే భాగ్యం కలగాలని తన జన్మదిన సందర్భంగా పేర్కొన్నారు.

మహిళాలు తమ హక్కులను తెలుసుకోవాలి

నేరడిగొండ మార్చి 2 (ప్రజాజ్యోతి):
అంతర్జాతీయ మహిళా వారోత్సవాలలో భాగంగా శనివారం బొండడి గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల ఆధ్వర్యంలో అవగాహన కల్పించడం జరిగింది, లింగ సమానత్వ,మహిళలపై జరిగేహింస, నిరో దించే హక్కులు, వారికి గల చట్టంలోని హక్కులపై అవగాహన కల్పిం చడం జరిగిందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు, మహిళల అత్యవసర సమయాలలో టోల్ ఫ్రీ నెంబర్ 181 పిల్లల పై జరిగే హింసకు 1098 అనే నంబర్లకు చారవాణి ద్వారా ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు, ఈ కార్యక్రమం లో ఏఎన్ఎం సంగీత, అంగన్వాడీ టీచర్ అనసూయ, మహిళలు కిశోర బాలికలు, తల్లులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై నిర్లక్ష్యం వీడాలి

– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 02 (ప్రజా జ్యోతి) :

ఉపాధి హామీ పనులను పర్యవేక్షించకుండా నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష హెచ్చరించారు. ప్రతీ గ్రామ పంచాయతీలో సోమవారం నుంచి కూలీల సంఖ్య వంద మందికి మించి ఉండాలని సూచించారు. శనివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల పరిషత్ కార్యాల యంలో జిల్లా కలెక్టర్ ఉపాధి హామీ పనుల పై పంచాయతీ కార్యదర్శులు, ఏపీఓ, టీ.ఏ.లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కూలీలకు ఇచ్చే డబ్బులు పెండింగ్ లో పెట్టకుండా చెల్లిస్తే కూలీల సంఖ్య పెరుగుతుందన్నారు. గ్రామాల వారిగా ఉపాధి పనులకు ఎంత మంది కూలీలు వస్తున్నారనే విషయాన్ని ఆయన అడిగి తెలుసుకున్నారు. చాలా గ్రామాల్లో 50 నుంచి 70 మందికి పైబడి కూలీలు రాక పోవడానికి కారణాలు ఏమిటని పంచాయతీ కార్యదర్శులను ఆయన ప్రశ్నించారు. జాతరలు, పెళ్లిళ్ల ఉండటం వల్ల కూలీలు పనులకు రావడం లేదని కార్యదర్శులు కలెక్టర్ కు తెలిపారు. ఈ నెల 4 నుంచి అన్ని గ్రామాల్లో కూలీల సంఖ్య పెంచి ఉపాధి పనులను నాణ్యతతో చేయిం చాలని కలెక్టర్ సూచించారు. మస్టర్లను సక్రమంగా నిర్వ హించి, కూలీలకు డబ్బు చెల్లింపులు పెండింగ్ లో పెట్టరాదన్నారు. ఎంత మంది కూలీలు వస్తే అంత మంది హజరును నమోదు చేసి ఏపీవోకు సమాచారం ఇవ్వాలన్నారు. గత వారం వచ్చిన కూలీల సంఖ్య కంటే వచ్చే వారం ఆ సంఖ్యను పది శాతం పెంచి పనులు చేయించాలని సూచించారు. 220 కంటే తక్కువ వేజ్ ఉంటే పంచాయతీ కార్యదర్శులు సరిగ్గా పనిచేయడం లేదనేది స్పష్టమవు తుందని ఆయన తెలిపారు. వర్క్ సైట్ కి వార్డ్ అండ్ వాచ్ ఉండాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద గ్రామాలలో సీసీ రోడ్లు ఏ ఏ గ్రామాలలో వేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. మఖ్తల్ మండలంలో 800 మస్టర్లు మిగిలి ఉన్నాయని ఆయన తెలిపారు. ట్యాంకర్ల పేమెంట్ ను పూర్తిగా చెల్లించాలని ఆదేశించారు. చెప్పేవాళ్లు ఎక్కువ య్యారని, చేసేవాళ్లే తక్కువ ఉన్నారని కలెక్టర్ ఒకింత అసహనం వ్యక్తం చేశారు. గ్రామాలలో పిలిస్తే వంద మంది కూలీలు వచ్చే విధంగా పంచాయతీ కార్యదర్శుల పనితనం ఉండాలని ఆయన తెలిపారు. మల్టీ ఫుల్ పనులు సిద్ధ%శీ% చేసుకోవాలని సూచించారు. కూలీలకు డబ్బులు చెల్లించే విషయంలో బిపిఎం ఆలస్యం చేస్తున్నారని, పింఛన్లను పంపిణీ చేసిన తర్వాతే ఉపాధి కూలీల డబ్బులు చెల్లిస్తామని బిపిఎంలు తేల్చి చెబుతున్నారని పంచాయతీ కార్యదర్శులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కలెక్టర్ బిపిఎంలతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఎంపీడీవోకు సూచించారు. నది తీర గ్రామాలలో ఉపాధి పనులు ఎలా కొనసాగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. గత నాలుగు నెలల నుంచి ట్యాంకర్ల పేమెంట్లు చెల్లించారా ,? లేదా అని ప్రశ్నించారు. కూలీల బిల్లులు గాని ట్యాకర్ల బిల్లులు గాని పెండింగ్ లో లేనట్లు చూసుకోవాలన్నారు. గ్రామాల వారిగా జాబ్ కార్డులు ఎన్ని ఉన్నాయని కార్యదర్శులు అడిగారు. ఇకపై ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య తో పాటు నాణ్యతను కూడా పెంచాలని, పనితీరు మెరుగు పర్చుకోకపోతే శాఖపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని కలెక్టర్ సున్నితంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో గోవిందరాజు, ఉపాధి ఏపీఓ, పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 02 (ప్రజా జ్యోతి):

నారాయ ణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో ఎంతమంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారని ? ఎవరైనా గైర్హాజరు అయ్యారా అని కళాశాల ప్రిన్సిపల్ ను ఆయన అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రం ప్రాంగణంలోకి బయటి వాళ్ళు ఎవ్వరూ రారాదని, అలాగే కేంద్రంలో ఉన్న సిబ్బంది నీళ్ళు, టీ తీసుకు వస్తామని బయటికి వెళ్ళ రాదని కలెక్టర్ ప్రిన్సిపల్ ను ఆదేశించారు. కళాశాలలో ఉన్న తరగతి గదులను పరిశీలించారు. మొదటి అంతస్తులో ఉన్న గదులను దేనికోసం వినియోగిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మక్తల్ తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి నమూనా ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానాన్ని చూశారు. అక్కడే ఉన్న ఎన్నికల విభాగం గదిని పరిశీలించి, అక్కడి సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు. ఆ తర్వాత మక్తల్ పట్టణంలోని చెరువు (మినీ టాంక్ బండ్) కు ఇటు వైపున గల 400 సర్వే నంబర్ లోని 4 ఎకరాలకు పైగా ఉన్న ప్రభుత్వ భూమిని కలెక్టర్ పరిశీలించారు. ఆ భూమిలో కొంత భాగం స్మశాన వాటిక ఉందని, మిగతా భూమి ఖాళీగానే ఉందని సర్వేయర్ కలెక్టర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో మక్తల్ తహసిల్దార్ సువర్ణ రాజు, గిర్దావర్ విజయ్ కుమార్, సర్వేయర్ బాలరాజు ఉన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 02 (ప్రజాజ్యోతి):

నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని మారుతి నగర్ లో గల ప్రాథమిక పాఠశాల ఎస్సీ వాడ యందు స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థిని,విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతులలో తమ తోటి విద్యార్థులకు చక్కగా వారు ఎంచుకున్న పాఠ్యాంశాలను బోధించి అందరినీ ఆకట్టుకున్నారు. స్వయం పరిపాలన దినోత్సవ సందర్భంగా ప్రధానోపాధ్యాయులుగా బాలకృష్ణ, జిల్లా కలెక్టర్ గా అఖిల్,జిల్లా విద్యాధికారిగా అమృత,మండల విద్యాధికారిగా భవాని, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా ఆంజనేయులు,మున్సిపల్ చైర్మన్ గా నవ్యశ్రి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుగా నీహారిక, నేహా,నవ్యశ్రీ, రాజేశ్వరి,మహాలక్ష్మి,చందన,అశ్విని,శ్రీ హరి,నితిన్, మనోహర్, అక్షిత్, హర్షతరుణ్, శివకుమార్,అనుజ్ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్,ఉపాధ్యాయులు,శ్రీనివాస్ రావు, రవీందర్, శ్రీమతి వనజలి పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 02 :

ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ తెలిపారు. శనివారం గద్వాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని ఆయన తనిఖీ చేసారు. కేంద్రంలో సీసీ కెమెరాలు, వసతులు, పరీక్షా నిర్వహణ తీరును ఆరా తీశారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నామని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ కు అధికారులు వివరించారు. విద్యార్థులు మాస్ కాపీయింగ్ కు పాల్పడకుండా ఇన్విజిలేటర్లు కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులు సెల్ ఫోన్లు తీసుకురాకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రంలో మొత్తం 369 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా, 12 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు సంబంధిత అధికారులు కలెక్టర్ కు తెలియజేశారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి హృదయ్ రాజ్, కళాశాల ప్రిన్సిపల్, చీఫ్ ఎగ్జామినర్ తదితరులు ఉన్నారు.

స్వయంభూ ఆదిశిలా క్షేత్రంలో భక్తుల సందడి

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 02 :

నడిగడ్డ భక్తుల పాలిట అపర తిరుపతి శ్రీ స్వయ ంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శని వారం సంద ర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై, స్వామివారికి మొక్కులు సమర్పిం చుకున్నారు. ఉదయం దేవాల యంలో వాల్మీకి పూజారులు అర్చకులు పంచామృ తాభిషేకం, అలంకార సేవ నిర్వహించారు. నడిగడ్డ ప్రాంతమే కాక కర్ణాటక తదితర ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయం తరపున భక్తులకు అన్నదాన సత్రంలో పూజల అనంతరం సంతర్పణ రావించి భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయం వ్యవస్థాపక వంశీ యులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు, మధుసూదనా చారి, చంద్రశేఖర్ రెడ్డి, సవరన్న తదితరులు పాల్గొన్నారు.

మీ ఉద్యోగాలలో మీరు త్వరలో చేరుతారు

గృహ నిర్మాణ శాఖ తొలగించబడిన ఉద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 02 (ప్రజా జ్యోతి):

2016లో గృహ నిర్మాణ శాఖ రద్దు చేసినప్పటి నుండి నేటి వరకు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.కుమారస్వామి తొలగించబడిన గృహ నిర్మాణ శాఖ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పట్ల న్యాయమైన పోరాటం చేస్తూనే వస్తున్నా అని. ఎన్నో అవమానాలు,ఎన్నో కష్టాలు, ఒడిదుడుకులను ఎదుర్కొని ఈరోజు ముఖ్యమంత్రి హామీ ఇచ్చేవరకు ఆయన పట్టు వదలకుండా సమస్యలను పై అధికారులకు, ఎమ్మెల్యేలకు,మంత్రులకు, ముఖ్యమంత్రి కి తమ సమస్యలు చేరే విధంగా ప్రయత్నం చేస్తున్నట్లు గృహ నిర్మాణ శాఖ తొలగించబడిన ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం కుమారస్వామి తెలిపారు. నాటినుండి తొలగించబడిన ఉద్యోగులు తమ ఉద్యోగాలు కోల్పోయి, ఏ ఇతర శాఖలకు వయసు సరిపడక వారు పడుతున్న కష్టాలను నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో వారి కష్టాలు ఇక తొలగిపోతాయని ఆశతో గృహ నిర్మాణ శాఖ అధికారులను,ఎమ్మెల్యేలను మంత్రులను కలిసి తమ సమస్యలు వివరిస్తూ తెలంగాణ గృహ నిర్మాణ శాఖలో తొలగించబడిన ఔట్సోర్సింగ్ ఉద్యోగులను తిరిగి విధుల్లోకి చేర్చుకోవాలని గృహ నిర్మాణ శాఖ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కుమారస్వామి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సమక్షంలో శనివారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి తమను విధుల్లోకి తీసుకోవాలని వినతిపత్రం అందించినట్టు ఆయన తెలిపారు. ఈ విషయం పట్ల ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి త్వరలో ఏర్పాటు చేయబోయే గృహ నిర్మాణ శాఖలో వీరిని చేర్చుకోవాలని సంబంధిత ప్రత్యేక అధికారికి ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. ఇందులో భాగంగా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తొలగించబడిన ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం తరఫున ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం నాయకులు లింగమయ్య , దేవయ్య, తిరుపతయ్య, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి ఇ రాజు (బాలరాజు) యదేశ్వర్, ఇలియాస్, అల్లావుద్దీన్, గద్వాల వెంకట్రాములు, వి వెంకటేష్, జె మారుతి, ఎస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తండ్రి ఆశయం నెరవేర్చిన కూతురు

–భర్త సహకారంతో ఉద్యోగాలు సాధించిన భార్య..

–ఇంద్రజ్యోతి ఘనత అందరికీ ఆదర్శం.

–ప్రభుత్వ కొలువు సాధించాలనేది ఆమె లక్ష్యం.

మానవపాడు, (ప్రజా జ్యోతి) మార్చి 2.

పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న సమయంలో ఆర్థిక ఇబ్బందులతో, తన కుటుంబం సతమతమవుతున్న సందర్భంలో, ఏవిధంగానైనా తన కుటుం బాన్ని ఆర్థిక సమస్యల నుంచి గట్టెక్కించాలి అనే సంకల్పంతో ఉన్నప్పుడు.. తమ భర్త జగదీష్ మరియు పిల్లలు నాకు ఎంతో సహకరిం చారని, శనివారం ఆమె మాటల్లో తెలిపారు. మరియు అనుకున్న లక్ష్యం కోసం పట్టు విడవకుండా ముందుకెళ్ళింది. లక్ష్యానికి మించినట్లుగా ఏకం గా ఒకే సారి మూడు ప్రభుత్వ కొలువులు సాధించిన ఘనత జోగులాంబ గద్వాల జిల్లా,అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని..మానవపాడు మండ లం, చెన్నిపాడు గ్రామానికి చెందిన క్రీ. శే. పెద్ద కుర్మన్న కూతురు ఇంద్ర జ్యోతి. ప్రస్తుత పోటీ సమాజంలో ఒక ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే కష్టమైన విషయం అయితే ఇంద్రజ్యోతి మాత్రం ఏకంగా మూడు ప్రభుత్వ కొలువులు సాధించింది. పోటీ పరీక్షల ప్రిపరేషన్ సమయంలో తన భర్త జగదీష్ సహకారంతోనే ఉద్యోగాలు సాధించానని ఆమె తెలిపారు. కృషి పట్టుదలతో ఏదైనా సాధించవచ్చు అని నిరూపించి స్ఫూర్తిదాయకంగా నిలిచారు ఇంద్రజ్యోతి. తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన గురుకుల డిగ్రీ లెక్చరర్, జూనియర్ లెక్చరర్, (టీజీటీ) ట్రైన్డు గ్రాడ్యుయేట్ టీచర్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈమె ఒకటో తరగతి నుండి నాలుగో తరగతి వరకు చెన్నిపాడు స్కూలు, ఐదో తరగతి నుండి పదవ తరగతి వరకు గద్వాల గర్ల్స్ హై స్కూల్, ఇంటర్మీడియట్ మానవపాడు, డిగ్రీ కె.వి.ఆర్ కర్నూల్, పీజీ పాలమూరు యూనివర్సిటీ పోస్ట్ గ్రాడ్యుయేట్ సెంటర్, గద్వాల్ లో విద్యను పూర్తి చేశారు. ప్రస్తుతం పీహెచ్డీ పాలమూరు యూనివర్సిటీ మహబూబ్ నగర్ లో చేస్తుండటం గమనార్హం. ఇంద్ర జ్యోతి ప్రభుత్వ కొలువులు సాధించడానికి తన భర్త జగదీష్ సహకారం, మద్దతు మరువలేనిదని ఆమె అన్నారు.చదువుకునే రోజుల్లో నేను ఎంచుకున్న చదువుకు మా కుటుంబ సభ్యులు ఎప్పుడు ఏ విధమైన ఆటంకం చెప్పలేదు అని.. అందుకే ఇష్టంతో చదివి విజయం సాధించానని ఆమె శనివారం సంతోషంగా చెప్పుకున్నారు. ఒకేసారి మూడు ఉద్యోగాలు రావడం సంతోషాన్ని కల్పించిందని ఇంద్ర జ్యోతి పేర్కొన్నారు. భర్త మరియు కుటుంబ సభ్యుల సూచనల మేరకు, డిగ్రీ లెక్చరర్ జాబ్ ను ఎంచుకొని విధుల నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నానని ఆమె తెలిపారు. ఇంద్రజ్యోతికి భర్త జగదీష్, కుమారుడు అజయ్, కూతురు ఎస్తేరు చెల్సియా ఉన్నారు.

ఉమ్మడి ఇటిక్యాల మండల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

హాజరైన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్

అలంపూర్ నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు

పాదయాత్ర ఈనెల 6వ తారీఖున ఆలంపూర్ నుండి అచ్చంపేట వరకు

త్వరలోనే రెండో విడత సిసి రోడ్లు మంజూరు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చి 02:

జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గ ఉమ్మడి ఇటిక్యాల మండల కాంగ్రెస్ పార్టీ విస్తృత కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా అలంపూర్ మాజీ శాసనసభ్యుడు సంపత్ కుమార్ హాజరై మాట్లాడుతూ, నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికలు త్వరలోనే ఉన్నాయి టికెట్ నాకు వచ్చిన లేదా ఎవరికైనా వచ్చిన మనమందరం కలిసికట్టుగా భారీ మెజార్టీతో గెలిపించాలి. అలంపూర్ నియోజకవర్గంలో జరిగినటువంటి పొరపాట్లు మళ్లీ అలాంటి జరగకుండా అన్ని గ్రామాలలో,అన్ని మండలాలలో మండల అధ్యక్షులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కూడా సమన్యాయంగా ఉంటూ, ముందుకు పోయినట్లయితే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మనకు విజయం ఉంటుంది. కాబట్టి ఇంతకుముందు చేసినటువంటి పొరపాట్లు ఇకమీదట చేయకుండా మీ గ్రామాలలో,మండలాలలో కార్యకర్తలతో కలిసి ఏమన్నా చిన్న చిన్న పొరపాట్లు ఉంటే అవన్నీ సదురుకొని ముందుకు పోవాలని మండల అధ్యక్షులకు తెలపడం జరిగింది.నాకు ఎమ్మెల్యే అనే పేరు మాత్రమే లేదు కానీ అన్ని విధాలుగా మన నియోజకవర్గానికి పనులు అవుతాయి పోలీస్ స్టేషన్లో, ఎమ్మార్వో ఆఫీస్ లో, గ్రామాలలో, మీకు అన్ని పనులు అయ్యే విధంగా నేను బాధ్యత తీసుకుంటానని తెలిపాడు.మన అలంపూర్ నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు అయినా యి. ఆ ఇండ్ల విషయానికొస్తే కాంగ్రెస్ పార్టీకి ఎవరైతే కష్టపడి పని చేసినారో, అలాంటి వారికే ముందుగా అవకాశం ఉంటుంది.వారే గ్రామాలలో ఎవరికి ఇండ్లు లేవో వారే ఆ గ్రామాల్లో ఉన్నటువంటి పేర్లు రాస్తే ఆ లిస్టు ప్రకారమే ఇండ్లు ఇవ్వడం జరుగుతుంది. సిసి రోడ్లు రెండో విడత త్వరలోనే వస్తాయి కాబట్టి అప్పుడు ప్రతి గ్రామానికి ఇవ్వడం జరుగుతుంది.రైతుబంధు, పెన్షన్,ఇవన్నీ కూడా మార్చి చివరి లాస్ట్ వరకు వేయడం జరుగుతుంది.ఎందుకంటే పార్టీ అన్ని చూసుకోవడానికి సమయం పడుతుంది కాబట్టి రైతులు గాని, ప్రజలు గాని కొద్దిగా ఓపిక పట్టాలి.ఇంతకు ముందున్నటువంటి ప్రభుత్వంలో కేసీఆర్ జనవరి మొదలుకొని మే నెల వరకు డబ్బులు వేస్తుండే,నాలుగు నెలలు ఐదు నెలలు అయితే కూడా అప్పుడున్న ప్రభుత్వాన్ని ఎవరు కూడా అడగలే కానీ రెండు నెలల క్రితం అధికారంలోకి వచ్చిన వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇప్పుడిప్పుడే వేయాలంటే ఏ విధంగా వేయాలి కొత్త సంసారం కుదుటపడాలంటే కొద్దిగా సమయం పడుతుంది. ఇదంతా కూడా మీరందరూ అర్థం చేసుకోవాలి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రజలంతా కూడా వ్యసనంగా మాట్లాడడం పద్ధతి కాదు, కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే కచ్చితంగా చేసే తీరుతుంది. కాంగ్రెస్ పార్టీ కి అండగా ఉండి కష్టపడిన వారికే మొట్టమొదటిగా అవకాశం. అంతేకాకుండా ఈనెల 6వ తేదీన ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అల్లంపూర్ నుండి అచ్చంపేట వరకు పాదయాత్ర ఉంటుంది.ఆ పాదయాత్రలో అందరూ కలుసుకొని పాదయాత్రని విజయవంతం చేయాలని మాట్లాడడం జరిగింది.మన ప్రభుత్వం ఉన్నది ఎవరు కూడా భయపడవలసిన అవసరం లేదు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అందరికీ సమాన న్యాయం జరుగుతుంది. బీదల పార్టీ బడుగు బలహీన వర్గాల కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు పూర్తిస్థాయిలో అమలు జరుగుతాయి. కష్టపడిన కార్యకర్తలు,వెంట నడిచిన కార్యకర్తలను మర్చిపోను అందరిని నా మనసులో ఉంచుకుం టాను .వచ్చే పార్లమెంటు ఎలక్షన్లో మరి ఎక్కువగా గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పూర్తిస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎర్రవల్లి మండల అధ్యక్షుడు వెంకటేష్ , ఇటిక్యాల మండల అధ్యక్షుడు రుక్మానందరెడ్డి ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రవలి రవి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు ప్రభాకర్ రెడ్డి, వేముల శ్యామ్,ఎర్రవల్లి నీలిశీను,ఇటిక్యాల మండల సర్పంచుల అధ్యక్షుడు సాతర్ల మాజీ సర్పంచ్ జై చంద్రారెడ్డి, ధర్మవరం మాజీ సర్పంచ్ మధు నాయుడు,మహిళా నాయకురాలు రాధా బజారి, వడ్డేపల్లి జెడ్పిటిసి కాసేపుగు రాజు,ఉండవెల్లి తేజ,తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



గొర్రెల పంపిణీ నగదు బదిలీ చేయాలి

* జిఎంపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్.....
* జిఎంపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి పత్రం

తొర్రూరు, మార్చి 2 (ప్రజా జ్యోతి): ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా రెండో విడత గొర్రెల పంపిణీని నగదు బదిలీ ద్వారా అమలు చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జిఎంపిఎస్) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తొర్రూరు మండల కేంద్రంలో పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు యశస్విని రెడ్డి కి జిఎంపిఎస్ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో రెండో విడత గొర్రెల పంపిణీ నీ నగదు బదిలీ ద్వారా పంపిణీ చేయాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా బొల్లం అశోక్ మాట్లాడుతూ, రాష్ట్రంలో 80వేల మంది గొల్ల కురుమలు డీడీలు తీసి సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఇప్పటి వరకు గొర్రెలు పంపిణీ చేయకపోవడంపై ఆందోళన చెందుతున్నారని వారు అన్నారు. ఒక్క డీడీకి 43,750 రూపాయలు చొప్పున డీడీలు తీసి గొల్ల కురుమలు అప్పుల పాలయ్యారని గత ప్రభుత్వం వారిని పట్టుకున్న పట్టించుకున్న పట్టించుకున్న పాపాన పోలేదు. డీడీలు కట్టడానికి మిత్తిలకు తెచ్చి బంగారం కుదరపెట్టి గొల్ల కురుమలు ఇబ్బందులు పడుతున్నారు. కట్టిన డబ్బులకు మిత్తిలు పెరుగుతున్నాయి తప్ప గొర్రెలు పంపిణీ చేస్తామని మాత్రం ప్రభుత్వం స్పందించడం లేదు. అనేక దఫాలుగా అధికారులను కలిసినప్పటికీ ప్రయోజనం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. డీడీలు కట్టిన వారు అప్లికేషన్ పెట్టుకోండి డబ్బులు రిటన్ ఇస్తామని చెప్తున్నారు. డబ్బులు కట్టి సంవత్సరలు గడుస్తున్నాయి. వాటికి మిత్తిలు చాలా పెరిగాయి. ఇప్పుడు డబ్బులు రిటన్ ఇస్తే గొల్ల కురుమల ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండో విడత మిగిలిన గొల్ల కురుమల అందరికీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా రెండు లక్షల రూపాయలతో ఎలాంటి అవకతవకలు లేకుండా నగదు బదిలీ ద్వారా పథకాన్ని అమలు చేయాలని వారు ఎమ్మెల్యేను కోరారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పందించి మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బసనబోయిన వినోద్, మహేష్, రాజేష్, సర్వి నాగరాజు, బొమ్మనబోయిన కొమరయ్య, బొల్లం నరేష్, నూకల మణి, చిన్నాల మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

నేడే మహాత్మా జ్యోతిరావు పూలే అర్హత పరీక్ష

భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, మార్చి 2: మహాత్మ జ్యోతిరావు పూలే ఆరవ, ఏడవ, ఎనిమిదవ తరగతిలో మిగిలి ఉన్న సీట్లను భర్తీ చేయుటకు ఆదివారం రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సంఘమిత్ర పీజీ డిగ్రీ కాలేజీ, శ్రీ చైతన్య మహిళా పి.జి డిగ్రీ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తేజస్విని గాంధీ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపాలపల్లి లో ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించబడుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రామ్ కుమార్ మరియు అర్హత పరీక్ష కన్వీనర్ ఏ వెంకటేశ్వర్లు తెలియజేశారు. 1070 మంది విద్యార్థులు ఇట్టి ప్రవేశ పరీక్షకు హాజరు కాబోతున్నట్లు వారు తెలియజేశారు. ఈరోజు చీఫ్ సూపరింటెండెంట్ మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రాము కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని ఎటువంటి కాపీయింగ్ పాల్పడకుండా అధికారులు తగిన ఏర్పాట్లు చేసినట్లు ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మండల రవీందర్ రెడ్డి తెలియజేశారు. ప్రవేశ పరీక్ష నిర్వహణకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తయినట్లు కన్వీనర్ తెలియజేశారు. పోలీసు, మెడికల్ సిబ్బంది వారి సహకారాన్ని కోరినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పరీక్షల కార్యదర్శి వంటేరు చంద్రశేఖర్ ప్రభుత్వ పరీక్షల సహాయకులు కుసుమ కృష్ణమోహన్ సీనియర్ అసిస్టెంట్ ఎండి గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తారు

* మాజీ ఎంపీటీసీ ఎర్రబెల్లి వనిత-పున్నం చందర్ రావు

మొగుళ్లపల్లి, మార్చ్ 02, ప్రజాజ్యోతి: కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో సంక్షేమతో పాటు ప్రజలు అభివృద్ధి చెంది సుఖ సంతోషాలతో జీవిస్తారని మాజీ ఎంపీటీసీ ఎర్రబెల్లి వనిత-పున్నం చందర్ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గృహ జ్యోతి పథకం కింద ప్రవేశపెట్టిన 200 యూనిట్లు ఉచిత విద్యుత్ తో పాటు మహాలక్ష్మి పథకం కింద ప్రవేశపెట్టిన రూ. 500లకే గ్యాస్ సిలిండర్ పథకాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ ఎర్రబెల్లి వనిత-పున్నం చందర్ రావు మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీల హామీ అమల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండో రోజే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, చేయూత పథకం కింద రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచి ప్రజాసంక్షేమం పట్ల చిత్తశుద్ధిని చాటుకుంటున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిడిసిల్ల ఎంపీటీసీ దండ వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఆకుతోట కుమారస్వామి, గుండారపు తిరుపతి, ఎలేటి నరసింహారెడ్డి, దేవునూరి నరేష్, పొలంపల్లి శంకర్ తదితరులున్నారు.

సి సి పి ఎల్ అధ్యక్షులుగా చింతల మహేందర్

చిట్యాల(ప్రజా జ్యోతి) మార్చి 2, చిట్యాల సిసిపిఎల్ (క్రికెట్ ప్రీమియర్ లీగ్) సీజన్ 2 అధ్యక్ష ప్రధాన కార్యదర్శులను శనివారం ఎన్ను కున్నారు. మండలంలోని కైలాపూర్ గ్రామానికి చెందిన చింతల మహేందర్ అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన పిట్టల అనిల్ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు అనంతరం మహేందర్ మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన టీంకు ధన్యవాదములు తెలిపారు గత సంవత్సరం సిసిపిఎల్ ద్వారా క్రీడను విజయవంతం చేయగా త్వరలో సీజన్ 2 ను భారీ అంచనాలతో నిర్వహించే తేదీని ప్రకటిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

సేవా దృక్పథంతోనే సమాజంలో మార్పు

కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కె.వి రాంనర్సింహారెడ్డి

శాయంపేట మార్చి 2 ప్రజా జ్యోతి : సేవా దృక్పథంతోనే సమాజంలో మార్పు తీసుకురావచ్చని కేవిఆర్ ట్రస్ట్, ఆర్ఎన్ఆర్ సేవాదళ్ వ్యవస్థాపకుడు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కే.వీ.రాంనర్సింహారెడ్డి ఆర్ ఎన్ ఆర్ అభిప్రాయపడ్డారు. ట్రస్ట్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలో వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్య అతిథిగా ఆర్ఎన్ఆర్ పాల్గొని, కేట్ కట్చేసి సం బురాలు చేసుకున్నారు. అనంతరం ఆర్ఎన్ఆర్ మాట్లాడుతూ ట్రస్ట్ ఏర్పాటు చేసి నిరుపేదలకు అనేక రకాలైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. ట్రస్ట్ అవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం శుభపరిణామన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులే మిన్న అనే నినాదంతో ముందుకెళ్తునన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నేతలు మారపెల్లి కట్టయ్య, మారపెల్లి వరదరాజు, మారపెల్లి రాజేందర్, మాడిశెట్టి చిరంజీవి. సుదర్శన్, చిందం సాయి. మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

వరంగల్,మార్చి 2 (ప్రజాజ్యోతి): జాతీయ రహదారులకు సంబంధించి భూసేకరణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు .జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో రెవిన్యూ,ఇరిగేషన్, రైల్వే, జాతీయ రహదారి అధికారులతో భూసేకరణ పనుల పురోగతిపై శనివారం సమీక్ష కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో నేషనల్ హైవే అభివృద్ధి పనులు వరంగల్ నుండి ఖమ్మం, కాజిపేట్ నుండి విజయవాడ థర్డ్ లైన్ నిర్మాణానికి భూసేకరణ పనులను వేగవంతం చేయాలన్నారు.భూమి సేకరణ పెండింగ్ పనులు అన్నీ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనుల పురోగతిపై వారంలోపు మరోసారి సమీక్షించనున్నట్లు తెలిపారు. అధికారులు పనుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి,ఇరిగేషన్ ఈఈలు,రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయకపోతే కేసిఆర్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుంది

బిజేపీ నేత ఈటెల రాజేందర్

తొర్రూరు, మార్చి 2 (ప్రజా జ్యోతి): కేంద్రం లో మరోసారి మోడీ సర్కార్ నినాదం తో బీజేపీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విజయ సంకల్ప యాత్ర శుక్రవారం రాత్రి తొర్రూరు పట్టణానికి చేరుకుంది.ఈసందర్భంగా తొర్రూరు పట్టణం లో బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక శక్తిస్థల్ (వేణు గోపాల స్వామి మైదానం)లో భారీ బహిరంగసభ ఏర్పాటు చేయడం జరిగింది.ఈబహిరంగసభలో మాజీ మంత్రి, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ నాయకత్వం లో బీజేపీ మూడో సారి అఖండ విజయం సాధించడం ఖాయమని, ముచ్చటగా మూడో సారి నరేంద్ర మోడీ గారు ప్రదాని కావాలని దేశమంతా కోరుకుంటున్నారు అని తెలిపారు.మోసపూరిత వాగ్దానాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది అని,హామీల అమలు చేయకపోతే కేసిఆర్ కు ఏ గతి పట్టిందో అదే దుర్గతి రేవంత్ రెడ్డి కి పడుతుంది అని తెలిపారు. ఆసరా పించన్లు,మహిళలకు రెండు వేల అయిదు వందల మహాలక్ష్మి పథకం,రైతు రుణమాఫీ వంటి హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విజయసంకల్ప యాత్ర కు తెలంగాణ లో విశేషమైన స్పందన వస్తుందని, తెలంగాణ లో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పదికి పైగా సీట్లు గెలువబోతుంది అని ధీమా వ్యక్తంచేశారు.బిజేపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ సభాద్యక్షతన జరిగిన ఈసమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ప్రకాశ్ రెడ్డి, మానుకోట, జనగామ జిల్లా అధ్యక్షులు వై.వెంకటేశ్వర్ రావు, ఆరుట్ల ధశమంత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాం చందర్ రావు, కేవీఎల్ఎన్ రెడ్డి, తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, రాష్ట్ర,జిల్లా నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి,దామోదర్ రెడ్డి, ధర్మారపు వెంకన్న,కొలుపుల శంకర్,రంగు రాము లు, మహేందర్, కోటేశ్వర్, దుబ్బ రాజశేఖర్, అలిసే రి రవిబాబు,రచ్చ కుమార్, సాయిని ఝాన్సీ, సోమన్న, సురేష్,రవి, ఉపేంధర్, సుధాకర్,సంపత్, యాకయ్య, రాజేష్,నవీన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోఘనంగా శ్రీపాదరావు జయంతి



*కేక్ కట్ చేసి, పండ్లు ,పంపణీ చేసిన కాంగ్రెస్ నాయకులు.

భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి ,మార్చి 2.: శనివారం రోజున జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఆంధ్ర ప్రదేశ్ మాజీ స్పీకర్ మంథని ప్రాంత అభివృద్ధి ప్రదాత స్వర్గీయ శ్రీ దుద్దిళ్ళ శ్రీపాద రావు 87 వ జయంతి కార్యక్రమము భూపాలపల్లి పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్య క్రమం కు ముఖ్య అతిథిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు అయి త ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారుఈ సందర్భంగా అయి త ప్రకాశ్ రెడ్డి గారు మాట్లడుతూ ,ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభాపతి స్వర్గీయులు కారు చీకటిలో క్రాంతి కిరణం పేదల గుడిసెల్లో ఉదయించిన సూర్యుడు అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి దుద్దిళ్ళ శ్రీపాద రావు గారు అని అన్నారు శ్రీపాద రావు గారి 87 వ జయంతి నీ పురస్కరించించుకొని ఘనంగా నివాళులు అర్పిస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమం లోటీపీసీసీ సభ్యులు చల్లురి మధు ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి భువన సుందర్ ,పిప్పల రాజేందర్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, మంజాలరవీందర్ కురిమిళ్ళ రజిత, చల్లూరి మధు వెన్నపురెడ్డి మహేష్ రెడ్డి మరియుకార్య కర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి యూత్ కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం

టేకుమట్ల మార్చి 02 ప్రజాజ్యోతి న్యూస్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి యూత్ కాంగ్రెస్ టేకుమట్ల టౌన్ అధ్యక్షులు కొలుగురి అనిల్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండ శ్రీకాంత్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంతన్న సారధ్యంలో ఇటీవల మెగా డీఎస్సీ, గ్రూప్ 1 నోటిఫికేషన్లు, విడుదల చేయడం ద్వారా నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపింది అని వారు హర్షం వ్యక్తం చేశారు. గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో విద్యార్థి, నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని గుర్తు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాగానే నిరుద్యోగులకు కొలువుల జాతర వచ్చిందని అన్నారు. మొట్ట మొదటిగా ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో స్టాఫ్ నర్సులకు, పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు,మరియు గురుకుల అధ్యాపకులకు నియామక పత్రాలు అందజేశారు.గత ప్రభుత్వంలో ఉద్యోగాలు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టిన వారిని గుర్తించి నేటి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మార్పు దిశగా అడుగులు వేసి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ రెండు నెలల్లోనే 25,000 వేల ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందన్నారు.అలాగే రానున్న రోజుల్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను బర్తి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. నిరుద్యోగులకు, విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉండి ప్రజల కోసం 24 గంటలు పనిచేస్తుందని.. ప్రజలు కోరుకున్న ప్రజల తెలంగాణను ప్రజాస్వామిక తెలంగాణను పునర్నిర్మాణంలో కాంగ్రెస్ ఎప్పుడు ముందుంటుందని ఇచ్చిన మాటను నిలబెట్టుకొని తెలంగాణ ప్రజల గుండెల్లో చివరి వరకు నిలిచిపోయేలా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు నునేటి రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల యశ్వంత్, ప్రధాన కార్యదర్శి జంగా మధుకర్, గ్రామశాఖ అధ్యక్షులు పెరుమండ్ల క్రాంతి గౌడ్, కొడగాని అనిల్ రామ ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సి కార్పోరేషన్ పెండింగ్ రుణాలు విడుదల చేయాలి

* కెవిపిఎస్ పట్టణ
* నాయకులు గంగుల వెంకటేష్

మరిపెడ, మార్చి02 (ప్రజా జ్యోతి) 2018 నుండి పెండింగ్ లో ఉన్న ఎస్సి కార్పోరేషన్ రుణాలను కొత్త ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) పట్టణ నాయకులు గంగుల వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వెంకటేష్ విలేకరులతో మాట్లాడుతూఎస్సీ కార్పొరేషన్ 2018- 19 2020 - 21 లబ్ధిదారులకు సబ్సిడీ రుణాలు వెంటనే విడుదల చేయాలన్నారు. గత మూడు సంవత్సరాల నుండి రుణం మంజూరి అయినప్పటికీ సబ్సిడీ నిధులు విడుదల చేయకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు పేరుతో కాలం గడిపిందని, ఓట్లు వేస్తేనే దళిత బంధిస్తామని , దళితులను మోసగించాలని చూసిన ప్రభుత్వానికి దళితులు తగిన గుణపాఠం చెప్పారని వెంకటేష్అన్నారు.లబ్ధిదారులు నిరుద్యోగులు రుణాలు రాక కూలి పనులు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారుల కు రుణాలు అందితే కొంత మెరుగైన జీవితం గడుస్తుందని,గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఈ కొత్త ప్రభుత్వంలోనైన నిధులు సకాలంలోవి డుదల చేసి లబ్ధిదారులను ఆదుకోవలన్నారు.

ఓటర్ల జాబితాపై అఖిలపక్ష పార్టీ ప్రతినిధుల సమావేశం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 2(ప్రజాజ్యోతి): ఓటర్ల జాబితా పై అఖిలపక్ష పార్టీ ప్రతినిధులతో శనివారం అదనపు కలెక్టర్ డేవిడ్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల అందించిన దరఖాస్తులను పరిశీలన చేపడుతున్నామని ముసాయిదా జాబితా రూపకల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.దీనిపై ఏమైనా అభిప్రాయాలు ఉంటే తెలియ చేయవచ్చునన్నారు.ఈ సమావేశంలో మహబూబాబాద్ తాసిల్దార్ భగవాన్ రెడ్డి ఎలక్షన్ తహసిల్దార్ పవన్ కుమార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సురేష్ నాయుడు, భారత జనతా పార్టీ ప్రతినిధి భరత్ బహుజన సమాజ్వాది పార్టీ దార్ల శివరాజు పాల్గొన్నారు.

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దు

* వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి
* శివరాత్రి ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష

వరంగల్,మార్చి 2 (ప్రజా జ్యోతి): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటు చేయాలని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. వరంగల్ కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. బల్దియా పరిధి లో గల ఆలయాల్లో కార్పొరేషన్ ఆధ్వర్యంలో మహా శివరాత్రి సందర్భం గా భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా ఏర్పాటు చేయాలన్నారు.ఈనెల 8న మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా గ్రేటర్ పరిధిలోని 70 కి పైగా ఆలయాల్లో విద్యుద్దీకరణ వంటి ప్రత్యేక ఏర్పాట్లు చేయించనున్నట్లు తెలిపారు.ఆలయాలకు వచ్చే భక్తులకు త్రాగు నీటి సౌకర్యం కల్పించాలన్నారు. అలాగే ఆలయాల ప్రాంగణాలు,పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశం లో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విశ్వకర్మ పథకంపై అవగాహన సదస్సు

జిల్లా కలెక్టర్ వెంకట్రావు

సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 02(ప్రజాజ్యోతి): విశ్వ కర్మ పథకం పై ఈ నెల 4,సోమవారం ఉదయం 10:30 గంటలకు స్థానిక ఆర్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్,కొత్త కలెక్టర్ ఆఫీస్ రోడ్,శ్రీరామ్ నగర్ నందు ప్రధాన మంత్రి విశ్వకర్మ అనే కేంద్ర ప్రభుత్వం యొక్క కొత్త పథకంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఏ కులస్తులైన చేతి వృత్తులు,కుల వృత్తులు చేసుకునే వారు,కుల సంఘాలు ఎక్కువ మంది హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన

మఠంపల్లి మార్చి 02 ప్రజా జ్యోతి

మఠంపల్లి మండలంలోని ఐసిడిఎస్ బక్కమంతుల గూడెం సెక్టర్ పరిధిలోని కొత్త దొనబండతండా గ్రామ అంగన్వాడి సెంటర్లో అంగన్వాడి

టీచర్ సంతోష్ కుమారి ఆధ్వర్యంలో శనివారం అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సంతోష్ కుమారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అన్న ప్రసన్నం,అక్షరాభ్యాసం,శ్రీమంతం లాంటి కార్యక్రమాలను అంగన్వాడి సెంటర్లో చేసుకోవాలని,తండా ప్రజలందరూ ఇలాంటి కార్యక్రమాలకు సహకరించాలని,గర్భిణీ స్త్రీలు బాలింతలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.అలాగే అంగన్వాడి కొత్త భవనంలో టీవీ, కుర్చీలు,అందులోని ఫర్నిచర్లు తండావాసులు దాతగా బహుకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోతు బాల విజయ నాయక్, ఏఎన్ఎం సరిత,ఆశా వర్కర్ లక్ష్మి, ఆయా సక్రి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తాసిల్దార్ కార్యాలయం ఆకస్మిక తనఖి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 02(ప్రజాజ్యోతి): శనివారం మధ్యాహ్నం సూర్యాపేట పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధరణి

స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులు వాటి వివరాలను తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డిని అడుగగా మొత్తం 322 పెండింగ్ ఫైల్స్ ఉన్నవని తాసిల్దార్ కలెక్టర్ కి తెలిపారు.ధరణి దరఖాస్తులన్నీ మార్చి 6 వ తారీకు కల్లా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.పరిష్కరించబడిన ధరణి దరఖాస్తులు వివరాలు అట్టి రైతుకు మెసేజ్ వెళుతుందని కలెక్టర్ తెలిపారు.క్షేత్ర పరిశీలనలో తాసిల్దారులు,అధికారులు అడిగిన ధ్రువపత్రాలను రైతులు చూపించాలని ప్రజలు అధికారులు పూర్తిగా సహకరించాలని కలెక్టర్ కోరారు.

డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మండల కమిటీ ఎన్నిక

తుంగతుర్తి మార్చి 2 (ప్రజా జ్యోతి)

డెమొక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ (%ణజీఖీ%) తుంగతుర్తి మండల కమిటీని రాష్ట్ర కమిటీ సూచనల మేరకు రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి

శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు కొండగడుపుల ఎల్లయ్య ఆధ్వర్యంలో కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా గుండగాని రాము, ప్రధాన కార్యదర్శిగా కొండగడుపుల లక్ష్మణ్,లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యూనియన్ బలోపేతానికి తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన జిల్లా,నియోజకవర్గ, మండల పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు.మండల ఉపాధ్యక్షులుగా తడకమల్ల సురేష్, బొమ్మెరబోయిన శ్రీను,కోశాధికారిగా ఇరుగు సైదులు, గౌరవ సలహాదారులుగా పోలేపాక రామచంద్రు, ఆకారపు ఎల్లయ్య, మజీద్,కార్యవర్గ సభ్యులుగా తడకమల్ల రమేష్, అండెం సైదులు, షేక్ దస్తగిరి, ఉమేష్,క్రాంతి కుమార్, లను ఎన్నుకున్నారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

మునగాల మార్చి 2 (ప్రజా జ్యోతి):

మునగాల మండలం రేపాల గ్రామానికి చెందిన మోత్కూరు వెంకటేశ్వర్లు సుజాత దంపతులకు ముగ్గురు సంతానం. గత కొద్ది కాలంగా వెంకటేశ్వర్లు (60) అనారోగ్యంగా బాధపడుతూ మరణించారు. వెంకటేశ్వర్లు మృతదేహానికి తన పెద్ద కూతురు శ్రీలక్ష్మి తలకొరివి పెట్టారు.

డాక్టరేట్ పట్టా,గోల్డ్ మెడల్ సాధించిన బంటు కృష్ణ

జర్నలిజంలో బంగారు పతకాన్ని సాధించడం అభినందనీయం

టీయూడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో ఘన సన్మానం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 02(ప్రజాజ్యోతి): టీయూడబ్ల్యూజే ఐజేయు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి,ఉత్తమ జర్నలిస్టు అవార్డు గ్రహీత డాక్టర్ బంటు కృష్ణ ఇటీవల పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుంచి జర్నలిజంలో పిహెచ్ డి పూర్తైన సందర్భంగా గవర్నర్ తమిళ సై సౌందర్య రాజన్ చేతుల మీదుగా బంగారు పథకాన్ని అందుకోవడం అభినందనీయమని టి యు డబ్ల్యూ జె ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు అన్నారు.జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో టి యు డబ్ల్యూ జె ఐజేయు, సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ కృష్ణకు పూలే బొకేలు అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా చలసాని శ్రీనివాస రావు మాట్లాడుతూ ఆర్థికంగా ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని పట్టు వదలని విక్రమార్కుడిలా,సీనియర్ జర్నలిస్టు గా మూడు దశాబ్దాలుగా పైగా జర్నలిజం రంగం లో

రాణిస్తూ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పూర్తి చేయడం ఎంతో గర్వకారణమని తెలిపారు.జర్నలిజాన్నే ఒక వృత్తిగా భావిస్తూ,అనేక జాతీయ, అంతర్జాతీయ కథనాలు రాస్తూ సమాజాన్ని జాగృతం చేయడం లో ఎంతో శ్లాఘనీయమని చెప్పారు.ఇటీవల జర్నలిస్టుల సమస్యల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి జర్నలిస్ట్ ల సమస్యల పై ప్రస్తావిస్తూ జర్నలిస్ట్ లకు ఇళ్ల స్థలాల సమస్య కూడా పరిష్కారం అవుతుందని పేర్కొన్న సంగతి గుర్తు చేశారు.తోటి సహచర జర్నలిస్టు లకు బంటు కృష్ణ ఆదర్శప్రాయులని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో టీయూడబ్ల్యు ఐజెయు నాయకులు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, సీనియర్ జర్నలిస్టు మిక్కిలినేని శ్రీనివాసరావు, ఎలక్ట్రాన్ మీడియా జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బత్తుల మల్లికార్జున్,రెబ్బ విజయ్ కుమార్,టిఎస్ జేఏ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి,టి యు డబ్ల్యూ జే ఐజేయు సీనియర్ జర్నలిస్ట్ లు సుంకర బోయిన వెంకటయ్య, కొండా శ్రీనివాసరావు,ఏబియన్ మల్లేష్,కందుల నాగరాజు,ఉయ్యాల నర్సయ్య, గోపన బోయిన రవి,కొండ్లె కృష్ణయ్య,వాసా చంద్ర శేఖర్,అమృ నాయక్,రవి,రమేష్,వేల్పుల ప్రవీణ్,రామచంద్ర రాజు, జహీర్,బాలు, ప్రభాకర్, శంకర్,అనీల్, శంకర్, లక్ష్మణ్, సుమన్, రాము,తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ నుండి స్పీకర్ గా ఎదిగిన దుద్దిల్ల శ్రీపాదరావు

శాసనసభకు వన్నె తెచ్చిన నాయకుడు: జిల్లా కలెక్టర్ వెంకట్రావు

సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 02(ప్రజాజ్యోతి): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దూదిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుకలను కలెక్టర్ కాన్ఫిరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన వేడుకులలో జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ట్రైనీ ఎస్.పి. రాజేష్ మీనా తో జిల్లా కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్గీయ శ్రీపాద రావు న్యాయవాదిగా ప్రజలకు మంచి సేవలు అందించారాని,తన రాజకీయ ప్రస్థానంలో మొదటిగా సర్పంచ్ గా రెండు సార్లు ఎన్నికై తదుపరి మహాదేవాపూర్ సమితి అధ్యక్షుడిగా ఎన్నికైనారని అన్నారు.1984 ఎన్నికలలో మొదటి సారి మంథని నుండి శాసన సభ్యులుగా పోటీ చేసి విజయం సాధించి 3 సార్లు శాసన సభ్యునిగా ఎన్నికైనారు.నాయకత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్న శ్రీపాద రావు ప్రజల మన్ననులు ఎన్నో పొందారని అన్నారు. శాసన సభ స్పీకర్ గా అన్ని పార్టీల మద్దతుతో పదవిని అధిష్టించి ఆ పదవికి ఎంతో వన్నె తెచ్చారాన్ని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడినారు. ఒక ప్రక్క స్పీకర్ గా విధులు నిర్వహిస్తూ తన మంథని నియోజకవర్గ అభివృద్ధిని అన్ని రంగాలలో ముందు ఉంచారని పేర్కొన్నారు.1994 లో ఓటమి పాలు అయినప్పటికీ ప్రజల మధ్యనే ఉంటూ ఎన్నో సేవలు అందించడం అలాగే1999 ఏప్రియల్ 13 న మహాదేవపూర్ మండలం అన్నారం వెళ్లి వచ్చే అటవీ మార్గంలో ఆయన మృత్యువు నక్సల్స్ రూపంలో విగత జీవిని చేసిందని ఈ సంఘటన రాష్ట్రాన్ని కుదిపివేసిందని

కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.అదికారులు మహనీయుని గురించి క్రింది స్థాయి సిబ్బందికి కూడ తేలపాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం లో జెడ్పి సీఈఓ వి వి అప్పారావు,డి ఆర్ డి ఓ పి డి మధుసూదన్ రాజు,డి టి డి ఓ శంకర్,డి ఈ ఓ ఆశోక్,జియం ఇండస్ట్రిస్ సితారాం,డియస్ఓ మోహన్ బాబు,టీఎన్జీవో జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్,జిల్లా అధికారులు,వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దుద్దిల్ల శ్రీపాదరావు చేసిన సేవలు మరువలేనివి

రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నల్లగొండ మార్చి 02(ప్రజాజ్యోతి): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ కీర్తిశేషులు దుద్దిల్ల శ్రీపాదరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసన సభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకొని శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన శ్రీపాద రావు జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై డి.శ్రీ పాదరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వర్గీయ శ్రీపాదరావు చేసిన సేవలు మరువలేను అని అన్నారు. సర్పంచ్ స్థాయి నుండి అంచలంచెలుగా ఎదిగి రాష్ట్ర శాసన సభ స్పీకర్ స్థానాన్ని నిర్వహించిన గొప్ప వ్యక్తి శ్రీపాద రావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్

రాజ్ కుమార్, డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ కార్యాలయా ఏవో మోతిలాల్, ఇతర అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీపాద రావు కు ఘనంగా నివాళులర్పించరు.

ఏగ్రామంలోనైనా భగీరథ నీళ్లు వస్తున్నాయా...? గ్రిడ్ అధికారులపై ఆగ్రహించిన ఎమ్మెల్యే

గ్రామాల్లో సమస్యలపై కార్యదర్శులు భాధ్యత గా ఉండాలి...పరిష్కరించాలి

మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, మార్చి 02, (ప్రజా జ్యోతి): కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని ఖర్చుపెట్టి అమలు చేస్తున్న మిషన్ భగీరథ పథకం ద్వారా ఏ గ్రామానికి అయినా సక్రమంగా నీళ్లు అందిస్తున్నారా అంటూ... మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్) మిషన్ భగీరథ గ్రిడ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం మిర్యాలగూడ

ఎంపీపీ నూకల సరళ హనుమంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా మొదటిసారి హాజరైన ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ వేసవికాలంలో ఏ గ్రామంలో కూడా తాగునీటి సమస్య రాకుండా చూడవలసిన బాధ్యత ఆర్ డబ్ల్యూ ఎస్,ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శులు పైనే ఉందన్నారు. ప్రతి గ్రామంలో తాగునీరు,డ్రైనేజీ, విద్యుత్ సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గ్రామ కార్యదర్శులకు మండల వారీగా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి ఏ సమస్య ఉన్న అందులో తెలియజేస్తే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కరించేందుకు తాను కృషి చేస్తానన్నారు. కార్యదర్శులు గ్రామాల్లో ఎలాంటి సమస్య ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు.ఎంపీడీవోలు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి పది గంటల వరకు మానిటరింగ్ చేయాలని గ్రామల వారిగా ఏదైనా సమస్య ఉంటే తనకు తెలియజేయాలని ఎమ్మెల్యే కోరారు. గ్రామ కార్యదర్శులు ప్రతిరోజు గ్రామంలో ప్రజలందరికి అందుబాటులో ఉండాలన్నారు. అందరూ సమన్వయంతో పని చేయాలని మూడు నెలలపాటు గ్రామ అభివృద్ధి కోసం,తాగునీటి ఇబ్బంది కలగకుండా చూడాలని, ప్రస్తుతానికి సర్పంచులు లేకపోవడం వలన విధిగా అధికారులే బాధ్యతగా పనిచేయాలని, వేదుకుంటూనే సున్నితంగా హెచ్చరించారు ఎమ్మెల్యే బి ఎల్ ఆర్.మిషన్ భగీరథ నీళ్ల సరఫరాపై ఏఈలు వెంకటరెడ్డి, జయంత్ రెడ్డిలను ప్రశ్నించగా గ్రామాలలో సరఫరా జరుగుతుందని పేర్కొనడంతో ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ మిర్యాలగూడ మండలంలోని 46

గ్రామపంచాయతీలలో ఏ గ్రామంలో కూడా భగీరథ నీళ్లు ప్రజలకు అందడం లేదని,ఈ విషయంపై గ్రామ కార్యదర్శులతో నీళ్లు అందుతున్నట్లు సంతకాలు తీసుకుంటున్నారని, బిల్లులు చేసుకుంటున్నారని ఆగ్రహించారు.ఇకనుంచి గ్రామ కార్యదర్శులు మిషన్ భగీరథ నీళ్లు అందక పోతే ఎట్టి పరిస్థితిలో గ్రిడ్ అధికారుల రికార్డు లలో సంతకాలు పెట్టరాదని ఆదేశించారు.నీళ్లు అందుతున్నట్లు సంతకాలు పెట్టడం వల్ల ఏ ఈలు ఉన్నత అధికారులకు అందజేసి గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్య ఉన్నత అధికారుల దృష్టికి రాకుండా చేస్తున్నారని మండిపడ్డారు. మిషన్ భగీరథ నీళ్లు మిర్యాలగూడ మండలంలో ఏ గ్రామానికి సక్రమంగా వస్తున్నాయో ఒక ఊరు పేరు చెప్పండి అంటూ ఎమ్మెల్యే ప్రశ్నించగా ఏఈలు నీళ్లు నమిలారు.ఇకనుంచైనా గ్రామాలలో తాగునీటి మ అందించే విషయంలో అలసత్వం వీడాలని హెచ్చరించారు.ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు మౌనిక,ఉమ లు ప్రతిరోజు గ్రామాలలో తాగునీటి సమస్య రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మానిటరింగ్ చేయాలని సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని ఏ సమస్య వచ్చినా అది ఉన్నత అధికారుల దృష్టికి, తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శేషగిరి శర్మ, తహసిల్దార్ హరిబాబు,వైస్ ఎంపిపి అమరావతి సైదులు, మండల పరిషత్ కార్యాలయ సూపరింటిండెంట్ కరుణాకర్ రావు, మండల విద్యాధికారి మాలోతు బాలాజీ నాయక్ పంచాయతీరాజ్ ఏ ఇ చిల్లంచర్ల ఆదినారాయణ, మిర్యాలగూడ అడవిదేవులపల్లి మండల గ్రామ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి: డాక్టర్ లక్ష్మీ ప్రసన్న

నడిగూడెం, మార్చి 2, ప్రజా జ్యోతి: పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా వివిధ గ్రామాలలో పోలియో చుక్కలు వేసుకోవాల్సిన ఆవశ్యకత గురించి చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీప్రసన్న

తెలియజేశారు. రేపు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్నట్లు ఇట్టి సౌకర్యాన్ని చిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నడిగూడెం లో పల్లె దవాఖానా వైద్యులు హరినాథ్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో పై ర్యాలీ నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

మునగాల మార్చి 2 (ప్రజా జ్యోతి):- మోతె మండల పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన, గాయపడిన కూలీల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. రవి,

పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం మునగాల మండలానికి చెందిన కూలీలు బతుకుతెరువు కోసం మిరపకాయ కూలీకి వెళ్తున్న క్రమంలో బస్సు ఆటో ఢీకొని రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. కొంతమంది కూలీలు గాయాల పాలయ్యారు. మృతి చెందిన కుటుంబాలకు 20 లక్షలు ఎక్స్గ్రేషియ చెల్లించాలని, గాయాల పాలైన వారికి మెరుగైన వైద్యం అందించి, పది లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రమాద సూచికలు ఏర్పాటుచేసి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ఆర్అండ్ బి అధికారులను కోరారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పరిమితికి మించి కూలీలను ఎక్కించకుండా అతివేగం పట్ల ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించాలని పోలీసు వారిని కోరారు.

ఒకేసారి ఉద్యోగులుగా ఎంపికైన భార్యాభర్తలు

నటిగూడెం, మార్చి2, ప్రజా జ్యోతి: ఇటీవల ప్రకటించిన గురుకుల పాఠశాల ఉపాధ్యాయ పోస్టుల్లో మండలంలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన భార్య భర్తలం ఒకేసారి ఉ



ద్యోగాలు పొందామని కందిమల్ల రవి తేజస్విలు తెలిపారు. శనివారం పాత్రికేయులతో మాట్లాడుతూ ఇంతకాలం నిరుద్యోగులు గా ఉండి ఒకేసారి ఉద్యోగాలు పొందటం ఎంతో ఆనందంగా ఉందన్నారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో ఇటీవల వరుసగా వెలువడుతున్న పలు ఉద్యోగ ఫలితాల్లో గురుకుల ఉపాధ్యాయ పరీక్ష ఫలితాల్లో జూనియర్ లెక్చరర్స్, పిజిటి, టీజీటీ లుగా నాలుగు ఉద్యోగాలు సాధించామన్నారు. పీజీ, బీఈడీ, లను ఉస్మానియా విశ్వవిద్యాలయం లో పూర్తి చేసామన్నారు.

ప్రతిభకు పేదరికం అడ్డు కాదని పట్టుదలతో కృషి చేస్తే ఏదైనా సాధించవచ్చు అన్నారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వ ఏర్పడ్డాక ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

భాయ్ సాబ్‌కు లోక్ సభ ఎలక్షన్లో నో ఛాన్స్

– నిజామాబాద్ నుంచి అరవింద్ కన్ఫామ్
– జహీరాబాద్ నుంచి బీబీ పటేల్‌కు అవకాశం
– ఎండల లక్ష్మీ నారాయణకు దారులు ముగిసిపోయినట్లే

బాన్సువాడ: ప్రజా జ్యోతి: మార్చి 2 బీజేపీ సీనియర్ లీడర్ యెండల లక్ష్మీనారాయణకు వరుసగా వేదు అనుభవాలే ఎదురవుతున్నాయి. నిజామాబాద్ ఎంపీగా పోటీ చేయాలని ఎన్నో ఆశలు పెట్టుకున్నాడు. అంతకు ముందు ఎమ్మెల్యేగా నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్ నుంచీ తనకు అవకాశం ఇస్తే ఈసారి గెలుస్తానేమోనని ఆశపడ్డాడు. కానీ ఎంపీ ధర్మపురి అర్వింద్ వెంటాడాడు. పార్టీలో ఇద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే విధంగా వైరం ఉంది. తన తండ్రి డీ శ్రీనివాస్ అప్పుడు బాజిరెడ్డి గోవర్ధన్ ను బాన్సువాడ వంపి తన శత్రుశేషం లేకుండా చేసుకున్నాడు . కొడుకు ధర్మపురి అరవింద్ కూడా అదే ఫార్ములాను పాటించాడు. యెండల లక్ష్మీనారాయణను బాన్సువాడ పంపి తనకు కావాల్సిన వారికే నిజామాబాద్ సీట్లు కేటాయించేలా చక్రం తిప్పాడు.పార్లమెంటు పరిధిలో టికెట్లు ఇప్పించుకున్నారు. బాన్సువాడలో ఎలాగూ గెలవలేనని యెండల లక్ష్మీనారాయణ కు తెలుసు. కానీ ఆయన దృష్టంతా నిజామాబాద్ పార్లమెంటు మీద ఉంది. దీని కోసం చివరి వరకూ ప్రయత్నం చేశాడు. కానీ అంతా ఊహించినట్టే మళ్లీ ఇక్కడ నుంచి అరవింద్ కె అవకాశం ఇచ్చింది బిజెపి అధిష్టానం. ఇక లాభం లేదని బహీరాబాద్ నుంచి కూడా ప్రయత్నం చేశాడు. కానీ అక్కడ సిట్టింగ్ ఎంపీ బీబీ పాటిల్ కు టికెట్ ఇప్పించి బిజెపి అధిష్టానం. యెండలకు ఇక్కడి నుంచి కూడా టికెట్ రాకుండా అడ్డుకున్నది ఎంపీ అర్వింద్‌నేనని ప్రచారం జోరుగా జరుగుతోంది. పార్టీని అంటిపెట్టుకుని ఎన్నో ఏళ్లుగా సేవలందిస్తున్న యెండల లక్ష్మీనారాయణకు ధర్మపురి ఆర్వింద్ ఎంట్రీ తరువాత గడ్డుకాలమే వచ్చింది. తాజాగా అయనకు అవకాశాలు రాకపోవడమే దీనికి విదర్శంగా తెలుస్తుంది. రాజకీయంగా యెండలను భూస్థాపితం చేయాలనుకున్న అరవింద్ పాచికలు పారినట్లే అని బిజెపి క్యాడర్ భావిస్తుంది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత కేంద్రంలో బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే ఎండల లక్ష్మి నారాయణ కు ఎలాంటి ప్రాధాన్యత ఇస్తుందో వేచి చూడాలి.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన టెక్నికల్ అసిస్టెంట్

నిజాంసాగర్ మార్చి 2 ప్రజా జ్యోతి కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్ రావు పల్లి గ్రామంలో శనివారం ఉపాధి హామీ పనులను పరిశీలించిన టెక్నికల్ అసిస్టెంట్ ప్రభాకర్. గ్రామ శివారులోని కాకర చెట్టు కుంటలో చేపట్టిన ఉపాధి హామీ పనులలో భాగంగా ఊట కుంటల కోసం మట్టిని తవ్వి కుంట కట్టను బలోపేతంతో పాటు ఊట గుంటల పనులు చేపట్టారు. కూలీల హజరును పరిశీలించి తవ్వకాల కొలతలను తీసుకున్నారు. కూలీల డబ్బులను పెంచుతామని అన్నారు. కూలీలు కొలతల ప్రకారం పని చెయ్యాలని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్ అంజయ్య, సుబ్బారి రాజు, ఉపాధి హామీ కూలీలు తదితరులు ఉన్నారు.

విద్యార్థి దశలో పదవ తరగతి కీలకం

– రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ నాగరాజ్ గౌడ్

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 2. బీబీపేట్ మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 45 మంది విద్యార్థినులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా వైస్ చైర్మన్ అంకన్నగారి నాగరాజ్ గౌడ్ స్థానిక ఎస్ఐ ప్రభాకర్ తో కలిసి పరీక్ష అట్టలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా విద్యార్థినులను ఉద్దేశించి జిల్లా వైస్ చైర్మన్ నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ఇష్టపడి చదివి పరీక్షలు రాస్తే ఉజ్వల భవిష్యత్తు వుంటుందన్నారు భయం వీడనాడి తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని అనుకున్న లక్ష్యాన్ని చేరాలంటే సాధన అవసరమన్నారు విద్యార్థి దశలో పదవ తరగతి పరీక్షలు మొదటి మెట్టని ఓక మలుపు లాంటిదని శ్రద్ధగా చదివి పరీక్షలు బాగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు ఎస్ఐ ప్రభాకర్ మాట్లాడుతూ నేను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ఈ స్థాయికి వచ్చానని పరీక్షలు బాగా రాసి ఉత్తమ పలితాలు సాధిస్తే అటు విద్య నేర్పిన ఉపాధ్యాయులకు, జన్మనిచ్చిన తలిదండ్రులకు మంచి పేరు తెచ్చిన వారవుతారని సూచించారు రెడ్ క్రాస్ మండల చైర్మన్ దాత బాశెట్టి నాగేశ్వర్ సహకారంతో వీటిని అందజేసినట్లు తెలిపారు ప్రిన్సిపాల్ మంగ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మా విద్యార్థినులకు పరీక్షా అట్టలు అందించినందుకు పాఠశాల తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మంగ, మండల చైర్మన్ బాశెట్టి నాగేశ్వర్, వైస్ చైర్మన్ స్వామీ , మండల ఎంసీ మెంబర్లు వెంకట్ రెడ్డి, బాలరాజు,నాగరాజు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి నుండి మాచారెడ్డి చౌరస్తా వరకు బైక్ ర్యాలీ

– గ్రామ గ్రామాన స్వాగతం పలికిన బీజేపీ శ్రేణులు
– జహీరాబాద్ పార్లమెంట్ బీజేపీ ఖాతాలో పడటం ఖాయం
– గల్లీలో ఎవరు ఉన్నా డిల్లీలో బీజేపీ ప్రభుత్వం ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు
– జూన్ మొదటి వారంలో నరేంద్ర మోది మూడవ సారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేస్తారు
– కామారెడ్డి శాసన సభ్యుడు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

కామారెడ్డి జిల్లా మాచారెడ్డి ప్రజాజ్యోతి మార్చి 2. కేంద్రంలో మరో సారి ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రధాని కావాలనే లక్ష్యంతో ప్రారంభించిన విజయ సంకల్ప యాత్ర నేడు కామారెడ్డి జిల్లా కేంద్రం నుండి బయల్దేరి ఉగ్రవాయి, ఆరెపల్లి, భవాని పేట, పల్వంచ, పల్వంచ మర్రి, లక్ష్మి రావుల పల్లి, చుక్కాపూర్, మాచారెడ్డి ల మీదుగా చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ శ్రేణులు కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి కి గ్రామ గ్రామాన స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ జహీరాబాద్ పార్లమెంట్ బీజేపీ ఖాతాలో పడటం ఖాయం అని అందుకు నియోజకవర్గం లోని పార్టీ కార్యకర్తలు అందరూ కష్ట పడటానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. గల్లీలో ఎవరు ఉన్నా డిల్లీ లో బీజేపీ ప్రభుత్వం ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారనీ అన్నారు. జూన్ మొదటి వారంలో నరేంద్ర మోది ప్రధానిగా మూడవ సారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేస్తారనీ అన్నారు.

పోలీస్ స్టేషన్లో పరీక్ష పత్రాలు భద్రత

రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 02 : రాబోయే పదవ తరగతి పరీక్ష పత్రాలును పోలీస్ స్టేషన్లో భద్రపరిచినట్లు మండల విద్యాశాఖ అధికారి గణేష్ రావు తెలిపారు. శనివారం రెంజల్ పోలీస్ స్టేషన్లో రాష్ట్ర జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు పదవ తరగతి పరీక్షల పత్రాలను మండలానికి రావడంతో వాటిని పోలీస్ స్టేషన్లో భద్రపరిచినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రేఖ, పి ఆర్ టి మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, ఉపాధ్యాయులు ఆనంద్ తదితరులు ఉన్నారు.

ఒడ్డేపల్లి యువకుడు టీజీటీ ఫలితాల్లో ఎంపిక

నిజాంసాగర్ మార్చి 2 ప్రజా జ్యోతి కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన యువకుడు అంబాగౌడ్ టీ జి టీ ఫలితాల్లో ఎంపికయ్యాడు. గురుకుల పాఠశాల్లో హింది పండితుడుగా సాధించడం పట్ల కుటుంబీకులు హర్షం వ్యక్తం చేశారు. పలువురు అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ... పట్టుదల ఉంటే ఏదైనా సాధించగలం అని అన్నారు. కష్ట పడి చదువనని చదివిన దానికి పలితం లభించింది అన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

– డాక్టర్ సురేష్

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మార్చ్02 0నుండి 5 సం ల లోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించి పోలియోను నిర్మూలించాలని వైద్యాధికారి డాక్టర్ సురేష్ అన్నారు.రామారెడ్డి మండల కేంద్రము పరిధిలో 18పోలియో బూత్ లు, ఒక్కటి ట్రాన్సిట్ బూత్,ఒక్కటి మొబైల్ టీమ్ , 72 మంది టీమ్ మెంబెర్స్, 8 హై రిస్క్ ఏరియాలు ఉన్నవి వీటిని ప్రజలు ఉపయోగించు కోవాలి. సెంటర్ పరిధిలో టోటల్ పాపులేషన్ 27200 మందిలో 0 నుండి 5 సం, లోపు పిల్లలు 2537 మంది మండల పరిధిలో గల పిల్లలకు అందరికి తప్పకుండా పోలియో చుక్కలు వేయించి పోలియో నిర్మూలిద్దం అని వైద్యాధికారి డాక్టర్ సురేష్ తెలిపారు.

ఇంటి పన్నులు 100 శాతం వసూలు చేయాలి

– ఎంపీఓ శ్రీనివాస్

నాగిరెడ్డిపేట మార్చి 02 (ప్రజా జ్యోతి) మండలంలోని అచ్చాయిపల్లి గ్రామ పంచాయతీ రికార్డులను శనివారం ఎంపీఓ శ్రీనివాస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మంచినీటి కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు గ్రామంలో ఇంటి పన్ను 100 శాతం వసూలు చేయాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకోవచ్చే విధంగా చూడాలి

– జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 2. యాసంగిలో ఏర్పాటు చేసే దాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుపై పౌరసరపరా, వ్యవసాయ, మార్కెటింగ్, ఐకెపి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో 347 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సహకార సంఘాల ఆధ్వర్యంలో 325, ఐకెపి ఆధ్వర్యంలో 22 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడానికి సంబంధిత శాఖల అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. యాసంగిలో వచ్చే వరి పంట దిగుబడిని అంచనా వేయాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా మార్కెటింగ్ అధికారి రమ్య, అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారి నిత్యానంద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రికార్డులను తనిఖీ చేసిన డీఎల్పీఓ

రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్02 : పంచాయతీ పరిధిలోని సంబంధించిన వివరాల రికార్డులను పూర్తిస్థాయిలో నమోదు చేయాలని డి.ఎల్.పి.ఓ సాయిబాబా సూచించారు. శనివారం రెంజల్ మండలంలోని అంబేద్కర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీకి సంబంధించిన వివరాలను రికార్డులలో పూర్తిస్థాయిలో నమోదు చేయాలన్నారు. గ్రామంలోని ఇంటి పనులను పూర్తిస్థాయిలో వసూలు చేయాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఆయన వెంట మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శి సునీల్, తదితరులు ఉన్నారు.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

– సర్వ సభ్య సమావేశానికి పలు శాఖల అధికారులు గైర్హాజరు
– దర్శనమిస్తున్న ఖాళీ కుర్చీలు

రుద్రూర్, మార్చ్ 2 (ప్రజా జ్యోతి) : రుద్రూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ అక్కపల్లి సుజాత నాగేందర్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం సాధాసిదగా సాగింది. ముందుగా మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సర్వ సభ్య సమావేశానికి పలు శాఖల అధికారులు రాకపోడంతో ఖాళీ కూర్చిలు దర్శనమిచ్చాయి. ఈ సందర్భంగా ఎంపిపి అక్కపల్లి సుజాత నాగేందర్ మాట్లాడుతూ.. పలు అంశాలపై అధికారులకు వివరించారు. అనంతరం తహసీల్దార్ వెంకటేష్ మాట్లాడుతూ.. ధరణిలో భూ సమస్యలపై వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నారోజీ గంగారాం, ఎంపిడిఓ సురేష్ బాబు, ఎంఈఓ శాంతకుమారి, ఎంపిఓ సాయిలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఎగ్జామ్ సెంటర్‌ను పరిశీలించిన కమీషనర్

భీమ్ గల్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 2 భీంగల్ మండల కేంద్రం లోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీ, కె. టీ. ఎస్ ఇంటర్ సెంటర్లను స్థానిక మున్సిపల్ కమీషనర్ వై. రామకృష్ణ శనివారం పరిశీలించారు.సెంటర్లలో మౌలిక సదుపాయాలు, పరీక్షల నిర్వహణను పరిశీంచారు. అనంతరం అర్బన్ పార్క్ లో కలియ తిరిగి పార్క్ లోని చెట్లను కాపాడాలని, పూల మొక్కలను పెట్టాలని, పార్క్ అంతా శుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన సిబ్బంది శ్రీధర్, ఓంకార్ లు ఉన్నారు.

అర్హులకు అందరికీ గృహ జ్యోతి పథకం ద్వారా లబ్ధి చెందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

– గృహ జ్యోతి పథకము అమలుకు రేషన్ కార్డు నిబంధన వల్ల కొంత మంది అర్హులకు అన్యాయం
– 200 యూనిట్ల నిబంధన వల్ల కొన్ని ఇబ్బందులు
– కామారెడ్డి శాసన సభ్యుడు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 2. కామారెడ్డి జిల్లా కేంద్రంలో 42 వ వార్డు పరిధిలో గృహ జ్యోతి పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో మాట ఇచ్చిన ప్రకారం 6 గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గృహ జ్యోతి పథకాన్ని ప్రారంభించడం అనందదాకం అని అన్నారు. అర్హులకు అందరికీ గృహ జ్యోతి పథకం ద్వారా లబ్ధి చెందేలా అధికారులు చర్యలు తీసుకోవాలనీ సూచించారు. గృహ జ్యోతి పథకము అమలుకు రేషన్ కార్డు నిబంధన వల్ల కొంత మంది అర్హులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. 200 యూనిట్ల నిబంధన వల్ల కొన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఈ సమస్య పరిష్కరిస్తే అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు.

కేంద్రంలో ఈ సారి ఎన్డిఏ కూటమికి 400 ఎంపీ సీట్లు ఖాయం

– తెలంగాణలో కూడా అత్యధిక స్థానాల్లో బీజేపీ గెలుస్తుంది
– దేశ ప్రజలందరూ బీజేపీ నరేంద్ర మోది పాలన కోరుకుంటున్నారు
– తెలంగాణలో ప్రభుత్వము మారింది కానీ తీరు మారలేదు
– గత బిఆర్ఎస్ ప్రభుత్వం లాగే ప్రస్తుత కాంగ్రెస్ ప్రబుత్వం వ్యవహరిస్తుంది
– కామారెడ్డి శాసన సభ్యుడు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 2. విజయ సంకల్ప యాత్ర కామారెడ్డి చేరిన సందర్భంగా బీజేపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రంలో ఈ సారి ఎన్డీఏ కూటమికి 400 ఎంపీ సీట్లు ఖాయం అని జోస్యం చెప్పారు. తెలంగాణలో కూడా అత్యధిక స్థానాల్లో బీజేపీ గెలుస్తుందనీ అన్నారు. దేశ ప్రజలందరూ బీజేపీ నరేంద్ర మోది పాలన కోరుకుంటున్నారనీ బీజేపీ 370 స్థానాల్లో విజయం సాధిస్తుందని అన్నారు. తెలంగాణలో ప్రభుత్వము మారింది కానీ తీరు మారలేదనీ, గత బిఆర్ఎస్ ప్రభుత్వం లాగే ప్రస్తుత కాంగ్రెస్ ప్రబుత్వం వ్యవహరిస్తుందనీ అన్నారు.

పురుషులకు వృద్ధులకు తలనొప్పిగా మారిన ఉచిత మహిళ ప్రయాణికులు

జహీరాబాద్, మార్చ్ 02(ప్రజా జ్యోతి న్యూస్) నియోజకవర్గ కేంద్రమైన శనివారం జహీరాబాద్ హైదరాబాద్ సంగారెడ్డి, పటాన్ చెరు ఆర్టీసీ బస్సులో నగదు డబ్బు టికెట్తో ప్రయాణిస్తున్న పురుషులు వృద్ధులకు ఉచిత ప్రయాణం చేస్తున్న మహిళ లతో తలనొప్పిగా మారిందని నగదు డబ్బుతో టికెట్ కొనుక్కొని ప్రయాణిస్తున్న ప్రయాణికులతో విమర్శలు వస్తున్నాయి. హైదరాబాద్ నుండి వందల కిలోమీటర్ దూరం ఉద్యోగస్తులు వారు విధులు నిర్వ హిస్తున్న వారు బస్సు ఎక్కిన నుండి దిగేయంత వరకు వారికి సీటు దొరకడం లేదని నిలబడే డ్యూటీకి వస్తున్నారని కొంత మంది ప్రయాణికులు ఉద్యోగస్తులు ఈ ఉచిత ప్రయాణం చాలా ఇబ్బందిగా మారిందని ఉద్యోగస్తులు నోట విని పిస్తున్నాయి. దీన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉచిత మహిళ ప్రయాణికులకు కొంత సీటు కేటాయించి మిగతా వారికి నగదు టికెట్ కొని ప్రయాణిస్తే ప్రయాణికులకు ప్రత్యేక సీట్లు కేటాయించాలని అక్కడ డిపో మేనేజర్కు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రధాని బహిరంగ సభను విజయ వంతం చేయాలి

ఝరాసంగం, మార్చ్ 02(ప్రజా జ్యోతి న్యూస్) మండల అధ్యక్షులు బంటు విశ్వనాథ్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమా వేశానికి ముఖ్య అతిథిగా కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రధాని నరేంద్ర మోడీ 05 మార్చ్ నా సంగారెడ్డిలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో చిప్పే బస్వారాజ్, గోపాల్ గౌడ్, పడమటి శ్రీనివాస్, రవికుమార్ కులకర్ణి, అశోక్, రమేష్, నర్సింలు, సంతోష్ యాదవ్,ధనరాజ్ రాథోడ్, రమేష్, నాయకుని కార్తీక్, రమేష్, వినోద్, నర్సిములు తదితరులుపాల్గొన్నారు.

కేవీపీయస్ జిల్లా ఆఫీస్ బేరర్స్ లొ జిల్లా సహాయ కార్యదర్శిగా కంగ్టి దాస్ ఎన్నిక

కంగ్టి , మార్చి 2(ప్రజాజ్యోతి): శనివారం సంగారెడ్డిలో కేవీపీఎస్ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో నారాయణాఖేడ్ నియోజకవర్గం నుండి కేవీపీఎస్ జిల్లా ఆఫీస్ బేరర్స్ లొ జిల్లా సహాయ కార్యదర్శిగా కంగ్టికి చెందిన దాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ సభ్యులతో కలిసి కేవీపీఎస్ సామజిక ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి కృషిచే స్తానని అన్నారు. ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ చట్టం, రాజ్జంగ పరిరక్షణ కోసం ఉద్యమిస్తానని దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిస్కారం పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

విద్యార్థులే ఉపద్యాయులైనవేళ

మనూర్ , మర్చి 2(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా మానూర్ మండలంలోని షెలగిర ప్రాథమిక పాటశాలలో శనివారం విద్యార్థులు స్వయం పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాద్యాయులుగా భాద్యతలు చేపట్టారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు యం డి సలీం మాట్లాడుతూ... విద్యార్థులు చదువును ఇష్టంతో చదవాలన్నారు. స్వయం కృషితో చదివి భవిషత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు.తల్లి దండ్రుల ఆశయాలు నెరవేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు పుష్పబాయి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తడి చెత్త-పొడి చెత్త బుట్టలు పంపిణి

హుస్నాబాద్, మార్చి 02 (ప్రజా జ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టి నటువంటి తడి చెత్త, పొడి చెత్త బుట్టల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణ కౌన్సిలర్ వల్లపు రాజు ఆధ్వర్యంలో చెత్త బుట్టలు పంపిణీ చేశారు. అనంతరం కౌన్సిలర్ వల్లపు రాజు మాట్లాడుతూ పరిశుభ్రత కొరకు ప్రతి ఇంటి యజమానులు ఇచ్చినటువంటి రెండు బుట్టలను ఒకటి తడి చెత్త, ఒకటి పొడి చెత్త గా వాడుకోవాలని తెలిపారు. అలాగే పరిశుభ్రతతో అనారోగ్యానికి గురికాకుండా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ భవాని, ఆర్పి రజిత, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెరుమాండ్ల నర్సా గౌడ్, బొప్పిశెట్టి ప్రసాద్. తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు చేయించడం అభినందనీయం

ఎస్ ఐ చంద్రమోహన్

జగదేవపూర్, ఫిబ్రవరి 2(ప్రజాజ్యోతి): జగదేవపూర్ మండల కేంద్రంలో గల అక్షర పాఠశాలలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గజ్వేల్ ఒమెగా కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో అక్షర పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యాతిథిగా జగదేవపూర్ ఎస్ ఐ చంద్రమోహన్ ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాన్ని గొప్ప విషయమని అన్నారు. విద్యార్థుల కు మాత్రమే కాకుండా తల్లిదండ్రులకు కూడా వైద్య సేవలు అందించడం మంచి ఆలోచన విధానం అని కొనియాడారు. విద్యార్థులు కంటి వైద్య నిపుణులు అందించిన సూచనలను సలహాలను పాటించాలని తెలిపారు. నేత్రాలు బాగా పని చేస్తేనే వ్యక్తి జీవితాన్ని చక్కదిద్దుకోవడం జరుగుతుంది అన్నారు. విద్యార్థుల కంటి సమస్యలను చిన్నతనంలోనే గుర్తించి తగిన వైద్యం అందిస్తేనే భవిష్యత్తు లో కంటి సమస్యలను దూరం చేసినవారు అవుతారని తెలిపారు.యాజమాన్యం చక్కటి కార్యక్రమం చేపట్టడం జరిగింది అని అభినందించారు. మెగా ఆసుపత్రి గజ్వేల్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని టి.వి ని దూరం నుంచి మాత్రమే కొద్దీ సమయం మాత్రమే చూడాలని తెలిపారు. కంటిని జాగ్రత్త కాపాడుకోవాలని తెలిపారు. మనిషి జ్ఞానేంద్రియాల్లో కండ్లు చాలా ముఖ్యమైన అవయవం అని అతి జాగ్రత్తగా చూడాలని తెలిపారు.కళ్ళు లేకుండా ప్రపంచ అందాలను చూడలేమని అన్నారు.సుమారు 400 మందికి కంటి పరీక్షలు చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు తల్లిదండ్రులకు కూడా పరీక్షలు నిర్వహించడం జరిగింది. మెగా ఆసుపత్రి గజ్వేల్ బృందానికి పాఠశాల యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాన్డెంట్ రామస్వామి, ప్రిన్సిపాల్ సంతోషి జ్యోతి రెడ్డి ,వైస్ ప్రిన్సిపాల్ సుదర్శన్ పాఠశాల సిబ్బంది రేణుక,మెగా ఆసుపత్రి సిబ్బంది శ్రవణ్ కుమార్, సాయికృష్ణ, సురేష్, నిర్మల, మంగ ఉపాధ్యాయ. బృందం తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ చేతుల మీదుగా బంగారు పతకం అందుకున్న డాక్టర్ కత్తి మల్లయ్య

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : సిద్దిపేటకు చెందిన డాక్టర్ కత్తి మల్లయ్య జాతీయ గిరిజన తెగపై పరిశోధక గ్రంథం కు పీహెచ్డీ తో పాటు గోల్డ్ మెడల్ వచ్చింది. ఫిబ్రవరి 28న రవీంద్రభారతి లో పొట్టి శ్రీరాములు తెలుగు యునివర్సిటి 16వ స్మాత కోత్సవం పి హెచ్ డి డాక్టరేటు పట్టా సర్టిఫికేట్స్ ను రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళం సై సౌందర్ రాజన్, విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య తంగెడ కిషన్ రావు, రిజిస్ట్రార్ త్రి బట్టు రమేష్ ల అద్వర్యంలో డాక్టర్ కత్తి మల్లయ్యను ఘనంగా సన్మానించారు. జాతీయ గిరిజన తెగలలో భిన్నంగా జీవనం కొనసాగిస్తున్న నక్కల తెగ ఆర్థిక సామాజిక, సాంస్కృతిక జీవన విధానం పై సుమారు 12 సంవత్సరాలుగా దీర్ఘకాలికంగా నక్కల తేగ పై అద్యాయనం చేయడం జరిగింది. నక్కల గిరిజన తెగ వివిధ రంగాల పూర్తిగా మిగితా గిరిజన తెగల కంటే అభివృద్దిలో వెనుకబడి ఉన్నారని కత్తి మల్లయ్య ఉత్తమ పరిశోధక గ్రంథం తేలియజేసింది. గిరిజన తెగల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వివిధ సంక్షేమ పథకాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉందని ఆయన గ్రంథం తెలిపింది. ఇందుకు గాను గోల్డ్ మెడల్ అందజేసి ఘనంగా సత్కరించారు. వివిధ రంగాలలో జాతీయ ఉత్తమ పరిశోధన గ్రంథంగా పేర్కొంటూ గిరిజన తెగలపై పరిశోధనచేసిన హైమండ్ డార్ప్ వలే అన్ని గిరిజనుల తెగలమధ్య వ్యత్యాసాలను తెలిపిన రెండవ హైమండ్ డార్ప్ గా అభివర్ణిస్తూ గవర్నర్ డాక్టర్ తమిళ్ సై, ఆచార్య కిషన్ రావు లు ప్రశంసించారు.

దీంతో పాటు మార్చి 1 న తెలుగు విశ్వవిద్యాయం జానపద గిరిజన వరంగల్ గిరిజన విజ్ఞాన పీఠం తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో నుండి పీహెచ్ డి పట్టాతో పాటు గోల్డ్ మెడల్ సాధించిన డాక్టర్ కత్తి మల్లయ్యను పరిశోధకులను పీఠాధిపతి ఆచార్య భుక్యా బాబురావు ఘనంగా సన్మానించారు. పీహెచ్ డీ పట్టాతోపాటు బంగారు పతకం సాధించిన కత్తి మల్లయ్యతో పాటు గంప సతీష్, ఎం పిల్, లో కుంజా వరలక్ష్మి వీరితోపాటు పీహెచ్డీ పట్టా తీసుకున్న వైజయంతుల శ్రీరాములు, ఎం ఫీల్. పట్టా తీసుకున్న ఈసం గౌరయ్య, పడకండి మహేష్, బానోత్ కవిత లను జానపద గిరిజన విజ్ఞాన పీఠం పీఠాధిపతి ఆచార్య భూక్యా బాబురావు ఘనంగా సన్మానించారు. పీఠంలోని పరిశోధక విద్యార్థులు నక్కల, కోయ, పట్టెడ తెగ, మల్లన్న జాతరలు, వేదోక్త బ్రాహ్మణుల జీవిత చక్రంబరాలు వంటి అంశాలపై పరిశోధనలు చేశారని, వారి సిద్ధాంత గ్రంథాలను పుస్తక రూపంలో తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఠం సిబ్బంది అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీమంతుల దామోదర్ , డాక్టర్ చూరపల్లి రవికుమార్, బాసాని సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి ఇంటికి చెత్త బుట్టలపంపిణి

హుస్నాబాద్, మార్చి 02 (ప్రజా జ్యోతి): హుస్నాబాద్ మున్సిపాలిటీలోని 11 వ వార్డ్ కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఇంటి ఇంటికి తడి, పొడి చెత్తను వేరుచేసి ఇవ్వటం కోసం ప్రతి ఇంటికి రెండు చెత్త బుట్టలు అందించారు. ప్రతిరోజు ఇంటి యజమాని తడి, పొడి చెత్తను వేరు వేరు చేసి మున్సిపల్ వాహనంకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇనెస్పెక్టర్ బాలఎల్లం వార్డ్ ఆఫీసర్ శారదా, ఆర్పి స్వర్ణలత, డ్రైవర్ శ్రీనివాస్, కవ్వ శశిరేఖ, మేడవేణి శారదా, లాస్మవ, అరుణ, పద్మ, పొనం మల్లయ్య, రాగుల కనకయ్య, తిప్పట్ల రమేష్, పోలవేణి కొమురవ్వ, తాళ్లపల్లి స్వరూప, బైరి రమ, గట్టు సమ్మక్క, శ్రీవల్లి, బత్తిని కవిత, పూదరి సంధ్య, ఎరబెల్లి లక్ష్మి, ఠాకూర్ రవీందర్, పూదరి స్రవంతి, రమ, సత్యం, రాధ, బూర్ల స్వరూప, జక్కని హనుమవ్వ పబ్బ భవాని, కాకేర్ల ధనలక్ష్మి, చెంద్రశేఖర్ తదితరులు ఇంటికి వెళ్లి చెత్తబుట్టలు అందించటం జరిగింది.

డిబిఎఫ్ ఆద్వర్యంలో వ్యాసరచన పోటిలు

తొగుట మార్చి 02 (ప్రజా జ్యోతి) భారత రాజ్యాంగం గురించి తెలుసుకొని_భవిష్యత్తును చక్కదిద్దుకొవాలని శనివారం తొగుట మండల్ వెంకట్రావుపేట్ ప్రభుత్వ హై స్కూల్ లో దళిత బహుజన ఫ్రంట్ ఆద్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలను జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు విద్యార్థులకు భారత రాజ్యాంగంపై అవగాహన కల్పించి వ్యాసరచన పోటీ నిర్వహించారు. సందర్భంగా బ్యాగరి వేణు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలై 74 సంవత్సరాలవుతున్న సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ,సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని డిబిఎఫ్ ఆద్వర్యంలో తోగుట మండల్ వెంకట్రావుపేట్ గ్రామంలో ప్రభుత్వ హై స్కూల్ లో వ్యాసరచన పోటిలు నిర్వహించడం జరిగిందన్నారు. 1950 జనవరి 26 న భారతదేశానికి రాసుకున్న రాజ్యాంగం అమలులోకి వచ్చిందన్నారు. భారతదేశంలోని అన్ని ప్రాంతాల నుంచి గెలుపొందిన రాజనీతివేత్తలు, రాజకీయ నేతలు, వివిధ రంగాల నుంచి నామినేట్ చేసిన నిపుణులు కలిసి భారత రాజ్యాంగాన్ని చర్చలు, నిర్ణయాల ద్వారా రాశారన్నారు. 1946 నుంచి 1949 వరకూ ఈ బృందం భారత పార్లమెంటు హాలులో సమావేశమై చర్చలు చేశారన్నారు. జనవరి 26ను గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నమన్నారు.ఇటువంటి విషయాలు విద్యార్థులు తెలుసుకొని రాజ్యాంగం లొని 22 విభాగాలను,395 ఆర్టికల్ లను తెలుకొని తద్వారా నైపున్యాన్ని పెపొందించుకొవలన్నారు.

ఆరు గ్యారంటీల అమలు కాంగ్రెస్ లక్ష్యం

జగదేవపూర్, మార్చి 2(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటిల్లో నాలుగు గ్యారంటీలను ఆమలు చేయడం జరిగిందని, గృహజ్యోతిలో కరెంటు చార్జీలు 200 యూనిట్లు ఫ్రీగా ఇవ్వడం ఎంతో సంతోష దాయకమని వట్టిపల్లి తాజా మాజీ సర్పంచ్ రజిత రాజిరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి అన్నారు. శనివారం గ్రామంలో విద్యుత్ సిబ్బందిచే 0 బిల్లు అమలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికి అందేలా ఉన్నాయని త్వరలో ఇచ్చిన హామీలు నెరవేరుతాయని తెలిపారు. ఇంకా గృహ విద్యుత్ వినియోగదారులు దరఖాస్తు లలో తప్పులు సరిచేసుకోనే అవకాశం ఉందన్నారు. మండల కార్యాలయంలో మళ్ళీ దరఖాస్తు ఇవ్వాలని కోరారు. ప్రతిపక్ష నాయకులు ఒక్కొక్క హామీ అమలు జరుగుతుంటే వారి రాజకీయ భవితవ్యం ఏమవుతుందో అని కళ్ళ బొల్లి మాటలు చెపుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఆరోపణలు ప్రతిపక్షాలు చేస్తున్నారని ఆరోపించారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు మరింత దగ్గరగా కాంగ్రెస్ ప్రభుత్వం దగ్గర అవుతున్నారని బిఆర్ఎస్, బీజేపీ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారని విమర్శించారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో భారీ అధిక్యంతో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ విజయ దుందుభి మోగిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలి

- హుస్నాబాద్ ఆర్డిఓ కార్యాలయ అధికారి ఆహమ్మద్ కు వినతి పత్రం
- మంత్రి పోన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ చూపాలి
- బిఆర్ఎస్ నాయకులు అయిలేని మల్లికార్జున్ రెడ్డి

హుస్నాబాద్, మార్చి 02 (ప్రజా జ్యోతి): పెండింగ్ లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను పూర్తి చేయాలని శనివారం టిఆర్ఎస్ నాయకులు అయిలేని మల్లికార్జున్ రెడ్డి లబ్ధిదారుల తోకలిసి పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయం అధికారి ఆహమ్మద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి కాకపోవడం వల్ల లబ్ధిదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. లబ్ధిదారులు నేటికీ అనేక కష్టాలు పడుతూ ఇండ్ల కిరాయిలు కట్టుకుంటు జీవనం సాగిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదల కోసం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టి లబ్ధిదారులను గుర్తించి కేటాయింపులు జరిపారని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులు కొద్దిమేరే పూర్తి అయ్యాయని గత అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నిర్మాణ పనులు ఆగిపోవడంతో ఇంకా దాదాపు 100 ఇండ్లు నిర్మాణం జరగాల్సి ఉందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటికీ దాదాపు మూడు నెలలు గడుస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టకపోవడంతో లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు వెల్లడించారు. సంబంధిత అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష నిర్వహించి తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో పూర్తిచేసి గతంలో ఎంపికైన లబ్ధిదారులకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంద్రాల సారయ్య, ఇల్లందుల పద్మ, పెద్దపల్లి మంజుల, శారద, పున్న లక్ష్మి, బోజు కవిత, నల్గొండ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ప్రజలు తడి, పొడి చెత్త బుట్టలు వినియోగించాలి

✻ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకట్

హుస్నాబాద్, మార్చి 02 (ప్రజా జ్యోతి): పట్టణ ప్రజలు విధిగా తడి, పొడి చెత్త బుట్టలు వినియోగించాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకట్ అన్నారు. శనివారం పట్టణంలోని 15వ వార్డులో ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త బుట్టలను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరూ బుట్టలను ఉపయోగిస్తూ మున్సిపల్ వాహనానికి తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా అందించి తమ ఇండ్లను, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అయిలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న, కో ఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్ రెడ్డి, యండి ఆయూబ్, వాలా నవీన్ రావు, వార్డ్ ఆఫీసర్, వార్డు ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయండి

తొగుట, మార్చి 2(ప్రజాజ్యోతి): తోగుట మండలంలోని 5 సంవత్సరాల లోపు వయసు గల సుమారు 2556 మంది చిన్నారులకు కచ్చితంగా పోలియో చుక్కలు వేయించి వారిని అంగవైకల్యం నుంచి కాపాడాలని మండల వైద్యాధికారి తెలిపారు. శనివారం మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు అనే నినాదంతో మన భారతదేశాన్ని పోలియో రహిత భారత దేశం గా మార్చేందుకు ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలకు కచ్చితంగా పోలియో చుక్కలు వేయించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పోలియో చుక్కలు వేయడానికి గాను ప్రతి గ్రామంలో పోలియో బూత్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మండల వ్యాప్తంగా 28 బూత్ లు మరియు ఒక మొబైల్ టీంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 4 మరియు 5 తారీఖులలో గృహ సందర్శన చేస్తూ మిగిలిపోయిన పిల్లలందరికీ కూడా పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలందరూ వైద్య సిబ్బందికి సహకరించాలని కోరారు.

దౌల్తాబాద్ ఎస్సైని సన్మానించిన ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి

రాయపోల్ మార్చి 2 ప్రజా జ్యోతి : దౌల్తాబాద్ మండల ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన ప్రేమ్ దీప్ ను శనివారం పోలీస్ స్టేషన్లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బాలి గారి కృష్ణ ఎస్సైని ఘనంగా సన్మానించారు.ఎస్సై ప్రేమ్ దీప్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆశినోళ్ల చంద్రం మాదిగ తదితరులు ఉన్నారు.

శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ మహోత్సవాన్ని విజయవంతం చేద్దాం

-బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్.

పరిగి, మార్చి 02: (ప్రజా జ్యోతి)

వికారాబాద్ జిల్లా, పరిగి నియోజకవర్గం, పూడూరు మండలం, కంకల్ గ్రామంలో శివాజీ చౌరస్తా దగ్గర ఆదివారం మార్చి మూడవ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ కోరారు. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ శివాజీ విగ్రహానికి స్థలాన్ని ఇచ్చిన దాత రాఘవేంద్ర చారి, విగ్రహ దాత మల్లిపెద్ది ప్రభాకర్ గుప్త లను అభినందించారు. రక్తం మరిగే హిందూ బంధువులందరూ రండి కదలి రావాలని పిలుపునిచ్చారు.

పాంబండ రామలింగేశ్వర స్వామి ని దర్శించుకున్న మారుతి కిరణ్ బూనేటి

పరిగి, మార్చి 02: (ప్రజా జ్యోతి):

బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ బూనేటి జన్మదిన సందర్భంగా శనివారం కుల్కచర్ల మండలంలోని ఏకశిలా పుణ్యక్షేత్రం

అయిన పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.
అనంతరం భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు మారుతి కిరణ్ బూనేటి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గాదె మహిపాల్, కుల్కచర్ల మాజీ సర్పంచ్ జానకిరామ్, పూడూరు మండల అధ్యక్షులు జాజుల అనిల్, పరిగి మండల ప్రధాన కార్యదర్శి నరసింహ, పరిగి టౌన్ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, రవి బిజెపి నాయకులు హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో నెల రోజుల పాటు పోలీసు యాక్ట్ అమలు

– వికారాబాద్ జిల్లా ఎస్పి కోటి రెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, మార్చ్02(ప్రజా జ్యోతి):

వికారాబాద్ జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని మార్చి 31వ తేదీ వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పి కోటి రెడ్డి శనివారం ఒక

ప్రకటనలో తెలిపారు. పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజా ధనానికి నష్టం కలిగే ఏం విధమైన చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయ కులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించాలని, అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

చిరస్మరణీయులు దుద్దిల్ల శ్రీపాదరావు

కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గోనెల రమేష

రాజాపూర్ మార్చి 02(ప్రజాజ్యోతి):

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు చిరస్మరనీయులు అని కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ గ్రామ అధ్యక్షులు గోనెల రమేష్ పేర్కొన్నారు.

శనివారం రాజాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ రాజాపూర్ గ్రామ అధ్యక్షులు గోనెల రమేష్ మాట్లాడుతూ.. మార్చి 2వ తేదీన ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని స్టేట్ ఫంక్షన్ గా వేడుకలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన శ్రీపాదరావు సర్పంచ్ గా, సమితి ఉపాధ్యక్షుడిగా ఎన్ఎంబీ బ్యాంక్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వర్తించారని ఆయన గుర్తు చేశారు. 1983 నుంచి వరుసగా మూడుసార్లు మంథని ఎమ్మెల్యేగా గెలిచారని. అసెంబ్లీ స్పీకర్ గా పని చేశారన్నారు. 1999 ఏప్రిల్ 13న మహదేవపూర్ మండలం అన్నారం సమీపంలో అప్పటి పీపుల్స్ వార్ నక్సలైట్లు ఆయనను హత్య చేసినట్లు పేర్కొన్నారు. ఆయన మరణానంతరం వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చిన దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారని ఈ సందర్భంగా గోనెల రమేష్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, నసీర్ బేగ్, వనపర్తి రమణ, విక్రమ్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, జాకీర్, వెంకటయ్య, రమేష్ ఆర్మీ, వినోద్, తరుణ్, శేఖర్, శ్రీశైలం, గ్రామపంచాయతీ కార్యదర్శి గోపాల్, కారోబార్ రాము తదితరులు పాల్గొన్నారు.

మాట్కా స్థానంపై దాడులు.. రూ 7వేల 560ల నగదు

–6 మొబైల్ ఫోన్లు మట్కా చిట్టీలు స్వాధీనం – ఆరుగురుపై కేసు నమోదు
– వెల్లడించిన పట్టణ సీఐ సంతోష్ కుమార్

తాండూర్ మార్చి 2 ప్రజా జ్యోతి:

పాత తాండూరులోగల అంబేద్కర్ పార్క్ సమీపంలో మట్కా స్థావరంపై దాడులు నిర్వహించిన పట్టణ పోలీసులు ఆరుగురు వ్యక్తులను పట్టణ సీఐ సంతోష్ కుమార్, ఎస్సై కాశీనాథ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా పట్టణ సిఐ సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పాత తాండూర్ అంబేద్కర్ పార్క్ వద్ద మట్కా నిర్వహిస్తున్నట్లు వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు మట్కా స్తావారంపై పట్టణ పోలీసులు దాడులు నిర్వహించగా ఆరుగురు వ్యక్తులు మట్కా నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో మట్కా ఆడుతూ పట్టుబడిన వారిలో సమ్మిర్,జియో దిన్,కాజా పాషా,రాజు, జగ్గప్ప, ఇలియాస్ లను అదుపులోకి తీసుకున్నట్లు పట్టణ సీఐ తెలిపారు . మట్కా నిర్వాహకుల వద్ద నుండి రూ 7వేల 560 రూపాయల నగదు, 6 మొబైల్ ఫోన్లు, మట్కా చిట్టీలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. తదుపరి మట్కా స్థావరం వద్ద అరెస్టు చేసిన ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం సీఐ మాట్లాడుతూ తాండూరు పట్టణం తో పాటు ఇతర ప్రాంతాలలో

ఎవరైనా సరే మట్కా పేకాట జూదం కు పాల్పడితే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నవల్గా జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో మాక్ పోలింగ్

బషీరాబాద్ మార్చి 2 ప్రజా జ్యోతి

రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఎంపీ ఎన్నికల సందడి నెలకొంటుంది , అదేవిధంగా ఇప్పటి పరిస్థితిలో విద్యార్థుల్లో సైతం ఎలక్షన్ జోష్ పెరిగింది ఈ తరుణంలోని శనివారం రోజు

బషీరాబాద్ మండలం నవల్గా జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించి విద్యార్థులకు ఓటింగ్ విధానం పై అవగాహన కల్పించారు. హెడ్మాస్టర్ మరియు టీచర్స్ ,సోషల్ టీచర్ రాములు, ముస్తఫా టీచర్, ఆధ్వర్యంలో విద్యార్థులు ఉత్సాహంగా మాక్ పోలింగ్ ఓటు హక్కు వినియోగించుకునేందుకు, నామినేషన్ వేయడం, విద్యార్థులు బారులు తీరారు, లోపలికి వెళ్ళగానే ఓటర్ స్లిప్ ఇవ్వడం, సంతకం చేసినతర్వాత బ్యాలెట్ తీసుకొని బ్యాలెట్ పేపర్ పై గుర్తుపై సింబల్ పెట్టడం, తర్వాత బ్యాలెట్ పేపర్ తీసుకొని బాక్స్ లో వేయడం, ఓట్ల లెక్కింపు అయిన తర్వాత ఎన్నికల గెలుపొందిన అభ్యర్థులకు దృవీకరణ పత్రాలు జారీ చేసే తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంలో సోషల్ టీచర్ రాములు సార్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు రాజకీయ అవగాహన గురించి ఓటింగ్ గురించి ఎలక్షన్ ఏ విధంగా ఉంటుంది అని అంశంపై వివరణ చెప్పడం జరిగింది. దీనిపై విద్యార్థులు ఎన్నికలు ఏ విధంగా ఉంటాయని అంశంపై విద్యార్థులు ప్రత్యక్షంగా ఓటు వేయడానికి బారులు తీరు, మరియు ఓటర్ స్లిప్పులు పరిశీలించడం, ఏజెంట్గా కూర్చోవడం, బ్యాలెట్ పేపర్ ఇవ్వడం ఓటు గుర్తుపై ఎలా వేయాలి, వేలుపై సింకువేయడం, ఎలక్షన్ అధికారులుగా విధులు నిర్వహించడం, ఇవన్నీ ప్రత్యక్షంగా విద్యార్థులు చేయడం జరిగింది, ఈ అంశంలన్ని విద్యార్థులు తెలుసుకొని సంతోష వ్యక్తం చేశారు, ఈ సందర్భంలో ఉపాధ్యాయులు కూడా మాక్ పోలింగ్ లో పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో విద్యార్థులు టీచర్స్ బృందం తదితరులు పాల్గొన్నారు.

భూ వివాదం పై జిల్లా ఎస్పీ కోటిరెడ్డితో కలిసిన ప్రజాసంఘాలు

జిల్లా ఎస్పీ కార్యాలయము ముట్టడి తాత్కాలికంగా వాయిదా...

పరిగి, మార్చి 02: (ప్రజా జ్యోతి)

వికారాబాద్ జిల్లా దోమ మండలం, తిమ్మాయపల్లి భూ వివాదం పై ప్రజా సంఘాలతో జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ని శనివారం ఎస్పీ కార్యాలయంలో వారు చేస్తున్న డిమాండ్లపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాలు ఎస్పీ ముందు పెట్టిన డిమాండ్స్ లో భాగంగా అయూబ్ భూమి ఆక్రమించిన వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయగా దీనికి అంగీకరించారని ప్రజాసంఘాల నాయకులు తెలిపారు. అయూబ్ భూమిని ఆక్రమించిన వారిని కబ్జా నుండి తొలగించాలని ప్రజాసంఘాలు కోరగా ఎస్పి స్పందిస్తూ ప్రస్తుతం అట్టి భూమిపై ఇరువురు వెళ్లకుండా జిల్లా కలెక్టర్ కు రాయడం జరిగిందని, చట్ట పరంగా ఎవరికీ హక్కులు ఉన్నాయో తదుపరి వారికి చెందేవిదంగా సహకరిస్తామని అన్నారని ప్రజాసంఘాల నాయకులు ఒ పత్రిక ప్రకటన లో పేర్కొన్నారు. ఇంతకు ముందున్న ఎస్సై రవి పరిగి డీఎస్పీ కరుణ సాగర్ రెడ్డి పై వచ్చిన ఆరోపణలపై విచారణ జరుపుతామని, జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ప్రజా సంఘాలతో చర్చించి వారి డిమాండ్ లను పరిశీలించి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ చర్చలలో పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు మాట్లాడుతూ పోలీస్ ల దగ్గరికి అన్ని వర్గాల ప్రజలు సమస్యలపై వస్తుంటారు కాని అలాంటి ప్రజలకు రాజకీయాలకు తలోగ్గకుండా, పక్షపాతం లేకుండా న్యాయం చెయ్యాలని అన్నారు. మర్చి 4 న ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన వికారాబాద్ జిల్లా ఎస్పి కార్యలయం ముట్టడిని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగింగిదని తెలిపారు. ఒక వేల ఎస్పి ఇచ్చిన హామీలు అమాలు చేయకుంటే మళ్ళీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు

ఏధావిధిగా ఇంకా ఉధృతంగా కొనసాగుతాయాన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.వెంకటయ్య, ఎల్. హెచ్.పి.యస్. రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.మైపాల్, ఉపాధ్యక్షులు బుస చంద్రయ్య, శ్రీనివాస్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కే.చంద్రయ్య, జివియస్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, సత్యయ్య, బాధితులు అయూబ్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కార్మికులకు రోజు కూలి 800 రూ ఇవ్వాలి లేదా కొలతలైన రద్దు చేయాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ ఇన్చార్జి శ్రీను నాయక్ డిమాండ్

నందిగామ, మార్చి 02(ప్రజాజ్యోతి):

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు రోజు కూలి 800 రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గం ఇన్చార్జి

జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం నాడు ఆయన ఫరూక్నగర్ మండల లోని చించోడు గ్రామం లో ఉపాధి కూలీలు పనిచేస్తున్న ప్రదేశానికి ఆయన వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకొని అనంతరం శ్రీను నాయక్ మాట్లాడుతూ గ్రామాల ఉపాధి కూలీలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద పనులు చేస్తున్న వ్యవసాయ కూలీలకు రోజు కూలీ 800 రూపాయలైనా ఇవ్వాలి కొలతలనైనా రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ వర్షాకాలం సమయంలో వర్షాలు అంతంతానే పడ్డాయి గత ఐదు నెలల నుంచి కూడా వర్షాలు పడడం లేదు. పనులు వ్యవసాయ కూలీలకు దొరకడం లేదు.ఇంత తీవ్ర ఎండలో ఉపాధి కూలీలు గ్రామ గ్రామాన వందలాది మంది కదులుతున్న సమయంలో కేంద్ర బిజెపి ప్రభుత్వము కొలతలను పెట్టడం మూలంగా ప్రతికూలికి రోజు 100 రూపాయల లోపే కూలి పడతా ఉంది. కొలతలతో నిమిత్తం లేకుండా కూలీలకు 800 రూపాయల కూలి ఇవ్వాలని కరువు పరిస్థితులు నెలకొన్న ఈ కాలంలో ప్రతి జాబు కార్డు కు 100 రోజుల నుంచి 200 రోజులకు పని దినాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు ఉపాధి కొలతలను రద్దు చేసుకోకుంటే రోజు కూలి 800 రూపాయలైనా ఇవ్వాలని అదేవిధంగా పనుల దగ్గర కనీస సౌకర్యాలు, మంచినీళ్లు మెడికల్ కిట్టు వసతులను కల్పించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా పెండింగ్లో ఉన్న ఉపాధి నిధులను వెంటనే విడుదల చేయాలని లేనిచో ఐక్య ఉద్యమాలు నిర్వహించి పోరాటాలను నిర్వహిస్తామన్నారు. ఈ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు జి పెంటారెడ్డి చిన్నమ్మ, పద్మ, బాలరాజు, దాస్య నాయక్, లక్ష్మణ్ నాయక్, శ్రీను, అడిగొమ్మ, కొమరయ్య, రాములు సత్తెమ్మ, శోభ వెంకటమ్మ. ఆంజనేయులు, చంద్రమ, సమంత, సేవ్లి, నీల తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో ర్యాలీ ప్రారంభించిన డాక్టర్ విజయలక్ష్మి

నందిగామ, మార్చి 02(ప్రజాజ్యోతి):

షాద్ నగర్ డివిజన్ ఫరూక్ నగర్ మండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో పల్స్ పోలియో ర్యాలీని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి చేతుల మీదుగా ప్రారంభించారు. ఆదివారం రోజున పల్స్ పోలియో కార్యక్రమం ఉన్నందువలన ప్రతి ఒక్కరూ పుట్టినప్పటి నుండి 5 సంవత్సరముల లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేసి , పోలియో వ్యాధి రాకుండా నివారించాలని తెలియజేశారు. పల్స్ పోలియో కార్యక్రమము రేపు ఉదయము ఏర్పాటు చేసిన అన్ని బూతులలో 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించబడును అని డాక్టర్ వి.విజయలక్ష్మి తెలియజేశారు. పల్స్ పోలియో కార్యక్రమము ఏర్పాటు చేసిన బూతులలోనే కాకుండా బస్టాండ్ లో, రైల్వే స్టేషన్ లో మరియు గుడిసెలలో, ఇటిక బట్టీల దగ్గర కూడా మొబైల్ వెహికిల్ ద్వారా పల్స్ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలియజేశారు. సోమవారము మరియు మంగళవారము ఇంటింటి సర్వే ద్వారా, సర్వే చేసి మిగిలిపోయిన పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జే శ్రీనివాసులు, పి.పి యూనిట్ ఏ.ఎన్.ఎమ్. స్వప్న, గౌస్ ఖాన్ , రమేష్ మరియు ఆశలు పాల్గొన్నారు.

ధరణి స్పెషల్ డ్రైవ్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, మార్చ్02(ప్రజా జ్యోతి): ధరణి భూ సమస్యలపై నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. శనివారం ధరణి స్పెషల్ డ్రైవ్ పై రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫెరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని గ్రామాల్లో ధరణిలో ఏర్పడినటువంటి సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలి అన్నారు. మార్చ్ 9వ తేదీ వరకు జరిగే ధరణి స్పెషల్ డ్రైవ్ తేదీల వారీగా అధికారులు గ్రామాల్లో పర్యటించనున్నట్లు తెలిపారు. పెండింగ్ ఉన్న ధరణి భూముల పరిష్కారానికి మండలానికి మూడు బృందాల చొప్పున అధికారులు నియమించి క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుందన్నారు. గ్రామాలలో ధరణిలో ఏర్పడినటువంటి సమస్యల వల్ల వాటి పరిష్కారానికి అధికారులు గ్రామాల్లో పర్యటించి వారి సమస్యలను నివృత్తం చేసేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామాల్లో రైతులు తమ సమస్యల పరిష్కార దిశగా అధికారులకు సహకరించాలని కోరారు. జిల్లాలో స్థానిక సంస్థల శాసన మండలి ఎన్నిక ఉన్న నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్నందున ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నిక అనంతరం తదుపరి ప్రజావాణిని నిర్వహించే సమయాన్ని వెల్లడిస్తామని ఆయన కోరారు.

కేటీఆర్ మెడిగడ్డకు కాదు ఎర్రగడ్డ మెంటల్ ఆసుపత్రికి వెళ్లాలి..!

టిఆర్ఎస్ నేతల జిమ్మికులు ప్రజలు నమ్మరు
మెడిగడ్డ కుంగుబాటుపై వితండవాదం సరికాదు
కేసీఆర్ మెడకు మెడిగడ్డ ఉచ్చు కచ్చితంగా బిగుస్తుంది
మెడిగడ్డ సమస్య చిన్నతప్పు కాదు
రంగారెడ్డి జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ

నందిగామ, మార్చి 02(ప్రజాజ్యోతి):

కేటీఆర్ మేడిగడ్డకు కాదు ఎర్రగడ్డ మెంటల్ ఆస్పత్రికి వెళ్లాలని కాంగ్రెస్ ములుగు జిల్లా సీనియర్ నాయకుడు కొమ్ము కృష్ణ అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు.. మేడిగడ్డ విషయంలో టిఆర్ఎస్ నేతల జిమ్మిక్కులను ప్రజలు నమ్మరని అన్నారు .మేడిగడ్డ కొంగుబాటుపై కేటీఆర్ తో పాటు

టిఆర్ఎస్ నేతలు వితండవాదం చేయడం సరికాదని పేర్కొన్నారు. కేసీఆర్ మెడకు మేడిగడ్డ వచ్చు కచ్చితంగా బిగుస్తుందని అన్నారు. మేము గిచ్చుతం మీరు జోల పాడండి అనే విధంగా కేటీఆర్ మాటలు ఉన్నాయని అన్నారు. జియాలజికల్ సర్వే ప్రకారం అక్కడ డ్యాం కట్టకూడదని సేఫ్టీ అధికారులు చెబుతున్నారని తెలిపారు .మేడిగడ్డ వద్ద 50 మీటర్ల మేర ప్రాబ్లం ఉందని కేటీఆర్ ఒప్పుకోవడం వారి అవినీతికి అద్దం పడుతుందని అన్నారు. చట్టంలో ప్రతి తప్పుకు ఒక శిక్ష ఉంటుందని టిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతికి బాధ్యులుగా కేసీఆర్ కేటీఆర్ ను చేస్తూ చట్టం శిక్ష వేస్తుందని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో తిన్న వేల కోట్ల రూపాయలను ముందుగానే ప్రభుత్వానికి ఇచ్చి చేసిన తప్పును టిఆర్ఎస్ నేతలు ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ ఎలాంటి తప్పు చేయకుంటే కేటీఆర్ కెసిఆర్ ను ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు. చేసిన తప్పుల్ని ఒప్పుకొని కేసీఆర్ కేటీఆర్ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని అన్నారు .కాంగ్రెస్ హయాంలో ప్రజలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు .టిఆర్ఎస్ నాయకులు ఎన్నికల్లో ఓటమిపాలై మతిభ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు. మేడిగడ్డ విషయంలో టిఆర్ఎస్ నాయకులను వదిలిపెట్టేది లేదని అన్నారు.

బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి శ్రీపాదరావు ఎనలేని కృషి

షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
అసెంబ్లీ ప్రాంగణంలో శ్రీపాదరావు జయంతి వేడుకలు

కొత్తూరు మార్చి 01 (ప్రజా జ్యోతి)

బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి దివంగత స్పీకర్ శ్రీపాదరావు ఎనలేని కృషి చేశారని షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" అన్నారు.

తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో దివంగత దుద్దిల్ల శ్రీపాదరావు 87వ జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అసెంబ్లీ కార్యదర్శి శ్రీనివాసాచార్యులు, చీఫ్ విప్ బీర్ల ఐలయ్య వివిధ నియోజకవర్గాలకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్ దివంగత శ్రీపాదరావు జయంతి అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. సర్పంచ్ స్థాయి నుంచి అసెంబ్లీ స్పీకర్ స్థాయి వరకు శ్రీపాదరావు ఎదిగారని కొనియాడారు.

పీఎం సూర్యగర్ ముఫ్త్

బిజ్లి యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

- సోలార్ రూఫ్ టాప్ పథకంతో ఉచిత కరెంట్
- పోస్ట్ ఆఫీస్ లో ఆన్ లైన్ దరఖాస్తులు
- పోస్టల్ సూపరింటెండెంట్ పసునూరి ప్రభాకర్

జమ్మికుంట,మార్చి2(ప్రజా జ్యోతి): దేశంలో కరెంట్ ఉత్పత్తిని పెంపొందించడానికి ప్రజలకు కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించడానికి, రోజు రోజుకి పెరిగిపోతున్న కాలుష్యాన్ని తగ్గించడానికి, సహజ వనరులను కాపాడుకోవడానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సహించడంపై సబ్సిడీని అందిస్తుదని దీనిని అందరూ వినియోగించుకోవాలని పెద్దపల్లి డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ పసునూరి ప్రభాకర్ తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే సోలార్ రూఫ్ టాప్ పథకాన్ని దేశవ్యాప్తంగా ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.. ఇందులో భాగంగా వినియోగదారులు పక్కా ఇల్లు గ్రౌండ్ ఫ్లోర్ గలవారు, ఒకటవ, రెండు అంతస్తులు గలవారు ఇంటి పైకప్పులపై సోలార్ ప్లేట్లను అమర్చనున్నారని, దీనిద్వారా వారికి సౌర విద్యుత్తును వినియోగించుకోవడంతో పాటు కరెంటు బిల్లుల భారం కూడా తగ్గుతుందన్నారు.. సౌర విద్యుత్ వినియోగాన్ని మరింత విస్తరించి సామాన్య పౌరులపై కరెంట్ ఛార్జీల భారం తగ్గించడం కోసం కేంద్ర ప్రభుత్వం "పీఎం సూర్యగర్ ముఫ్త్ బిజ్లి యోజన" పథకానికి శ్రీకారం చుట్టినదని అన్నారు.. ఈ స్కీమ్ దేశవ్యాప్తంగా ఇళ్లకు సబ్సిడి తో సోలార్ రూఫ్ ప్లాంట్లను నిర్మించి ఇచ్చి, నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తూ గరిష్టంగా %=o%.78,000 ల రాయితీ కూడా పొందుకోవచ్చు అన్నారు. 1 కిలోవాట్ల ప్లాంట్ ఏర్పాటు చేసుకున్నవారికి రూ.30 వేలు, 2 కిలోవాట్ల ప్లాంట్ ఏర్పాటు చేసుకున్నవారికి రూ.60 వేలు, 3 కి.వా లేదా అంతకన్నా ఎక్కువ ప్లాంట్ ఏర్పాటు చేసుకున్నవారికి రూ.78 వేలు గరిష్ఠ రాయితీ అందు తుందని చెప్పారు...ఈ పథకానికి పోస్టాఫీసు ఆధ్వర్యం లో రిజిస్ట్రేషన్ లు ప్రారంభించమన్నారు.ఆసక్తి కలిగిన వినియోగ దారులు పోస్టల్ సిబ్బందికి తమ వివరాలను అనగా "మీ ఇంటి నెంబర్, కరంటు బిల్ నకలు" అందజేస్తే వారి ఆ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేస్తారని, నమోదైన తరువాత సంబంధిత అధికారులు సోలార్ ప్లాంట్ లను దరఖాస్తుదారుల ఇంటికే వచ్చి ఇంస్టాల్ చేస్తారని తెలిపారు.. ప్రజలు అత్యధిక సంఖ్య లో దరఖాస్తు చేసుకోని లబ్దిపొందలని సూచించారు.. మరిన్ని వివరాలకు మీ దగ్గరలోని పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ పోస్ట్ మాస్టర్ ఊకంటి మహేందర్ పాల్గొన్నారు..

ప్రతి గ్యారంటీ పథకాన్ని తప్పనిసరిగా అమలు చేస్తాం

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు
- మరో 2 గ్యారెంటీ పథకాల అమలు ప్రారంభం
- అర్హులకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు గృహ వినియోగానికి ఉచిత విద్యుత్
- నిపుణుల సూచనల మేరకు మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ చర్యలు
- ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో బాబాసాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ల ఏర్పాటు
- గృహజ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు జీరో బిల్ అందించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మార్చి - 2: రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీ, అభయహస్తం గ్యారెంటీ పథకాలను తప్పనిసరిగా అమలు చేస్తామని, మరో రెండు గ్యారెంటీ పథకాల అమలును ప్రభుత్వం ప్రారంభించిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. శనివారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథని పట్టణంలో తన క్యాంపు కార్యాలయం సమీపంలోని సత్యసాయి నగర్ లో గృహ జ్యోతి కార్యక్రమం క్రింద జీరో బిల్లులు లబ్ధిదారులకు అందించడం జరిగింది. సత్య సాయి నగర్ లో నివాసం ఉంటున్న డి.వేణుకు 481 రూపాయలు, మంథని లక్ష్మికి 179 రూపాయలు గృహ జ్యోతి సబ్సిడీ క్రింద కరెంట్ బిల్ ప్రభుత్వం చెల్లించి జీరో బిల్లులను వారికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు మరో రెండు గ్యారెంటీ పథకాల అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, 200 యూనిట్ల వరకు గృహ వినియోగానికి ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాల అమలును ప్రారంభించామని అన్నారు. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం క్రింద ఇప్పటి వరకు 20 కోట్ల జీరో బస్ టికెట్స్ అందించామని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచడం ద్వారా వేల మందికి లబ్ధి చేకూరిందని అన్నారు. గత ప్రభుత్వాలు అవలంబించిన ఆర్థిక విధానం వల్ల మన ఆర్థిక వ్యవస్థ బాగా దెబ్బతిందని, దానిని సరిచేస్తూ ఒక్కో పథకాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రతిపక్షాలు అర్థరహిత విమర్శలు మానుకోవాలని, గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన పనులలో నాణ్యత, డిజైన్ లోపాలు ఉన్నాయని జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ తెలియజేసిందని, ముందు వారు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. మంథని ప్రాంతంలో ఉన్న వనరులు ఇక్కడి ప్రజల భూములు వినియోగించుకొని పెద్దపల్లి, భూపాల్ పల్లి జిల్లాకు ఒక్క ఎకరానికి సైతం సాగునీరు అందించకుండా ప్రాజెక్టు రూపకల్పన గత ప్రభుత్వం చేసిందని మంత్రి గుర్తు చేశారు. నిపుణులు, ఎన్.డి.ఎస్.ఏ అందించిన నివేదిక ప్రకారం మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల

మరమ్మత్తులు చేసి పునరుద్ధరణ చర్యలు చేపడతామని తెలిపారు. అనంతరం మంథని లోని క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, విద్యతో సమగ్ర అభివృద్ధి జరుగుతుందని భావించిన స్వర్గీయ నాయకులు శ్రీపాద రావు ఇక్కడి గ్రామాలలో పాఠశాలలను ఏర్పాటు చేశారని, స్పీకర్ గా మంచి విలువలు నెలకొల్పారని, జవాబుదారీ తనతో పని చేశారని తెలిపారు. స్వర్గీయ శ్రీపాద రావు ఆశయాల సాధన మేరకు గతంలో మన ప్రభుత్వం హయాంలో జూనియర్, డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేశామని, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మంథనిలో సంగీత కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మంథని మారుమూల ప్రాంతంలో సైతం బస్ డిపో ఏర్పాటు చేయడంలో, రోడ్లు లేని గ్రామాలకు కాలినడకన వెళ్లి అందుబాటులో ఉన్న వనరులతో అభివృద్ధి చేయడంలో శ్రీపాదరావు కీలక పాత్ర పోషించారని, ఆయన ఆశయాలను సంపూర్ణంగా పూర్తి చేసే విధంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద లబ్దికి త్వరలో నాంది పలుకుతామని, పైరవీలకు తావులేకుండా అర్హులకు మాత్రమే లబ్ది చేకూర్చే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వంలో ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్లు జారీ చేశామని, మెరిట్ విద్యార్థులకు మాత్రమే ఉద్యోగాలు లభిస్తాయని ఎటువంటి పైరవీలకు ఆస్కారం ఉండదని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో బాబా సాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ఏర్పాటు చేసి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు అవసరమైన శిక్షణ ఉచితంగా అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్, టి.ఎస్. ఎన్.పి.డి.సి.ఎల్. - ఎస్. ఈ. బి.సుదర్శన్, ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు,, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్ పథకం అమలు

- కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

గన్నేరువరం మార్చి 2 (ప్రజా జ్యోతి) : గన్నేరువరంమండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ పథకం మండలం కేంద్రంలో శనివారం ప్రారంభం అయింది. గ్రామంలో 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ శాఖ వారు జీరో బిల్ ను శనివారం బుర్ర అరుణకు అందజేశారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందన్నారు. మా ఇంటికి జీరో బిల్లు వచ్చినందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరెంటు ఆపరేటర్లు గృహ జ్యోతి స్కీమ్ సబ్ ఇంజనీర్ థామస్, జూనియర్ లైన్ మెన్ రాజు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల జీవితాలు మనకు వ్యక్తిత్వ వికాస పాఠాలు

- అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మార్చి-02: మహనీయుల జీవితాల నుంచి మనం అనేక వ్యక్తిత్వ వికాస పాఠాలను నేర్చుకోవచ్చని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలలో పాల్గొన్నారు. దుదిల్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి దుదిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దుదిల్ల శ్రీపాదరావు జీవిత ప్రస్థానాన్ని కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్ చదివి వినిపించారు. అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, మారుమూల ప్రాంతమైన ధన్వాడలో పుట్టి శాసనసభ స్పీకర్ స్థాయికి ఎదిగిన మహనీయులు దుద్దిల శ్రీపాదరావు అని, ప్రతి ఒక్కరితో మంచిగా వ్యవహరిస్తూ తన జీవితం కొనసాగించారని అన్నారు. న్యాయవాదిగా వృత్తి కొనసాగిస్తున్న సమయంలో ప్రజల ఆకాంక్షల మేరకు రాజకీయాల్లోకి వచ్చి సర్పంచ్ స్థాయి నుంచి శాసనసభ స్పీకర్ స్థాయికి ప్రజల ఆశీర్వాదంతో ఎదిగారని, నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న వ్యక్తి శ్రీపాద రావు అని అన్నారు. మహనీయుల జయంతి వేడుకలు నిర్వహించడం ద్వారా వారి జీవితంలోని ముఖ్యాంశాల నుంచి మనం వ్యక్తిత్వ వికాస పాఠాలు అనేకం నేర్చుకోవచ్చని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత అనేక మంది స్థానిక నాయకుల జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నామని, అదే రీతిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి జరుపుకోవడం చాలా సంతోషకరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మీ పథకం ఉచిత కరెంట్ బిల్ ప్రారంభం

శంకరపట్నం, మార్చి 2(ప్రజా జ్యోతి) రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు అధికారం చేపట్టాక గృహజ్యోతి పథకం ద్వారా రాష్ట్ర ప్రజలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్ సంబంధించిన జీరో బిల్లులు శనివారం ప్రారంభమయ్యాయి. శంకరపట్నం మండల పరిధిలోని తాడికల్ ఆముదాలపల్లి సబ్ స్టేషన్ ల పరిధిలోని ఇప్పలపల్లి, నల్ల వెంకయ్య పల్లె గ్రామాలలో జీరో బిల్లులు జారీ చేశారు. కాగా ఈ నెల నుండి వచ్చే బిల్లులు 200 యూనిట్ల వరకు ఉచితంగా అందించబడతాయని, ఆపై వచ్చే యూనిట్లకు బిల్ చేయబడతాయని ఏఈ సంపత్ రెడ్డి, కుమారస్వామిలు తెలిపారు. అదేవిధంగా మార్చి నెలకు ముందు ఉన్న బకాయి బిల్లులను తప్పకుండా చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. జీరో బిల్లుల జారీలో దరఖాస్తుదారులు ప్రజాపాలన కార్యక్రమంలో చేసుకున్న దరఖాస్తులలో లోపాలు జరిగి కొందరికి ఉచిత బిల్లు రాలేదని పేర్కొన్నారు. అయితే ఈనెల వచ్చిన బిల్లు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, మొబైల్ నెంబర్ జత చేసి సోమవారం నుండి ఎంపీడీవో కార్యాలయంలో మళ్లీ దరఖాస్తు చేసుకోవడం సవరణ జరుగుతుందని, ఈనెల వచ్చిన బిల్లు కూడా పోతుందని అదేవిధంగా ఒక రేషన్ కార్డు నెంబరుకి, ఒక మీటర్ పైననే గృహజోతి వర్తిస్తుందని, రెండు మీటర్ లు ఉండి ఒకరేషన్ కార్డు ఉంటే ఏదైనా ఒకదానికి మాత్రమే వర్తిస్తుందని వివరించారు. ఎస్ఇ. హరికృష్ణ, ఎల్ఐ. రవీందర్, జేఎల్ఎం దుర్గం శ్రీనివాస్, అసిస్టెంట్ హెల్పర్ చందు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మెట్‌పల్లి ప్రాజెక్ట్ సీడీపీఓ తిరుమల దేవి

కోరుట్ల మార్చి 2 ప్రజా జ్యోతి: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మెట్ పల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ తిరుమల దేవి అన్నారు. శనివారం పట్టణంలోని రహమత్ పుర-1 అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని సిడిపిఓ మాట్లాడారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే అన్ని రంగాల్లో రాణించగలుగుతారని అన్నారు. ఆరోగ్యంగా ఎదగాలంటే అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఇస్తున్న పౌష్టిక ఆహారాన్ని తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. మహిళల కు బాలికల కు ప్రభుత్వం ఇస్తున్న భద్రత పై కూడా అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్లను వినియోగించుకొని తమను తాము రక్షించుకోవాలని ఆమె కోరారు. ఈ సమాజంలో మహిళల పాత్రే కీలకమని అందుకే మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు హేమలత, షైనీలు అంగన్వాడి టీచర్లు కల్పకోట ప్రేమలత, చింతా అరుణ మరియు మహిళలు పాల్గొన్నారు.

శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయం

- మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు

సుల్తానాబాద్ మార్చ్ 2(ప్రజా జ్యోతి) తెలంగాణ ప్రాంత ప్రజల ఆప్తులు మంథని మాజి శాసనసభ్యులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయమని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో శ్రీపాదరావు జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం మంథని నుండి ఎమ్మెల్యేగా ఎన్నికై అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి అంచలంచెలుగా ఎదిగి స్పీకర్ స్థానాన్ని కైవసం చేసుకుని ఈ ప్రాంత అభివృద్ధికి బాటలు వేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ కౌన్సిలర్లు పాసేడ్ల మమత సంపత్ నిషాద్ రఫీక్ ఊట్ల వర ప్రదీప్ చింతల సునీత రాజు రేవేల్లి తిరుపతి దున్నపోతుల రాజయ్య లతోపాటు మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్ మేనేజర్ అలీముద్దీన్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ జన్మదిన వేడుకలు

- పాల్గొన్న సర్వాయిపాపన్న మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ

జమ్మికుంట, మార్చి2(ప్రజా జ్యోతి): భువనగిరి మాజీ ఎం పి బూర నర్సయ్య గౌడ్ జన్మదిన వేడుకలు యాదాద్రి భువనగిరి జిల్లా కే%శీ%ద్రంలో ని ఎంఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడసంఘము నాయకులు బూర నర్సయ్య గౌడ్ తో కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వ:హించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్సమ్ సోమన్న గౌడ్, రాష్ట్ర కోశాధికారి రేగటి నాగరాజు గౌడ్, బీసీ నాయకులు ఎన్ కుమార్ ముదిరాజ్, సంఘము జిల్లా మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

సుల్తానాబాద్ మార్చ్ 2(ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మండలం సుద్దాల, చిన్న బొంకూర్ గ్రామాలలో దాదాపు 35 లక్షల రూపాయలతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపన చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు చిన్న బొంకూరులో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి 20 లక్షల రూపాయలు, సీసీ రోడ్డు నిర్మాణానికి 5 లక్షల రూపాయలు సుద్దాల సిసి రోడ్డు నిర్మాణానికి 10 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మినపల స్వరూప ప్రకాష్ రావు ఎంపీపీ బాలాజీ రావు సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ అంతటి అన్నయ్య గౌడ్ చిలక సతీష్ దామోదర్ నాయక్ పన్నాల రాములు గుజ్జ విజయరావు ఎంపీటీసీ పకీర్ యాదవ్ మేకల పోశం యాదవ్ పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు అధికారులు పాల్గొన్నారు

ఉద్యోగుల సహకారంతోనే ఎక్సలెన్సీ అవార్డు

హుజూరాబాద్/ ప్రజా జ్యోతి : నాగార్జున డైరీ లో పనిచేస్తున్న ఉద్యోగుల అందరి సహకారంతోనే ఎక్సలెన్సీ 2024 అవార్డు వచ్చిందని నాగార్జున డైరీ అధినేత పుల్లూరి ప్రభాకర్ రావు అన్నారు. శనివారం హుజురాబాద్ లోని పరకాల క్రాస్ రోడ్ వద్ద గల నాగార్జున డైరీలో అవార్డు ప్రధానం సందర్భంగా జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత 20 ఏళ్లుగా డైరీ ప్రజలకు నిష్పక్షపాతంగా నిజాయితీతో పని చేస్తూ ప్రజల మన్ననలు పొందుతుంది అన్నారు. డైరీ నాణ్యత విషయంలో రాజి లేకుండా పనిచేస్తుందని అన్నారు. ప్రజల సహకారంతో మున్ముందు మరిన్ని సేవలందిస్తామని అన్నారు. ఎవడు రావడంలో డైరీలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి శ్రమ దాగి ఉందని అన్నారు. దీంతోపాటు నాణ్యమైన పాలు ప్రజలకు అందించడానికి ఎప్పుడూ నాగర్జున డైరీ ముందుంటుందన్నారు. అలాగే పాల నాణ్యతను మరింత లోతుగా అధ్యయనం చేయడానికి మైక్రో బయాలజీ ల్యాబ్ ను కూడా ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో డైరీ అధినేత ప్రభాకర్ సతీమణి అహల్య, నాగార్జున డైరీ డైరెక్టర్ పుల్లూరి గణేష్ రావు శృతి లతో పాటు నాగార్జున డైరీ మేనేజర్స్ కృష్ణ ప్రసాద్ సుధాకర్ రజినీకాంత్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

బీరుపూర్ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి

జాతర ఆదాయం 26 లక్షల 6 వేల 719

బీరుపూర్, మార్చి 2 (ప్రజాజ్యోతి): బీరుపూర్ మండల కేంద్రంలో కొండపై వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా 12 రోజులు అత్యంత బ్రహ్మాండంగా జరిగిన జాతరలో హుండీ టికెట్స్ ద్వారా 12,31,633 లక్షలు బంగారం మిశ్రమం 14 గ్రా: వెండి మిశ్రమం 2 కిలోల 20 గ్రాములు మొత్తం ఆదాయం 26 లక్షల 7 వేల 719 ఆదాయం వచ్చినట్లు ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మసర్తి రమేష్, ఉత్సవ కమిటీ చైర్మన్ ఏనుగంటి సామ్రాట్, ఇన్స్పెక్టర్ రవికిషన్, ముప్పాల రాంచందర్ రావు, ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ అసెంబ్లీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడకలు

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మార్చి 02, ప్రజాజ్యోతి :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐ డి ఓ సి కార్యాలయపు సమావేశ మందిరంలో డిఆర్ఓ రవీంద్రనాథ్ అధ్యక్షతన మాజీ లోక్సభ స్పీకర్ దుదిల్ల శ్రీపాద రావు గారి జయంతి ఉత్సవాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా డిఆర్ఓ రవీంద్రనాథ్ మాట్లాడుతూ శ్రీపాద రావు 1935 సంవత్సరంలో మార్చి 2న ధన్వాడ గ్రామం, కాటారం మండలం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణలో మౌళి పటేల్ రాధాకృష్ణయ్య, కమలామయి దంపతులకు జన్మించారు. ప్రాథమిక విద్య ధనవాడ గ్రామంలో పూర్తిచేసి, ఎస్ఎస్సి వరకు మంతని లోని బావ సువర్ణ చంటయ్య ఇంట్లో ఉండి పూర్తి చేశారు. ఇంటర్ డిగ్రీ హైదరాబాదులో పూర్తి చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో పంచాయతీ ఇన్స్పెక్టర్గా ఉద్యోగం చేశారు. ఆ తర్వాత నాగపూర్ లో ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో ఎల్.ఎల్.బి పూర్తి చేసి ప్రాక్టీస్ పెట్టారు. తండ్రి

మరణాంతరం సొంత ఊరికి వచ్చిన శ్రీపాదరావు వ్యవసాయమే వృత్తిగా చేసుకుని గ్రామంలో ఉన్నారు. నాయకత్వ లక్షణాలు పునికి పుచ్చుకున్న శ్రీపాదరావు రెండుసార్లు గ్రామ సర్పంచ్ గా ఎన్నుకోబడ్డారు. మహాదేవపూర్ సమితి అధ్యక్షుని గా ఎన్నికైన తర్వాత ఎల్ ఎం బి చైర్మన్ పదవికి మంథని నుండి గెలిచారు. 1984 ఎన్నికల్లో ఆయనకు కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం లభించింది. శ్రీపాదరావు విజయం సాధించారు. ఆ తర్వాత జరిగిన శాసనసభ ఎన్నికల్లో మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆయనకు అన్ని పార్టీల మద్దతు తో శాసనసభ స్పీకర్ పదవిని అధిష్టించారు. 1999 ఏప్రిల్ 13న మహదేవపూర్ మండలం అన్నారంకు తన అనుచర వర్గంతో వెళ్లి వస్తున్న క్రమంలో మార్గమధ్యంలోని అడవుల్లో ఆయన వాహనాన్ని నక్సల్స్ ఆపివేసి, ఆయనతో మాట్లాడాలని చెప్పి లోపలికి తీసుకెళ్లి కరుకు తుపాకి తూటాలతో విగత జీవున్ని చేశారు. ఆయన మరణించిన... ఇప్పటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడు అని డిఆర్ఓ రవీందర్ నాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిపాలనా అధికారి గన్యా, సహకార అధికారి ఖుర్షిద్ , డి సి హెచ్ అధికారి రవిబాబు వ్యవసాయ అధికారి బాబురావు, వెనుకబడిన తరగతుల అధికారి ఇందిరా, యువజన క్రీడల అధికారి పరంధామయ్యమరియు జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

దుద్దిళ్ల శ్రీపాదరావుకు ఘన నివాళులు

కొత్తగూడెం క్రైమ్, మార్చి 02, ప్రజాజ్యోతి :
జిల్లా ఎస్పీ గారి క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పి రోహిత్ రాజు శనివారం దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వర్గీయ శ్రీ.దుద్దిర్ల శ్రీపాదరావు జయంతి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ శ్రీ.దుద్దిళ్ల శ్రీపాదరావు సౌమ్య మనస్తత్వం గల వ్యక్తిగా ప్రజల మధ్యనే ఉ

ంటూ,వారి కష్టనష్టాలలో పాలు పంచుకొని ప్రజానాయకునిగా గుర్తింపు పొందారని వివరించారు.స్పీకర్ గా ఉన్న సమయంలో నిజాయితీ,నిరాడంబరత ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతుందని,రాష్ట్ర అభివృద్ధిలో ఆయన చేసిన కృషి ఎనలేనిదని వారిని స్మరించుకోవడం కోసం ఆయన జయంతిని జరుపుకున్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,ఎంటిఓ సుధాకర్,అడ్మిన్ ఆర్ఐ రవి,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవండి
పోస్టర్ల ద్వారా విజ్ఞప్తి చేసిన చర్ల పోలీసులు

చర్ల, మార్చి 2, ప్రజాజ్యోతి:
కాలం చెల్లిన సిద్ధాంతాలను వీడి జనజీవన స్రవంతిలో కలిసి కుటుంబ సభ్యులతో జీవితాన్ని ఆనందంగా గడపాలంటూ మావోయి పార్టీ సభ్యులకు చర్ల మండల పోలీసులు మండలంలోని పలు ప్రాంతాలలో పోస్టర్ల ద్వారా విజ్ఞప్తి

చేశారు. కుటుంబంలో తమ బాధ్యతను నిర్వర్తించకుండా కుటుంబ సభ్యుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టి మావోయిస్టు పార్టీలో ఉండి చేసేదేమీ లేదని, లొంగిపోతే కుటుంబ సభ్యులతో ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికి ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు చేస్తామని వారి స్వేచ్ఛకు, అభివృద్ధికి భరోసా ఇస్తామని పోస్టర్ల ద్వారా తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మావోయిస్టు పార్టీ తన ఉనికిని కోల్పోయిందని మనుగడ కోసమే అటవీ ప్రాంతాలలోని ఆదివాసీలను బెదిరించో భయపెట్టో మావోయిస్టు కార్యకలాపాలకు వినియోగించుకుంటున్నారని, హింసకు ప్రేరేపిస్తున్నారని, మావోయిస్టు పార్టీలో పని చేస్తున్న వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వారి రాకకై ఎదురుచూస్తున్నారని, పోలీసుల వద్దకు వచ్చిన వెంటనే ఇంటికి వెళ్ళిపోవచ్చని లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసం కల్పించే బాధ్యత తెలంగాణ ప్రభుత్వానిదేనని పోస్టర్లలో తెలిపారు. కాగా చతిస్గడ్ రాష్ట్రంలో గత కొంత కాలం క్రితం చేపట్టిన లోన్ వరాటు కార్యక్రమం సత్ఫలితాలను ఇచ్చింది. లోన్ వరాటు లో చాలామంది మావోయిస్టు గల సభ్యులు, మలేషియా సభ్యులు లొంగిపోయి తమ కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవనాన్ని గడుపుతున్నారు. తెలంగాణలో కూడా ఇదే కార్యక్రమం చేపట్టగా అప్పటి ఎస్పీ సునీల్ దత్ వద్ద పలువురు మిలీషియా సభ్యులు లొంగిపోయారు. ఇదే తరహాలో ప్రస్తుతం చర్ల పోలీసులు మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న వారికి పోస్టర్ల ద్వారా లొంగిపోవాలని విజ్ఞప్తి చేయడం సత్ఫలితాలనే ఇస్తుందని భావిస్తున్నారు.

నూతన కలెక్టరేట్ భవనంలో ఘనంగా దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు

ఖమ్మం ప్రతినిధి మార్చి 2 ప్రజా జ్యోతి
మహనీయుల జీవితాల నుంచి మనం అనేక వ్యక్తిత్వ వికాస పాఠాలను నేర్చుకోవచ్చని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్



నాయక్ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్, నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలలో పాల్గొన్నారు. దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, దుద్దిళ్ల శ్రీపాదరావు జీవిత ప్రస్థానాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మారుమూల ప్రాంతమైన ధన్వాడలో పుట్టి శాసనసభ స్పీకర్ స్థాయికి ఎదిగిన మహనీయులు దుద్దిల శ్రీపాదరావు అని, ప్రతి ఒక్కరితో మంచిగా వ్యవహరిస్తూ తన జీవితం కొనసాగించారని అన్నారు. న్యాయవాదిగా వృత్తి కొనసాగిస్తున్న సమయంలో ప్రజల ఆకాంక్షల మేరకు రాజకీయాల్లోకి వచ్చి సర్పంచ్ స్థాయి నుంచి శాసనసభ స్పీకర్ స్థాయికి ప్రజల ఆశీర్వాదంతో ఎదిగారని, నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న వ్యక్తి శ్రీపాద రావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా కోశాధికారి సత్యనారాయణ, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జీఎం ఇండస్ట్రీస్ అజయ్ కుమార్, ఏడి ఫిషరీస్ ఆంజనేయ స్వామి, కలెక్టరేట్ పరిపాలన అధికారిణి అరుణ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం మిర్చి మార్కెట్ కి మహర్దశ

ఖమ్మం ప్రతినిధి మార్చి 2 ప్రజా జ్యోతి
శనివారం సచివాలయం, హైదరాబాద్ లో రాష్ట్ర వ్యవసాయ,

మార్కెటింగ్, సహకార, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఖమ్మం మిర్చి మార్కెట్ యార్డ్ పునఃనిర్మించుటకు (మోడ్రనైజేషన్) కొరకు మార్కెటింగ్ శాఖ సంచాలకులు జి. లక్ష్మీబాయి, ఇతర అధికారులతో చర్చించడం జరిగినది. ఇట్టి విషయంలో ఖమ్మం మార్కెట్ యార్డ్ కి ప్రస్తుతం వస్తున్న మిర్చి బస్తాల రాబడి, కల్పించబడిన సదుపాయాలు, భవిష్యత్తులో రోజు వారీ గరిష్టం వచ్చే మిర్చి బస్తాల అంచనా, కల్పించాల్సిన సదుపాయాలు, ఆధునీకరణ గురించి అడిగి తెలుసుకున్నారు. మార్కెటింగ్ సంచాలకులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పై విషయాలను తెలియజేస్తూ అంచనా వ్యయ%శీ% గురించి కూల%శీ%కుశంగా వివరించడం జరిగినది. ప్రస్తుతము ప్రతి రోజు దాదాపుగా 70 నుంచి 80 వేల బస్తాల మిర్చి రాబడి మార్కెట్ యార్డ్ కి అమ్మకానికి వస్తుంది. జాతీయంగా, అంతర్జాతీయంగా వివిధ రకాలుగా మిర్చి వాడకం పెరగనున్నదం చేత భవిష్యత్తు కాలంలో మిర్చి పంట విస్తీర్ణం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది.

దాదాపు 2 లక్షల బస్తాలు వరకు కూడా కొనుగోలు అమ్మకాలు సజావుగా ఎటువంటి ఆటంకం లేకుండ వసతులు కల్పించే విధంగా మార్కెట్ ని ఆధునీకరించాలని తెలియజేయడం జరిగింది. అన్నీ విషయాలు చర్చించిన పిదప ప్రస్తుతం ఉన్న మార్కెట్ యార్డ్ ని పూర్తి స్థాయిలో ఆధునిక హంగులతో రైతులు, వ్యాపారస్తులు, ఎగుమతిదారులు, ఇతర మార్కెట్ వినియోగదారుల అవసరాలు తీర్చే విధంగా 16.80 ఎకరాల విస్తీర్ణంతో పునః నిర్మించడానికి నిర్ణయించడం జరిగినది.
ఇట్టి పునః నిర్మాణానికి దాదాపు రూపాయలు 102.00 కోట్లు ఖర్చు కాగలదని ఇంజనీరింగ్ విభాగం ప్రాథమికంగా అంచనా వేయడం జరిగింది. ఇట్టి పనిని ప్రస్తుత మిర్చి మార్కెటింగ్ సీజన్ ముగిసేలోపే అనగా మే మొదటి వారంలోగా డిజైన్ లు తయారుచేసి టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పని మొదలు పెట్టాల్సిందిగా మంత్రి, అధికారులను ఆదేశించారు. మార్కెట్ కమిటీ ఆర్థిక స్థితిగతులను పరిగణలోనికి తీసుకొని పునఃనిర్మాణ పనులు అన్నీ ఒకేసారి కాకుండా దశల వారీగా పనులు పూర్తి చేయుటకు కాలపరిధితో కూడిన రోడ్ మ్యాప్ వేసుకోవాల్సిందిగా మంత్రి సూచించారు.

అంగవైకల్యం లేని భావి భారత పౌరులను తయారు చేయడమే లక్ష్యం
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి సుబ్బారావు.

ఖమ్మం ప్రతినిధి మార్చి 02 ప్రజా జ్యోతి.
జిల్లా లో పల్స్ పోలియో ఇమ్యూనైసేషన్ కార్యక్రమం జరుపుటకు తగిన ప్రణాళికలను తయారుచేసి అమలుపరుస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ వి.

సుబ్బారావు తెలిపారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గల అన్ని గ్రామాలను కలిపి ప్రణాళిక రూపొందించి తద్వారా జిల్లా ప్రణాళిక ను తయారు చేసి అమలు చేసి (0-5) సంవత్సరాల పిల్లలందరికి పోలియో చుక్కలు అందిస్తామని చెప్పారు. ప్రతి గ్రామంలో బూత్ ఏర్పాటు చేసి పిల్లలు మిస్ కాకుండా 100% పోలియో చుక్కలు వేస్తామని అన్నారుఈ కార్యక్రమం కొరకు జిల్లా లో జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ మీటింగ్ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని శాఖల (విద్య, ఐ సీ డి ఎస్ పంచాయతీరాజ్, వెలుగు రెవిన్యూ అన్ని సంక్షేమ శాఖలు, ఐ ఎం ఏ మరియు ఎన్ సీ సీ, లయన్స్, రోటరీ, రెడ్ క్రాస్ శాఖల) సహకారంతో కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని అయన అన్నారు. తేది 3/3/2024 న బూత్ యాక్టివిటీ,4/3/2024మరియు 5/3/2024 న గృహ సందర్శన కార్యక్రమం ద్వారా పిల్లలు అందరికి పోలియో చుక్కలు అందించనున్నట్లు తెలిపారు అలాగే జిల్లాలో (0-5) సంవత్సరాల పిల్లలు 1,30,747 మంది ఉన్నారని, గృహాలు 4,28,544 ఉన్నాయని, వీరి కోసం 950 పోలియో బూత్ లు, మొబైల్ టీమ్స్ 30, ట్రాన్సిస్ట్ పాయింట్స్ 30 ఏర్పాటు చేశామని,వీటిలో తగిన సిబ్బంది ని నియమి%శీ%చామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని పరిశీలించుటకు 95 రూట్ సూపెర్వైసర్స్ ను ఏర్పాటు చేసి బూత్ యాక్టివిటీ మరియు గృహ సందర్శన ద్వారా పిల్లలందరికి వేసే విదంగా తగు సూచనలను ఇచ్చామని చెప్పారు. అలాగే వాక్సిన్ ను,వాక్సిన్ కారియరు, కోల్డ్ బాక్స్,ఐ ఈ సీ మెటీరియల్, మార్కర్ పెన్స్, మరియు టాలీ షీట్స్, రిపోర్టింగ్ ఫార్మెట్స్ మొదలయిన వస్తువులన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపించి, కార్యక్రమాన్ని అమలు చేయటానికి సిద్దంగా ఉన్నామని చెప్పారు. పిల్లలకు పోలియో చుక్కలు అందించటానికి సమాజంలో ప్రతి ఒక్కరు, ముఖ్యంగా తల్లి తండ్రులు, వివిధ రాజకీయ నాయకులు, యూత్ సభ్యులు, మహిళ ప్రతినిధులు మరియు వివిధ ప్రభుత్వ శాఖలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి అంగవైకల్యం లేని భావి భారత్ పౌరులు ను తయారు చేసి ఖమ్మం జిల్లా ను ఆదర్శవంతంగా తీర్చి దిద్దాలని ఆయన కోరారు. ఈరోజు పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా స్థానిక పెవిలియన్ గ్రౌండ్ నుంచి జిల్లా ఆసుపత్రి వరకు భారీ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ వి సుబ్బారావు గారు జండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు వివిధ ట్రైనింగ్ స్కూల్ నర్సింగ్ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు అలాగే కళాకారుల బృందం డిపిఆర్ఓ గారి ఆధ్వర్యంలో పాటలు పాడుతూ, నృత్యాలు వేస్తూ పోలియో కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించారు అనంతరం ఆ భారీ ర్యాలీ స్థానిక ప్రభుత్వాసుపత్రి చేరుకున్న వెంటనే అక్కడ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని లో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని అందరూ 0-5 సం. ల పిల్లల్ని మిస్ కాకుండా అందరికీ పోలియో చుక్కలు వేసే విధంగా కృషి చేయాలని అలాగే కేటాయించిన సిబ్బంది అందరూ విధుల్లో పాల్గొని వారందరూ ప్రతి 0-5 సం. ల పిల్లలందరికీ రెండు చుక్కలు వేసే విధంగా చూడాలని ఖమ్మం జిల్లా ను అంగవైకల్యాం లేని జిల్లాగా మార్చి భావి భారత పౌరులను తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమ అధికారి డాక్టర్ ప్రమీల,ఐ.ఎం. ఎ. ప్రెసిడెంట్ డా. నారాయణ రావు, డెమో కాశీనాథ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

వేగవంతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం

- అనతికాలంలోనే పల్లె పల్లెకు రహదారుల సౌకర్యం ఆవిష్కృతమవుతుంది
- పాల్వంచ ఏజెన్సీ గ్రామాలకు సకల సౌకర్యాలు కల్పించే వరకు విశ్రమించను
- కోటి 45 లక్షల రూపాయల నిధులతో పాల్వంచ మండలంలో అభివృద్ధి పనులు చేపట్టాం
- వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

పాల్వంచ, మార్చి 02, ప్రజాజ్యోతి :
అత్యంత వేగవంతంగా నియోజవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం పాల్వంచ మండల పరిధిలోని ఏజెన్సీ గ్రామాలైన చంద్రాల గూడెం, రేకులగూడెం, మల్లారం, ఉల్వనూర్, సత్యనారాయణపురం, యానంబైల్, ప్రభాత్ నగర్, ఇల్లందు పాడు తండా, సూరారం, సోమలగూడెంలలో కోటీ 45 లక్షల రూపాయల ఎన్ఆర్జిఎస్ విధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ.. అనతికాలంలోనే పల్లె

పల్లెకు రహదారుల సౌకర్యం కల్పించేందుకు ప్రణాళిక రచించామని అన్నారు. తనపై నమ్మకంతో ఓట్లేసి గెలిపించిన ఏజెన్సీ ప్రజల సకల సౌకర్యాలు కల్పించేంత వరకు విశ్రమించను హామీ ఇచ్చారు. పదికాలాల పాటు అభివృద్ధి పనులు నిలిచి ఉండేలా చేపట్టాలని, నిర్మాణాల్లో ఎలాంటి నాణ్యత లోపించినా ఉపేక్షించేదిలేదని, అధికారులు తరచుగా పనులు పర్యవేక్షించాలని సూచించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో రోడ్లు, డ్రైనేజిలు, కల్వర్టులు, ఇతర అభివృద్ధి నిర్మాణాలు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల మౌలిక అవసరాలైన రోడ్లు, డ్రైనేజీలు, త్రాగు నీరు, విద్యుత్ వంటి సౌకర్యాలు కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. గతం కంటే మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నుంచి పెద్ద మొత్తంలో నిధులు రాబట్టేందుకు ఇప్పటికే ప్రణాళిక రూపొందించామని అన్నారు. అందరి సహకారంతో అభివృద్ధి చేసుకున్నామని, మరింత అభివృద్ధి సాదించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రతి గ్రామానికి, వార్డుకు కనీస మౌలిక వసతులు కల్పించడంతో పాటు, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాష, జెడ్పీటీసీ బరిపాటి వాసు, ఎమ్మార్వో, ఎంపీడీవో, పంచాయతీ రాజ్ డీఈ, సిడిపిఓ, రూరల్ ఎస్సై, సిపిఐ నాయకులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు ఉప్పుశెట్టి రాహుల్ గుండాల నాగరాజు, చినగారపు శ్రీనివాసరావు, మన్నెం వెంకన్న కొత్త సురేష్, వైయస్ గిరి ఎస్ కే పాషా, హరీష్, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, ఎర్రంశెట్టి ముత్తయ్య, కొండా వెంకన్న, కొత్తపల్లి సోమయ్య, పైడిపల్లి దుర్గమహేష్, ఎంపీటీసీలు మాజీ సర్పంచులు, విద్యుత్ శాఖ అధికారులు, ఫారెస్ట్ శాఖ అధికారులు, గ్రామ పంచాయతీలో స్పెషల్ ఆఫీసర్లు, మిషన్ భగీరథ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అరుదైన వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి: సీఈవో ప్రొఫెసర్ ముత్యాల రామయ్య.

ఖమ్మం మార్చి, 2 ప్రజా జ్యోతి.
అరుదైన వ్యాధులపై అవగాహన కలిగివుండాలని ఇండియన్ ఆర్గనైజేషన్ ఫర్ రేర్ డీసీజేస్ అధ్యక్షులు, సిఇఓ ప్రొ. ముత్యాల రామయ్య అన్నారు. నేడు (ఆదివారం) స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ (ఐఎంఏ) లో అరుదైన వ్యాధులపై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సదస్సు ఉ. 9.30 గంటల నుండి మ. 1.30 గంటల వరకు జరుగుతుందని ఆయన అన్నారు. ఇట్టి సదస్సును రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వర రావు ప్రారంభిస్తారని, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్,

వైద్యాధికారులు, నిపుణులు ఈ సదస్సులో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సదస్సులో పాల్గొని, నిపుణులతో అరుదైన వ్యాధులపై ఆలోచనలు పంచుకోవడానికి, వనరులు, సహాయక సేవల గురించి తెలుసుకోవడానికి మంచి అవకాశం లభిస్తుందని, ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని ప్రొ. ముత్యాల రామయ్య అన్నారు.

మరో 800 మె.వా సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు సింగరేణి సన్నాహం..

రాజస్థాన్ లో 500 మెగావాట్ల సోలార్ ప్లాంటు కు ప్రాజెక్ట్ రిపోర్ట్ కు ఆదేశం .

తక్కువ ధరలో విద్యుత్ ఉత్పత్తికి కృషి చేయాలి: సిఅండ్ఎండి బలరామ్

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో , మార్చి 02, ప్రజాజ్యోతి:
ఇప్పటికే కంపెనీ వ్యాప్తంగా 234 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసిన సింగరేణి సంస్థ త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో భారీ జలాశయాలపై సుమారు 800 మెగా వాట్ల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి సంసిద్ధంగా ఉందని సింగరేణి చైర్మన్ మరియు ఎండి శ్రీ ఎన్.బలరాం పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఆయన సింగరేణి విద్యుత్ విభాగం పై డైరెక్టర్ ఈ అండ్ ఎం. శ్రీ డి.సత్యనారాయణ రావుతో పాటు ఇతర ఉన్నతాధికారులతో శనివారం నాడు ప్రత్యేక సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కంపెనీ వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా కొత్తగా సింగరేణి సంస్థ చేపట్టనున్న సోలార్ విద్యుత్తు ప్రాజెక్టులపై చర్చించారు. సోలార్ విద్యుత్తు పెంపుదలకు కృషి చేయాలని ఇటీవల రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు పిలుపునిచ్చిన నేపథ్యంలో భారీ జలాశయాలైన లోయర్ మానేరు డ్యాం పైన 300 మెగావాట్ల నీటిపై తేలియాడే సోలార్ ప్లాంట్, మల్లన్న సాగర్ జలాశయం పైన 500 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను ఏర్పాటుకు తగు సన్నాహ చర్యలుతీసుకోవాలని సంస్థ చైర్మన్ మరియు ఎండి శ్రీ ఎన్.బలరామ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

లోయర్ మానేర్ డ్యాం పై 300 మెగా వాట్ల సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన డిపిఆర్ సిద్ధంగా ఉంది కనుక దీనిపై రాష్ట్ర ప్రభుత్వ

అనుమతితో నిర్మాణం చేపట్టడానికి కంపెనీ సిద్ధంగా ఉందన్నారు. కాగా మల్లన్న సాగర్ జలాశయంపై ఏర్పాటు చేయ తలపెట్టిన రెండు 250 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు సంబంధించి డిపిఆర్ ను వెంటనే రూపొందించాలనీ ఆయన అధికారులను ఆదేశించారు.

రాజస్థాన్ రాష్ట్రంలో సింగరేణి ఏర్పాటు చేయతలపెట్టిన 500 మెగావాట్ల సోలార్ ప్లాంట్ కు సంబంధించిన కార్యాచరణ పైకూడ ఆయన సమీక్షించారు. దీనిపై రూపొందించిన డిపిఆర్ పై మరింత లోతుగా అధ్యయనం జరపాలని, తక్కువ ధరకే విద్యుత్ ఉత్పత్తి జరిగే విధంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని, తద్వారా విద్యుత్ పంపిణీ సంస్థలు సింగరేణి సోలార్ విద్యుత్తును ఎక్కువగా కొనే అవకాశం ఉంటుందన్నారు. మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద గల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్ర పనితీరుపై కూడా ఆయన ఈ సందర్భంగా సమీక్షించారు. ప్రస్తుత 1200 మెగావాట్ల ప్లాంటుకు అదనంగా అదే ప్రాంగణంలో నిర్మించ తలపెట్టిన 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్రానికి సంబంధించిన టెండర్ ప్రక్రియ త్వరగా పూర్తిచేసి నిర్మాణం ప్రారంభించాలని అధికారులను కోరారు. ఇటీవల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి శ్రీ అమృత లాల్ మీనా ఇదే ప్రాంగణంలో 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ ప్లాంట్ తో పాటు మరో ఎనిమిది వందల ప్లాంట్ ను కూడా నిర్మించే అవకాశాలను పరిశీలించాలని సూచించారని .కనుక దీనికి సంబంధించి సాధ్యాసాధ్యాలపై వెంటనే ఒక నివేదిక సమర్పించాలని చైర్మన్ ఆదేశించారు. వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా రాష్ట్రంలో పవన విద్యుత్ కేంద్రాల ఏర్పాటు చేయటానికి అవకాశం గల ప్రాంతాలను సందర్శించాలని, దీనికి సంబంధించి ఒక నివేదికను కూడా రూపొందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి సత్యనారాయణ రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బసివి రెడ్డి, జనరల్ మేనేజర్ సివిల్ సూర్యనారాయణ ,మేనేజర్ సోలార్ జానకిరామ్, చీఫ్ ఆఫ్ పవర్ ఎన్ వి కే వి రాజు, చీఫ్ ఓ అండ్ ఎం జే ఎన్ సింగ్. డీజీఎంలు వేణుగోపాల్, సిహెచ్ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా రెవెన్యూ అధికారిణిగా రాజ్యలక్ష్మి

నల్గొండ మార్చి 02(ప్రజాజ్యోతి): నల్గొండ జిల్లా రెవెన్యూ అధికారిణిగా నియమితులైన డి.రాజ్యలక్ష్మి శనివారం డి ఆర్ ఓ గా బాధ్యతలను స్వీకరించారు. డి ఆర్ ఓ గా పదవి

భాధ్యతలు చేపట్టిన రాజ్యాలక్ష్మికి కలెక్టరేట్ ఏ ఓ మోతిలాల్, విభాగాల అధిపతులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం నూతన డి ఆర్ ఓ రాజ్యలక్ష్మి జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన ను మర్యాదపూర్వకాకంగా కలిసి మొక్కను అందజేశారు.

సదరం పత్రాలకు స్లాట్ బుకింగ్ చేసుకోవాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి,02.(ప్రజాజ్యోతి): సదరం ధ్రువీకరణ పత్రాలకు అర్హులైన వారు ఈ నెల 3వ తేదీ నుండి స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. స్లాట్ బుక్ చేసుకున్న దివ్యాంగులకు వైకల్య పరీక్షలను మార్చి 6, 20 తేదీలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 13, 27 తేదీలలో రెన్యువల్స్ కు స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. కొత్తగా సదరం సర్టిఫికెట్ పొందవలసినవారు ముందుగా సమీపంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లచే వైకల్య నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలన్నారు. స్లాట్ బుకింగ్ కొరకు మీసేవ లో చార్జి క్రింద 35 రూపాయలు చెల్లించవలసి ఉంటుందన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 2(ప్రజా జ్యోతి): మహబూబాబాద్ జిల్లా పరిధిలోని 11 కె.వి లైన్ విద్యుత్ తీగల కు చెట్లు కొమ్మలు అల్లుకుంటున్నా కారణంగా వాటిని తొలగించేందుకు మహబూబాబాద్ పట్టణంలోని పలు ఖాళీలలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పట్టణ ఏ ఈ నవ్యశ్రీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు పట్టణంలోని కొండపల్లి గోపాలరావు నగర్ ఎంపీ కార్యాలయం కృష్ణ కాలనీ సిగ్నల్ కాలనీ భద్రన్న కాలనీ విక్రమ్ కాలనీ తాళ్లపూస పెళ్ళి రోడ్డు నందమూరి నగర్ లెనిన్ నగర్ భద్రన్న కాలనీ జగన్ కాలనీ బీసీ కాలనీజర్లలిస్టు కాలనీ ఉదయం 8గంటల నుండి విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏ ఈ నవ్య శ్రీ తెలిపారు వినియోగదారులు సహకరించాలని ఆమె కోరారు.

శివ స్వాముల మహా పడిపూజ

దేవరకద్ర, మార్చి 2 (ప్రజా జ్యోతి) రాచాల, అడ్డాకుల గ్రామాలలో శనివారం శివస్వాములు మహాపడిపూజా కార్యక్రమం నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి

బండారి శాంతికుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం శివస్వాములు భజనలతో గ్రామంలో ఊరేగిస్తూ పాదయాత్రగా శ్రీశైలం బయలుదేరారు. ఈ కార్యక్రమంలో పిల్లి సూర్యనారాయణ , రమేష్, మఠం మయూరనాథ్, హరికృష్ణ చెన్నకేశవులు, బీముడు, సురేష్, బాలరాజ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

దళిత విద్యార్థిని కాల్చి చంపిన వారిపై చర్యలు తీసుకోవాలి

మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు హనుమంతు

దేవరకద్ర, ఫిబ్రవరి 2, (ప్రజా జ్యోతి) ఉత్తరప్రదేశ్ లో 17 సంవత్సరాల దళిత విద్యార్థిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో బోర్డు తన గ్రామంలో ఏర్పాటు చేసినందున పోలీసులు ఆ విద్యార్థిని

కాల్చి చంపడం చాలా దారుణమని, వెంటనే విద్యార్థినిని కాల్చి చంపిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని అడ్డాకుల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు హనుమంతు శనివారము ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అనంతరం అడ్డాకుల డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మోహన్, రామన్న పాల్గొన్నారు.

వాణిజ్య నౌకలే లక్ష్యంగా హూతీ తిరుగుబాటుదారుల దాడులు

నీట మునిగిన తొలి వాణిజ్య నౌక

న్యూఢిల్లీ,మార్చి2: వాణిజ్య నౌకలే లక్ష్యంగా యెమెన్‌కు చెందిన హూతీ తిరుగుబాటుదారులు దాడులకు తెగబడుతోన్న విషయం తెలిసిందే. ఫిబ్రవరి 18న బాబ్-అల్-మండెబ్ జలసంధి వద్ద దాడికి గురైన ఓ వాణిజ్య నౌకతాజాగా ఎర్ర సముద్రం లో మునిగిపోయింది. ప్రపంచ వాణిజ్యానికి కీలకమైన ఈ జలమార్గంలో నెలలతరబడి సాగుతోన్న దాడుల్లో మునిగిపోయిన మొదటి ఓడ ఇదే. యెమెన్ ప్రభుత్వం, ప్రాంతీయ సైనిక అధికారి ఈవిషయాన్ని ధ్రువీకరించారు.బలీజ్ దేశపు జెండాతో వెళ్తున్న 'ఎంవీ రూబీమర్'పై దాడి జరిగిన 12 రోజులకు సిబ్బంది వదిలిపెట్టేశారు. దాన్ని ఓడరేవుకు తరలించేందుకు ప్రణాళికలూ రూపొందించారు. అయితే.. నౌక క్రమంగా ఉత్తరం వైపు కొట్టుకుపోయి నీట మునిగింది. ఇదిలాఉండగా.. ఎర్ర సముద్రంలో హూతీలు దాడులను ఆపకపోవడంతో అగ్రరాజ్య సంకీర్ణ సేనలు ఇటీవల నాలుగోవిడత వైమానిక దాడులను చేపట్టాయి. అమెరికా, బ్రిటన్ యుద్ధ విమానాలు మొత్తం ఎనిమిది ప్రదేశాల్లోని 18 లక్ష్యాలను ధ్వంసం చేశాయి.

బాబోయ్ మా కాలనీ శుభ్రం చేయండి

కోదండ రామాపురం గ్రామపంచాయతీ కాలనీ వాసుల వేడుకోలు

మునగాల మార్చి 2 (ప్రజా జ్యోతి): మునగాల మండలం కోదండరాంపురం గ్రామపంచాయతీ పరిధిలోని

హరిజనవాడలో నీరు లేక ఎక్కడి చెత్త అక్కడ పేరుకుపోయి, మురికి కాలువల వాసనతో ఈగలు, దోమలతో సతమతమవుతున్న కాలనీవాసులు. గడిచిన రెండు నెలల నుండి కాలనీలో ఎక్కడ చెత్త అక్కడ పేరుకుపోయిందని శుభ్రం చేయడం లేదని పెంటదిబ్బల మారిదిగా చెత్త మారిందని డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయడం లేదని దాని వలన కాలువ మురుగు వాసన వచ్చి అందులో దోమలు చేరి కాలనీవాసులంతా ఇబ్బంది పడుతున్నారని దీనిపై గ్రామపంచాయతీ సెక్రటరీకి ఎన్నిసార్లు వినతి పత్రం ఇచ్చిన పట్టించుకోవట్లేదు అని, పట్టించుకోకపోగా అప్లికేషన్ పెట్టిన వారిపై దౌర్జన్యంగా దాడులు గ్రామ సెక్రెటరీ చేయిస్తున్నారని ఈ విషయమై మునగాల ఎంపీడీవో, ఎంఆర్ఓ, స్పెషల్ ఆఫీసర్లకు సమాచారం ఇచ్చిన చేపిద్దాం అని మాట దాటవేస్తున్నారు ,తప్ప ఎలాంటి పనులు చేయట్లేదని ఇలాంటి అధికారులపై జిల్లా కలెక్టర్ స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

స్నేహా చికెన్ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలి

పెద్దమందడి మండలం వెల్టూరులో 1.25 ఎకరాలు కబ్జా..

శంకరసముద్రం నుంచి డెడ్ స్టోరేజీ వాడుకుంటున్న కంపెనీ..

అయిదు నెలల క్రితమే ముగిసిన నీటి తరలింపు అగ్రిమెంట్ గడువు...

భూకబ్జాలు, జలదోపిడీతో దౌర్జన్యం...

జల, వాయు కాలుష్యంతో ఇబ్బంది పడుతున్న జనం..

కలుషితమైన నీరు తాగి పలువురికి క్యాన్సర్...

ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న కంపెనీని మూసివేయాలి...

రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు....

బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

దేవరకద్ర, మార్చ్ 2 (ప్రజా జ్యోతి) ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ, భూ కబ్జాలు, జల దోపిడీతో దౌర్జన్యం చేస్తూ, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న స్నేహ చికెన్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల

యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ విషయంపై శనివారం హైదరాబాదులోని నాంపల్లిలో ఉన్న రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేశారు. ఈ సంధర్భంగా రాచాల మాట్లాడుతూ మహబూబ్ నగర్, వనపర్తి జిల్లాల సరిహద్దు ప్రాంతంలో కొన్నేళ్ల క్రితమే స్నేహా చికెన్ ఫౌల్ట్రీ పరిశ్రమను స్థాపించారని, చిన్నగా ప్రారంభమైన ఈ కంపెనీ ఇప్పుడు తన పరిధిని విస్తృతం చేసుకున్నదన్నారు. పెద్దమందడి మండలం వెల్టూరు శివారులోని 22/1 సర్వే నెంబర్‌లో ప్రభుత్వ భూమిని స్నేహ చికెన్ పరిశ్రమ ఆక్రమించి, అక్కడ కొన్ని నిర్మాణాలు కూడా చేపట్టిందని, గతంలో ఎన్నోసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వెల్టూర్ గ్రామస్తులు ఇటీవల వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తీసుకురావడంతో భూ ఆక్రమణలపై విచారణ చేసి నిజానిజాలు తేల్చాలని రెవెన్యు అధికారులను ఆదేశించటంతో పాటు అధికారులు సర్వే నిర్వహించి రికార్డులు పరిశీలించిన తర్వాత వెల్టూరు శివారులోని సర్వే నెంబర్ 22/1లో 1.25 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని నిర్ధారించి, ప్రభుత్వ భూమిని ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను ఎందుకు తొలగించకూడదో వివరణ ఇవ్వాలని స్నేహా చికెన్ కంపెనీ ఎం.డి రాంరెడ్డికి నోటీసులు జారీ చేశారని గుర్తు చేశారు.

తాగునీటికి ఇబ్బందులున్నా.....కంపెనీకి నీళ్ళా?

స్నేహా చికెన్ కంపెనీ భీమా రెండో దశలో అంతర్భాగంగా నిర్మించిన శంకర్ సముద్రం రిజర్వాయర్ నుంచి రోజుకు 10 లక్షల లీటర్ల చొప్పున కంపెనీ, అలాగే అందులో ఉండే క్వార్టర్స్ గృహ అవసరాలకు తరలించుకునేందుకు అనుమతి తీసుకున్నదని, ఈ నీటి తరలింపు సంవత్సరంలో 0.01289 టీఎంసీలను మించకూడదనే నిబంధన ఉందని, 2018 సెప్టెంబర్ 25న అయిదు సంవత్సరాల కాలపరిమితికి అనుమతి తీసుకోగా 2023 సెప్టెంబర్ 25 నాటికి ఆ అగ్రిమెంట్ గడువు కూడా పూర్తయ్యిందని తెలిపారు. నిబంధనల ప్రకారం అగ్రిమెంట్ గడువు ముగిసిన తర్వాత తిరిగి అనుమతి పొందే వరకు నీటిని వినియోగించకూడదని, గడువు ముగిసిన తర్వాత ఇప్పటికీ స్నేహా కంపెనీ దౌర్జన్యంగా నీటిని తరలిస్తోందని ఆరోపించారు. తాగునీటికి నీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పట్టించుకోకుండా, ప్రభుత్వ నిభందనలు పాటించకుండా, నీటిని దౌర్జన్యంగా పరిశ్రమకు తీసుకెళు న్నారని మండిపడ్డారు.

పర్యావణానికి తూట్లు..

గత ప్రజాప్రతినిధుల అండదండలతో స్నేహ కంపనీ యాజమాన్యం రెచ్చిపోయిందని, పర్యావరణ నిబంధనలకు తూట్లు పొడుస్తూ, స్నేహ ఫార్మ్ నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలు పొలాలలో వదలడంతో అవి పెద్దమునగల్ చేడు వాగులో కలిసి కలుషితమై సరళసాగర్ మీదుగా రామన్‌పాడు డ్యామ్‌లోకి వెళ్తున్నాయని వివరించారు. రామన్‌పాడు డ్యామ్ నుంచి సరఫరా అయ్యే కలుషితమైన నీరు తాగి పలువురు క్యాన్సర్, ఇతర రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిభందనలకు తూట్లు పొడుస్తూ ప్రజల జీవితాలలో చెలగాటమాడుతున్న స్నేహ కంపెనీని మూసివేయాలని డిమాండ్ చేశారు.

ఉపాధి విషయంలో కుడా వివక్షే..

పరిశ్రమ స్థాపన కొసం అన్ని వర్గాల రైతులతో భూములు తీసుకొన్న యాజమాన్యం, తమ పరిశ్రమ నుంచి వచ్చే చికెన్ ను అందరికీ అమ్ముకుంటున్న యాజమాన్యం, ఉపాధి అవకాశాలు కల్పించే విషయంలో మాత్రం తమ వర్గాలకే మంచి ఉద్యోగాలు కల్పిస్తూ, పేద వర్గాలను విస్మరిస్తూ అరకొర అవకాశాలు కల్పిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రజా సైన్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాజ్ కుమార్, ఉపాధ్యక్షుడు రాజు, నాయకులు ప్రసాద్ నాయుడు, రామచంద్రయ్య చారి, తెట్టేబావి ప్రసాద్, అనుదీప్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ఆర్టీసీకి జాతీయస్థాయి అవార్డుల పంట

మొదటిపేజీ తరువాయి..

అవార్డులు గెలుచుకోవడం పట్ల రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. సిబ్బంది నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేయడం వల్లే సంస్థకు ఈ పురస్కారాలు దక్కాయని ఆయన అన్నారు. అవార్డులు వచ్చేలా కృషిచేసిన ఆర్టీసీ అధికారులు, సిబ్బందిని

అభినందించారు. నేషనల్ బస్ ట్రాన్స్‌పోర్ట్ ఎక్స్‌లెన్స్ అవార్డులను గెలుచుకోవడంతో ప్రజా రవాణా వ్యవస్థలో టీఎస్ఆర్టీసీ దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. సంస్థ అభివృద్ధికి, ప్రయాణికులకు మెరుగైన, నాణ్యమైన సేవలందించేందుకు అధికారులు, సిబ్బంది చేస్తున్న కృషికి ఈ అవార్డులు చిహ్నమని ఆయన తెలిపారు. 2022-23లో రహదారి భద్రత, ఇంధన సామర్థ్య నిర్వహణ, సిబ్బంది సంక్షేమం, సాంకేతికత వినియోగం తదితర కేటగిరీల్లో ఈ పురస్కారాలు దక్కాయి. రహదారి భద్రత, ఇంధన సామర్థ్య నిర్వహణలో ప్రథమ, అర్బన్ విభాగంలో ద్వితీయ బహుమతిని సంస్థ కైవసం చేసుకుంది. సిబ్బంది సంక్షేమం, ఉత్పత్తి కేటగిరీలో ప్రథమ, సాంకేతికత ద్వారా ప్రయాణికులకు మెరుగైన సేవలందించినందుకు మరో ప్రథమ బహుమతిని సొంతం చేసుకుంది. ఐదు అవార్డులను న్యూఢిల్లీలో ఈ నెల 15న టీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులకు అందజేయనున్నట్టు ఏఎస్ఆర్‌టీయూ ప్రకటించింది. జాతీయ స్థాయి అవార్డులు గెలుచుకోవడం పట్ల రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. సిబ్బంది నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేయడం వల్లే సంస్థకు ఈ పురస్కారాలు దక్కాయన్నారు. అవార్డులు వచ్చేలా కృషి చేసిన అధికారులు, సిబ్బందిని అభినందించారు. టీఎస్ఆర్టీసీ దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. సంస్థ అభివృద్ధికి, ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు అధికారులు, సిబ్బంది చేస్తున్న కృషికి ఈ అవార్డులు నిదర్శనమని పేర్కొన్నారు.

మేడిగడ్డపై ముందే ఎందుకు మేల్కోలేదు

మొదటిపేజీ తరువాయి..

కుంగిపోతుంది. ఇంజినీర్లు, నిపుణుల సూచనల కోసం ప్రభుత్వం వేచిచూస్తుందని శ్రీధర్‌బాబు తెలిపారు. రాజకీయంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు సందర్భనకు కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు వెళ్లాయని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ప్రాజెక్ట్ సందర్భనలో కనీసం భూ నిర్వాసితుల సమస్యలపై ఎందుకు మాట్లాడ

లేదన్నారు. మేడిగడ్డ నష్టానికి కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలో ఉండగా కాళేశ్వరం ప్రాజెక్ట్ రక్షణ, మరమ్మత్తుల కోసం చర్యలు ఎందుకు చేపట్టలేదో కేటీఆర్ ప్రజలకు చెప్పాలన్నారు. ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందలేన్నారు. ప్రాజెక్ట్ రక్షణ చర్యలపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఇంజినీర్ల సూచనలతో ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. విడతల వారీగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. మంథని వద్ద రెండు జిల్లాలో పరిధిలో గోదావరిపై బ్రిడ్జి నిర్మిస్తున్నామన్నారు.

కంటోన్మెంట్ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగింత!

మొదటిపేజీ తరువాయి..

నిర్మాణం ద్వారా ప్రజలకు చాలా సౌకర్యం కలగనుంది. మౌలికవసతుల కల్పన ద్వారా ప్రజాజీవనాన్ని సులభతరం చేసేందుకు గత పదేళ్లుగా ప్రధానమంత్రి మోదీ దేశ ప్రజలకు అందిస్తున్న గ్యారంటీకి ఇదొక ఉదాహరణ అంటూ కొనియాడారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. కంటోన్మెంట్ బోర్డు భూములు ఇచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు కేంద్ర మంత్రి. అసలు జంటనగరాల్లో కంటోన్మెంట్ కలహం ఈ నాటిది కాదు. ఏళ్లుగా అక్కడి ప్రజలు నరకం చూస్తున్నారు. ఎప్పుడూ రోడ్లు మూస్తారో తెలియదు. ఎప్పుడు తెరుస్తారో తెలియదు. వాళ్లు చెప్పిందే శాసనం. చేసిందే శాసనం అన్నట్టుగా ఉంటుంది పరిస్థితి. కంటోన్మెంట్ రోడ్లు తెరిస్తే భాగ్యం.. లేదంటే చుట్టుపక్కల జనాల దౌర్భాగ్యం. కంటోన్మెంట్ రహదారులు తెలిచి ఉంటే%బా% ఎర్లీ జర్నీ%బా% లేదంటే లేట్ జర్నీ. దీనికి అలవాటు పడిపోయారు జనం. గతంలో కంటోన్మెంట్ ఏరియాపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల మధ్య మాటల తూటాలు సైతం పేలాయి. దాదాపు 10వేల ఎకరాలు విస్తరించిన కంటోన్మెంట్ ఏరియాలో మూడు వేల ఎకరాల స్థలంలో సాధారణ ప్రజలు నివాసం ఉంటున్నారు. మిగతా ఏడు వేల ఎకరాల స్థలం ఆర్మీ, రైల్వే, కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలో ఉంటుంది. రోజు లక్ష మంది వరకు కంటోన్మెంట్ రోడ్ ద్వారా ప్రయాణం చేస్తుంటారు. నగరం నడిబొడ్డున ఉన్నా%బా% అభివృద్ధికి మాత్రం చాలా ఉన్నామని కంటోన్మెంట్ పరిసర ప్రజలు చెబుతున్నారు. ప్రజా సమస్యలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ముందుకొచ్చింది. కంటోన్మెంట్ పరిధిలోని భూములను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. అధికారంలోకి వచ్చిన క్షణం నుంచి పదేళ్ల పాటు ప్రజల ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు బీఆర్ఎస్ చేసిన సుదీర్ఘ పోరాటం ఫలించడం సంతోషంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్-కరీంనగర్ రాజీవ్ రహదారి, హైదరాబాద్-నాగపూర్ జాతీయ రహదారి రూట్లలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి రక్షణ శాఖ భూములు ఇవ్వడానికి కేంద్రం పచ్చజెండా ఊపడం పట్ల కేటీఆర్ హర్షం

వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికీ బీఆర్ఎస్ పార్టీ సాధించిన విజయమని గుర్తుచేశారు. గత ఏడాది జూలై 31న జరిగిన కేబినెట్ సమావేశంలో కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం వీటిపై నిర్ణయం తీసుకుందని, దానికి అనుగుణంగా కేంద్రం ఆమోదం తెలపడం హర్షించదగ్గ పరిణామమని పేర్కొన్నారు. గతంలోనే రక్షణశాఖ తమ ఆధీనంలోని 33 ఎకరాలను కేటాయించిందని, ఇప్పుడు మరో 150 ఎకరాలను కూడా అప్పగించేందుకు ముందుకు రావడంతో స్కైవేల నిర్మాణానికి ఉన్న అన్ని అడ్డంకులు తొలగిపోయాయని కేటీఆర్ వెల్లడించారు. ఈ రెండు రూట్లలో రక్షణ శాఖ భూములు ఉండటం వల్ల ఇంతకాలం రోడ్ల విస్తరణ సాధ్యం కాకపోవడం, దశాబ్దాల పాటు ప్రభుత్వాలు ఫ్లైఓవర్ల నిర్మాణానికి చొరవ తీసుకోకపోవడంతో.. ప్రజలు ట్రాఫిక్ సమస్యతో ఇంతకాలం ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. అందుకే 2014 లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఈ రెండు మార్గాల్లో ఎలివేటెడ్ ఫ్లైఓవర్ల నిర్మాణం కోసం అనేక కీలక ప్రణాళికలు రూపొందించామని, కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు అన్ని నిరంతర సంప్రదింపులు జరిపామని తెలిపారు. ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ప్రతి సందర్భంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ తోపాటు.. తాను, ఇతర మంత్రులు, ఎంపీలు ఢిల్లీ పెద్దలను కలిసి వినతిపత్రాలు అందజేశామని, ప్రతి సందర్భంలో వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఎలివేటెడ్ ఫ్లైఓవర్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన అన్ని రకాల ప్రణాళికలను కేంద్ర ప్రభుత్వానికి పంపించామని, వారు లేవనెత్తిన ప్రశ్నలకు ఎప్పటికప్పుడు సమాధానాలు అందిస్తూ ప్రక్రియను వేగవంతం చేశామని తెలిపారు. హైదరాబాద్‌లోని రక్షణ శాఖ భూముల మీదుగా ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి మార్గం సుగమం కావడంతో ఇక ఆయా రూట్లలో వచ్చి వెళ్లే ప్రజలకు పూర్తిగా ట్రాఫిక్ కష్టాలు పూర్తిగా తీరిపోతాయని కేటీఆర్ సంతోషం వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు గత బీఆర్ఎస్ పదేళ్ల పాటు చేసిన పోరాటంలో భాగస్వాములైన అధికారులకు, యంత్రాంగానికి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. ఏ ఒక్కరి వల్లనో ఇది సాధ్యం కాలేదని, ఇది సమిష్టి విజయమని స్పష్టంచేశారు. ఎల్బీనగర్ తో పాటు.. ఇతర రూట్లలో ఇలాంటి అడ్డంకులు లేకపోవడంతో%బా% గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో.. యుద్ధప్రాతిపదికన అనేక ఫ్లైఓవర్ల నిర్మాణాలు పూర్తిచేయగలిగామని గుర్తుచేశారు.తమ పాలనలో మెరుపు వేగంతో నిర్మించిన ఫ్లైఓవర్లు, అండర్ పాస్ ల వల్ల హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ సమస్యలు శాశ్వతంగా తీరిపోయాయని కేటీఆర్ స్పష్టంచేశారు. తాజాగా జేబీఎస్ నుంచి శామీర్ పేట, ప్యారడైజ్ నుంచి కండ్లకోయ రూట్లలో రెండు ఫ్లై ఓవర్లకు కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ లభించిన నేపథ్యంలో.. ఇక రాష్ట్ర ప్రభుత్వం వీటి నిర్మాణాలను అత్యధిక ప్రాధాన్యతా క్రమంలో పెట్టుకుని పనులు చేపట్టాలని కోరారు. దశాబ్దాల సమస్యకు పరిష్కారం లభించిన నేపథ్యంలో.. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఎలివేటెడ్ ఫ్లైఓవర్ల నిర్మాణాలను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని విజ్ఞప్తి చేశారు. వీటి వల్ల హైదరాబాద్ నలుదిశలా విస్తరించడంతో పాటు.. ప్రతి రూట్‌లోనూ ప్రగతిపథంలో దూసుకుపోవడానికి మార్గం సుగమమవుతుందని వెల్లడించారు. ఇన్నాళ్లకు తమ పోరాటాన్ని గుర్తించి దిగొచ్చిన కేంద్ర ప్రభుత్వ పెద్దలకు కేటీఆర్ ఈ సందర్భంగా తెలంగాణ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

నిమిషం.. సడలింపు

మొదటిపేజీ తరువాయి..

స్పందించిన ప్రభుత్వం నిమిషం ఆలస్యాన్ని ఎత్తివేసింది. అంతేకాదు ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా..అనుమతించాలని ఇంటర్ బోర్డు జిల్లా అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్‌లను ఆదేశించింది. దీంతో ఆలస్యంగా వచ్చే వారిని అనుమతించాలని ఇంటర్ విద్యాబోర్డు నిర్ణయించినట్లు తెలుస్తోంది.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967